సంపుటి : 74 సంచిక : 24 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ చైత్ర శుద్ధ దశమి
11-17 ఏప్రిల్ 2022
వెల : ₹15/-



## ఉమ్మడి పౌరస్మృతికి చేరువగా?

రాజ్యసభలో బీజేపీ బలం ప్రస్తుతం 101కి చేరుకుంది

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



మీకు, మీ కుటుంబ సభ్యులకు..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది, శ్రీరామనవమి
శుభాకాంక్షలు...
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః
డా॥ కాటేపల్లి జనార్దన్ రెడ్డి
మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గం
ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు | ఫ్లోర్ లీడర్ పి.ఆర్.టి.యు. తెలంగాణ.




బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి
భారతరత్న డా॥ బి.ఆర్.అంబేడ్కర్
జయంతి (ఏప్రిల్ 14)
హనుమాన్ జయంతి (ఏప్రిల్ 16)
శుభాకాంక్షలు..
కొప్పు భాషా
(బీజేపీ తెలంగాణ SC మోర్చా రాష్ట్ర అధ్యక్షులు)


అంబేడ్కర్ ఆశయం 'ఉమ్మడి పౌరస్మృతి'
డా॥బి.ఆర్.అంబేడ్కర్ జయంతి
(ఏప్రిల్ 14)
శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

రాత్రికి రాత్రే కోటీశ్వరులై పోవచ్చు. నిజానికి కోటీశ్వరులు అన్న మాట ఇలాంటి వ్యాపారాలలో సంపాదనకి సరితూగని మాటే. ఎన్ని వందల కోట్లు ఎన్ని చేతులు మారతాయో! ఎంత అమానుషమైనప్పటికీ, ఎందరు యువతీయువకుల జీవితాలు సర్వనాశనం అయిపోతున్నప్పటికి ఇలాంటి చీకటి వ్యాపారాలు యథేచ్ఛగా సాగాలంటే ముందు 'నైతిక విలువలు' వంటి మాటలకు తుప్పు పట్టించాలి. వాటి మీద చాదస్తం ముద్ర వేయాలి. పాత చింతకాయ పచ్చడి అన్న బిరుదు తగిలించాలి. నైతిక విలువలు అనేవి భ్రమ కాదంటూ కొందరు సహృదయులూ, పెద్దలూ, కుటుంబ సభ్యులూ చెప్పే హితబోధకు పూచికపుల్ల విలువ లేకుండా చేయాలి. అప్పుడే కదా, మాఫియా రాజ్యాలు పరిఢవిల్లుతాయి. అలాంటి రాజ్యం జాడ ఇప్పుడు హైదరాబాద్‌లోనూ ఊడలు దించుకున్న దాఖలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సరిహద్దు రాష్ట్రం పంజాబ్ 'ఉడ్తా పంజాబ్' (మత్తుమందులతో యువతరం మునిగితేలడం) అయిందని దేశం తల్లడిల్లిపోయింది. ఇప్పుడు అలాంటి భయంకర నిజమే హైదరాబాద్ నగరంలో ఏప్రిల్ 3వ తేదీన భళ్లుమంది. మత్తు మందులు సేవించారన్న ఆరోపణలతో ఒకే హోటల్ నుంచి 150 మంది వరకు యువతీ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇది చాలాకాలంగా సాగుతున్నదట.

ఇలాంటి మాఫియా రాజ్యాలు ఇంతగా ఎలా స్వైరవిహారం చేయగలుగుతున్నాయి? ఇదంతా అధికార పార్టీ అండతోనేనని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఏప్రిల్ 3న పోలీసులు పట్టుకున్నవారిలో చాలామంది సంఘంలో పరువు ప్రతిష్ట కలిగినవారి పుత్రరత్నాలు, పుత్రికామణులే. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తల బంగారు కొండలు, వంశోద్ధారకులు ఇలాంటి దగుల్బాజీ పార్టీలలో పట్టుబడుతున్నారు. పోలీసు ఉన్నతాధికారుల సంతానం మాత్రం తీసిపోయిందా? వాళ్లూ ఉన్నారు. వీరు కాకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కొందరు ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పబ్ సంస్కృతికి రాజపోషకులుగా మారారు. ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ మత్తు మందుల పట్టివేతలతో దద్దరిల్లింది. ఇప్పుడు తెలంగాణ.

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ చైత్ర శుద్ధ దశమి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం
**ఉమ్మడి పౌరస్మృతికి చేరువగా?**
6లో



జాతీయం
**వాస్తవాలు తెలుసుకుందాం!**
12లో



నేతాజీ - ధారావాహిక
**ఇందిరమ్మ కీలుబొమ్మ**
- ఎం.వి.ఆర్. శాస్త్రి
20లో

# జాగృతి

## సంపాదకీయం

భారత నాగరికతను దారుణంగా దెబ్బ తీస్తున్నది పబ్ సంస్కృతి. భారతీయత అన్న పదం వినపడగానే కొందరికి  పదిగ్లాసుల నాటు సారా అమాంతం కడుపులో పడినట్టే ఉంటుంది. అంతగా శివాలెత్తుతారు. యువతీ యువకుల స్వేచ్ఛను అడ్డుకోవడమేనంటూ భాష్యం చెబుతారు. ఇక నాలుక చివర ఉండే మాట– ప్రగతి నిరోధకత్వం. ఇదే ప్రగతి అయితే నిరోధించవద్దా? మత్తుమందులతో, మద్యంతో రాత్రంతా తూగుతూ కాలక్షేపం చేస్తే చోటు చేసుకునే

# నీచ సంస్కృతి

విపరిణామాలు ఎలా ఉంటాయో ఊహించడం పెద్ద కష్టం కాదు. కానీ పబ్‌ల మీద దాడిని స్వేచ్ఛ మీద దాడిగా చిత్రించే ఉదారవాదులు ఈ దేశంలో పుట్టుకొచ్చారు. మన సంస్కృతికి ఏమాత్రం సంబంధం లేని జనవరి 1వ తేదీ ఆ ముందురోజు రాత్రంతా పబ్‌లలో, బార్లలో యథేచ్ఛగా ఎగసిపడే మద్యం సీసాల పొంగుల మధ్యనే ప్రవేశిస్తున్నది. ఇంకొందరికి మాత్రం  ప్రతి రాత్రి డిసెంబర్ 31 కాబోలు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడుతున్న వారి వికార చేష్టలు, నోటి వెంట వచ్చే బూతులు ఎన్నో ప్రశ్నలకు తావిస్తున్నాయి. ఇందులో యువతులు కూడా ఉండడం అత్యంత అవమానకరం. దారుణ విషాదం. ఒక్క రాజకీయ నాయకులనే అంటే మనకి పాపం చుట్టుకుంటుంది. ఈ విష సంస్కృతిని పోషించే వారిలో  పోలీసు పెద్దలు కూడా ఉంటున్నారు. రేవ్ పార్టీల పేరుతో సాగుతున్న ఈ భారతీయ వ్యతిరేక పాశ్చాత్య దాడిలో సాంఘిక కాలుష్యం ఎలాంటిది? మత్తు ఎక్కువై రోడ్ల మీద పడిపోతున్న యువతుల గతేమిటి? మత్తు మందులకు బానిసలై  అందుకు డబ్బు లేక నేరాలు చేసే యువత, అదే వ్యాపారంలోకి దిగి కటకటాల పాలౌతున్న విద్యార్థినీ విద్యార్థుల బతుకులు ఎలా తెల్లారతాయి? కన్నవారి కడుపు కోత మాటేమిటి? ఇంకా, ఆ మత్తులోనే ఒళ్లు తెలియని వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురౌతున్న యువకుల మాటేమిటి? వీళ్ల నిర్వాకాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న, వికలాంగులవుతున్న బాటసారుల కుటుంబాలకు దిక్కెవరు?

డబ్బు సంపాదించడానికి ఎలాంటి మార్గమైనా తొక్కుతాం అనే మనుషుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. వీళ్లంతా రకరకాల మార్గాలలో పరువు ప్రతిష్టలు కలిగినవారై ఉండడమే దౌర్భాగ్యం. సినిమా రంగంలో కోట్లకు పడగలెత్తిన వారు కూడా పబ్‌లూ, బార్లూ అంటూ ఇంకా ఇంకా సంపాదించడానికి వెంపర్లాడడం చూస్తుంటే నీచమనిపించడం లేదా? ఇరవై నాలుగు గంటలూ మద్యమందించే వెసులుబాటు కొన్ని బార్లకు ఉందట. అందుకు రూ. 14 లక్షలు అదనమట. ఈ లెక్కలు హైదరాబాద్ దాడి తరువాత మీడియా ద్వారా తెలిసినవే. పైగా ఈ బార్లు, పబ్‌ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నదన్న విమర్శ మరీ బాధ కలిస్తుంది. మత్తు మందులకు బానిసలైపోతున్న వారు మొదట గుర్తించవలసినది ఇదొక పెద్ద కుట్ర. విష వలయం. కొన్ని వాదాలు, కొన్ని 'దే'ల గురించి ప్రచారం చేసి, ఆ మత్తులోకి యువతీయువకులను, ఇంకా చెప్పాలంటే బాలబాలికలను కూడా దింపుతున్నారు. దీని మీద సాంస్కృతికమైన పునాదితో యుద్ధం ప్రకటించవలసిందే. ఇప్పటికే అలాంటి యుద్ధం చేస్తున్న వారికి చేయూతనివ్వాలి. ప్రతి కుటుంబం పిల్లల మీద నిఘా ఉంచాలి. దీనిని హక్కుల పరిధిలో, స్వేచ్ఛ కోణంలో చూడడం సరికాదు. జీవితం బుగ్గి అయ్యాక ఇంక హక్కులు ఎవరికి? స్వేచ్ఛ ఎందుకు? కొన్ని బహుళజాతి సంస్థల వలల నుంచి, కొన్ని దేశాల విష సంప్రదాయాల బారి నుంచి ఇప్పటికైనా మన పిల్లలను మనం కాపాడుకోవాలి. ★

11 ఏప్రిల్ 2022, సోమవారం | అసతో మా సద్గమయ  తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




ప్రత్యేక వ్యాసం

**'ప్రణీత' పాత్రోద్భవి నమోనమః**

28లో



కథ

**జనని**

– కె.హెచ్. సాయిభరద్వాజ

32లో



సాహిత్యం

**సాహితీ సంస్కరణ వైతాళికుడు కందుకూరి**

30లో



జాతీయం–1

**మీ జన్మభూమికి మీరు వెళ్లండి!**

36లో

| | | |
|---|---|---|
| హిందూ చైతన్యాన్ని తట్టి లేపిన బోధన్ శివాజీ (తెలంగాణ) | - | 14 |
| శ్రీశైలంలో అన్యమతస్తుల ఆగడాలు! (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| ఆధ్యాత్మికం | - | 18 |
| చరిత్రకందని నారీమణులు (ఆజాదీ కా అమృత్ మహోత్సవం) | - | 23 |
| నారీ శక్తి సంపన్న ప్రసన్న శ్రీ (మహిళ) | - | 26 |
| మహిళా క్రికెట్‌లో మిథాలీ శకం! (క్రీడ) | - | 35 |
| భారత్, జపాన్‌ల దౌత్యబంధం మరింత బలోపేతం | - | 38 |
| ఆర్ఎస్ఎస్ – ఉగాది ఉత్సవాలు | - | 44 |
| 'మిషన్ ఇంపాజిబుల్' (సినిమా) | - | 42 |
| బాలజాగృతి | - | 46 |
| వారఫలాలు | - | 48 |
| పదరసం | - | 49 |

**భారత పార్లమెంట్ ఎగువసభ లేదా పెద్దల సభలో మూడు దశాబ్దాల తరువాత నమోదైన ఘట్టం–ఒక రాజకీయ పార్టీకి మూడంకెల బలం దక్కింది. 1988–1990 ద్వైవార్షిక ఎన్నికల తరువాత ఏ పార్టీ కూడా ఇంత బలం నమోదు చేసుకోలేకపోయింది. ఆ ఘనతను ఇప్పుడు భారతీయ జనతా పార్టీ సొంతం చేసుకుంది. లోక్‌సభలో సంపూర్ణ ఆధిక్యం ఉన్నా, కొన్ని బిల్లుల విషయంలో ఆ ఆధిక్యం బీజేపీకి అక్కరకు రావడం లేదు. కారణం రాజ్యసభలో మెజారిటీ లేదు. ఇంతకాలానికి ఆ సమస్య పరిష్కారమై రాజ్యసభలో కూడా బీజేపీ మెజారిటీ సూచికి సమీపంలోకి వస్తున్నది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో నాలుగు చోట్ల బీజేపీ సాధించిన విజయాలు ఇందుకు తొలిమెట్టు కాబోతున్నాయి. దేశ హితానికి సంబంధించి, జాతీయతా స్ఫూర్తితో కొన్ని ప్రయోజనాలను సాధించాలని జనసంఘ్ తరువాత బీజేపీ శ్రమిస్తున్నాయి. లోక్‌సభలో అఖండ మెజారిటీ ఉన్నా, రాజ్యసభలో ప్రవేశించిన కొన్ని శక్తులు బీజేపీ ఆశల మీద నీళ్లు చల్లుతున్నాయి. దీనితో లోక్‌సభలో ఆధిక్యం కూడా అన్ని విధాలా ఆశయ సిద్ధికి అనుకూలం కాలేకపోతున్నది. ఇప్పుడు ఎగువ సభలోను బీజేపీ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. అలాంటి శుభ ఘడియలు వచ్చాక దేశప్రజలు మొదట ఆశించేది ఉమ్మడి పౌరస్మృతి. బీజేపీ నెరవేర్చవలసి ఉన్న హామీలలో ఇది ప్రధానమైనది. ఇక్కడ గమనించవలసిన అంశం– ప్రజలు నేరుగా ఎన్నుకున్న సభ చేసిన నిర్ణయాలని, పరోక్ష ఎన్నిక ద్వారా వచ్చిన సభ అడ్డుకోవడం.**



# ఉమ్మడి పౌరస్మృతికి

మార్చి 31న దేశ వ్యాప్తంగా 13 స్థానాలకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో నాలుగు స్థానాలు గెలుచుకోవడంతో రాజ్యసభలో ప్రస్తుతం బీజేపీ బలం 97 నుంచి 101కి చేరుకుంది. అవన్నీ ఈశాన్య భారతం నుంచి బీజేపీ ఖాతాలో చేరినవి కావడం గమనార్హం. అంటే ఆవిర్భవించిన నాలుగు దశాబ్దాల తరువాత మాత్రమే బీజేపీ మూడంకెలకు చేరింది. కాబట్టి బీజేపీ చరిత్రలో ఇదొక నమోదు కాదగిన ఘట్టమే అవుతుంది. ఇది నరేంద్ర మోదీ వల్ల పార్టీకి వచ్చిన విశేష ప్రతిష్ట అని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన 2014లో ఎగువ సభలో బీజేపీ బలం 55. ఇప్పుడు 101కి చేరింది. ఈ ఎనిమిదేళ్ల కాలంలో ప్రజా క్షేత్రంలో దారుణంగా విఫలమైన విపక్షాలు రాజ్యసభలో బలంతో బీజేపీని చిక్కుల్లోకి నెడుతున్నాయి. ప్రజాక్షేత్రంలో విశేష విజయాలు నమోదు చేసిన పార్టీని పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నికైన వారు దొడ్డిదారిన ఇరుకున పెట్టడం మన ప్రజాస్వామ్యంలో ఒక వికృత ధోరణి. ఆర్థిక బిల్లులు తప్ప మిగిలిన బిల్లులకు రాజ్యసభ ఆమోదం అవసరం. ఈ నిబంధనను ఉపయోగించుకుని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, తృణమూల్, డీఎంకే వంటి పార్టీలు బీజేపీని ఇరుకున పెడుతున్నాయి. వీటి దుష్ట పన్నాగమంతా మైనారిటీల బుజ్జగింపు చుట్టూ తిరిగేదే.

క్రమశిక్షణా రాహిత్యానికి చిరునామా వంటి కొందరు ‘పెద్దల సభ’లో సభ్యులు కావడంతో ఆ సభా వ్యవహారాలు ప్రహసనప్రాయంగా మారాయి. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత భూసమీకరణ బిల్లును ప్రవేశపెట్టింది. దేశంలో వ్యాపారరంగాన్ని విస్తరింపచేయడం దీని ఉద్దేశం. ఇది లోక్‌సభలో ఆమోదం పొందింది. రాజ్యసభలో వీగిపోయింది. అక్కడ విపక్షాలు చేసిన రగడతో మోదీ ప్రభుత్వం బిల్లునే ఉపసంహరించుకోవలసి వచ్చింది. దేశంలో జీఎస్‌టీ అమలుకు రాజ్యసభలో విపక్షాలను ఒప్పించడానికి నాటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ తన శక్తియుక్తులన్నింటిని ధారపోయవలసి వచ్చింది. 370 అధికరణ రద్దుకు, సాగు సంస్కరణల చట్టాలకు రాజ్యసభ నుంచి ఎంతో ప్రతిఘటన ఎదురైంది. చిత్రంగా వాటితో దేశానికి మంచే జరిగిందని ఇప్పుడు నిరూపణ అయింది. బీజేపీ ఏం చేసినా మతం రంగు చూపి వీలైన చోటల్లా అడ్డుకోవడం విపక్షాలకు క్రీడగా మారింది. రాజ్యసభలో బలం నానాటికీ సడలిపోతున్నా తనదైన వ్యూహాలతో కాంగ్రెస్ పార్టీ బీజేపీని అడ్డదారిన నిలువరించే

# చేరువగా?

ప్రయత్నం చేస్తూనే ఉంది. 1990లో కాంగ్రెస్ బలం రెండంకెలకు పరిమితమైపోయింది. లోక్‌సభ పరిధిలో మోదీ తిరుగులేని విజయాలు సాధిస్తున్న కొద్దీ కాంగ్రెస్, ఉదారవాద పార్టీలు రాజ్యసభను మరింతగా దుర్వినియోగం చేయడం మొదలయింది. రాను రాను పెద్దల సభ కూడా రణరంగమైపోతోంది. సాగు చట్టాల మీద చర్చ సమయంలో ఇద్దరు విపక్ష సభ్యులు బల్లలు ఎక్కారు. అందులో ఒకరు ఆప్ సభ్యుడు సంజయ్ సింగ్. ఇతడు నల్ల జెండా ప్రదర్శించాడు. ఇతడిని కిందికి దింపి సభను వాయిదా వేయడంతో, కాంగ్రెస్ సభ్యుడు ప్రతాప్ సింగ్ బాజ్వా చైర్మన్ స్థానం మీదకు ఫైలు విసిరాడు. దాదాపు ఆరుగురు విపక్షాల సభ్యులు బల్లలు ఎక్కి వీరంగం సృష్టించారు. సభలో చర్చిస్తున్న విషయం ఏదైనా కావచ్చు. కానీ సభ్యుల ఆనాటి ప్రవర్తన రాజ్యసభ చరిత్రలోనే అవమానకరమైనదిగా చెబుతున్నారు. చైర్మన్ వెంకయ్యనాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయవలసి వచ్చింది. పైగా రాజ్యసభకు ఎన్నిక కావడం ఒక ప్రత్యేక అర్హతతో కూడుకున్నది. కానీ పార్టీ అధిష్ఠానం దీవెనలు ఉంటే, లోక్‌సభలో దారుణంగా ఓడిపోయిన వారు కూడా రాజ్యసభకు వచ్చారు. అలాంటివారిలో ఒకరు కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లికార్జున్ ఖర్గే. ఇలాంటి అవాంఛనీయ దృశ్యాలకు పెద్దల సభ వేదిక కాకుండా ఉండే శుభ ఘడియలు వస్తున్నందుకు సంతోషించాలి.

రాజ్యసభలో కాంగ్రెస్ బలం నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్నట్టే ఉంది. ఈ సంగతి కాస్తకూడా పట్టించుకోకుండా, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ఏం సాధించాలని అనుకుంటున్నదో అధిష్ఠానానికే తెలియాలి. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు 1952లో జరిగాయి. అప్పుడు రాజ్యసభలో కాంగ్రెస్ బలం 146. తరువాత వరసగా ఆయా ద్వైవార్షిక ఎన్నికలకు ఆ పార్టీ బలం ఈ విధంగా ఉంది. ఒక్క 1962-64 (162), 1982-84 (152) సమయాలలో తప్ప మిగిలిన కాలమంతా ఆ పార్టీ బలం క్రమంగా పడిపోతూనే ఉంది. ఇలా–1952 (146),1962-64 (162), 1972-74 (128), 1982-84 (152), 1988-90 (108), 1990-92 (99), 2012-13 (72), 2022 (29). ఇక 1951-52లో ఏర్పడిన భారతీయ జనసంఘ్, 1980లో అదే బీజేపీగా ప్రస్థానం ఆరంభించిన తరువాత రాజ్యసభలో ఆ పార్టీ ప్రాతినిధ్యం ఇలా ఉంది. 1951 (1), 1962-64 (4), 1972-74 (14), 1982-84 (8), 1988-90 (17), 1990-92 (45), 2012-13 (47), 2022 (101).

245 స్థానాలు కలిగిన రాజ్యసభలో ఇప్పుడు బీజేపీ బలం 101. ఎన్‌డీఏ బలం 117(ఈ 101 స్థానాలలో ఒక స్థానం ఈ ఏప్రిల్ 9న బీజేపీ కోల్పోబోతున్నది. పంజాబ్ సభ్యుడు షావైత్ మాలిక్ పదవీకాలం ఆరోజుతో ముగుస్తున్నది). కాంగ్రెస్ పార్టీ బలం 29కి పడిపోతున్నది. 13 స్థానాలతో తృణమూల్ కాంగ్రెస్ విపక్షంలో రెండో స్థానంలో ఉన్నది. డీఎంకె(10), బీజేడీ (9), సీపీఎం, టీఆర్‌ఎస్, వైఎస్ఆర్‌సీపీ ఆరు స్థానాల వంతున సభ్యులను కలిగి ఉన్నాయి. ఈ దఫా ఆరు రాష్ట్రాలకు– అస్సాం, త్రిపుర, నాగాలాండ్, పంజాబ్, హిమాచల్, కేరళ రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. అందులో బీజేపీ కోల్పోయినది ఈ పంజాబ్ స్థానాన్నే. రాజ్యసభలోని 245 స్థానాలలో ప్రస్తుతం 9 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. 245 మంది సభ్యులలో 233 మందిని రాష్ట్రాల శాసనసభలు, శాసనమండలి సభ్యులు ఎన్నుకుంటారు. 12 మందిని రాష్ట్రపతి నియమిస్తారు. సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, కళ, సామాజిక సేవా రంగాలలో విశేష సేవలు అందించిన వారికి ఆ అవకాశం ఇస్తారు.

13 రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికలలో మిగిలిన పార్టీల పరిస్థితి ఏమిటి? ఆప్ ఐదు స్థానాలు గెలిచింది. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీ ఘన విజయం కారణంగా ఇది సాధ్యమైంది. ఇప్పుడు ఆ పార్టీ బలం రాజ్యసభలో ఎనిమిదికి చేరింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (అస్సాంలో బీజేపీ మిత్రపక్షం) ఒక్కొక్క స్థానం గెలుచుకున్నాయి.

వాజపేయి నాయకత్వంలో దాదాపు ఆరేళ్లు, నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎనిమిదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికి రాజ్యసభలో బీజేపీ వందస్థానాల సూచీకి చేరడానికి ఇంతకాలం పట్టింది. ఇది చరిత్రాత్మక ఘట్టమని పార్టీ అఖిల భారత అధికార ప్రతినిధి గురుప్రకాశ్ పశ్వాన్ వ్యాఖ్యానించారు. రాజ్యసభలో పార్టీ తొలిసారి సాధించిన ఈ విజయం వెనుక ఎందరో కార్యకర్తల త్యాగం ఉందని అన్నారు. అలాగే బీజేపీ సిద్ధాంతబలం, నాయకత్వ పటిమ కూడా కారణమని పశ్వాన్ అన్నారు. బీజేపీకి తొలిసారి దక్కిన ఈ విజయాన్ని సూత్రబద్ధ రాజకీయాలకు దక్కిన గౌరవంగా పశ్వాన్ చెప్పడం అతిశయోక్తి కాదు. కాంగ్రెస్ అనే వంశ పారంపర్య పార్టీని ప్రజలు పూర్తిగా నిరాకరించారని చెప్పడానికి కూడా ఇదొక నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈశాన్య భారతంలో బీజేపీ దూసుకుపోవడం నిజంగా శుభ పరిణామం. అక్కడ నాలుగు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో అస్సాంలోని రెండు స్థానాలకు ఎన్నికలు జరిగితే ఒకటి బీజేపీ, ఒకటి ఎన్‌డీఏ మిత్రపక్షం యూపీపీఎల్ గెలిచాయి. అస్సాంలో అసెంబ్లీలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీకి కాకపోయినా, యూపీపీఎల్‌కు అనుకూలంగా పనిచేశారు. ఒకరు క్రాస్ ఓటింగ్ చేశారు. మరొకరు ఓటు వృథా చేశారు. ఈ ఇద్దరిని కాంగ్రెస్ సస్పెండ్ చేసింది. త్రిపుర, నాగాలాండ్‌లలో



అంబేద్కర్



అల్లాడి కృష్ణస్వామి



కేఎం మున్షి

వాజపేయి నాయకత్వంలో దాదాపు ఆరేళ్లు, నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎనిమిదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికి రాజ్యసభలో బీజేపీ వందస్థానాల సూచీకి చేరడానికి ఇంతకాలం పట్టింది. ఇది చరిత్రాత్మక ఘట్టమని పార్టీ అఖిల భారత అధికార ప్రతినిధి గురుప్రకాశ్ పశ్వాన్ వ్యాఖ్యా నించారు. రాజ్యసభలో పార్టీ తొలిసారి సాధించిన ఈ విజయం వెనుక ఎందరో కార్యకర్తల త్యాగం ఉందని అన్నారు. అలాగే బీజేపీ సిద్ధాంతబలం, నాయకత్వ పటిమ కూడా కారణమని పశ్వాన్ అన్నారు.

ఒక్కొక్క స్థానానికి ఎన్నికలు జరిగితే, ఆ స్థానాలను కూడా బీజేపీ గెలిచింది. అంటే ఈశాన్యంలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరిగితే మొత్తం బీజేపీ/ఎన్‌డీఏ విజయం సాధించాయి. ఈశాన్య భారతం నుంచి కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం లేని పరిస్థితి మొదటిసారి తటస్థించింది. కాబట్టి పంజాబ్ నుంచి ఒక స్థానం కోల్పోయినప్పటికి ఈశాన్యం నుంచి మూడు దక్కాయి. నాగాలాండ్ నుంచి బీజేపీ అధికార ప్రతినిధి పంగ్నాన్ కొన్యాక్ ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇది కూడా ఒక చరిత్ర. అక్కడ నుంచి రాజ్యసభకు వెళుతున్న తొలి మహిళ కొన్యాక్ కావడం విశేషం.

పెద్దల సభలో మూడంకెల స్థాయికి బలం చేరినంతనే బీజేపీ విజయోత్సవాలకు సిద్ధం కావడం లేదు. నిజానికి ఈ ఏడాది 75 స్థానాలు ఖాళీ కానున్నాయి. అందులో మార్చి 31న 13 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి. అంటే ఇంకా 62 స్థానాల ఫలితాలు ఈ ఏడాది తేలతాయి. వాటిలో బీజేపీ సాధించగలిగిన విజయాలు ఉంటాయని చెప్పడం తొందరపాటు కానేకాదు. ఆ 62 స్థానాలు ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, బిహార్, కర్ణాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు చెందినవే. కాబట్టి 62 స్థానాలలో బీజేపీకి కనీసం 30 దక్కుతాయని బీజేపీ సీనియర్ నాయకుడు ఒకరు చెబుతున్నారు. అయితే కచ్చితంగా ఆ సంఖ్య ఇప్పుడే చెప్పలేక పోతున్నారు.

జూలై తరువాత ఏ పార్టీ బలం ఎంతో స్పష్టమవుతుంది. అయితే ఆగస్ట్‌లో కాంగ్రెస్‌కు చెందిన 13 మంది పదవీ కాలం ముగుస్తుంది. కాబట్టి ఆగస్ట్‌లో జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాలు నిలవగలిగే అవకాశం లేదు. మొన్న గెలిచిన నాలుగు రాష్ట్రాల కారణంగా ఈసారి కూడా రాష్ట్రపతి భవన్‌లో బీజేపీ కోరుకున్న అభ్యర్థే ప్రవేశిస్తారు. 17 రాష్ట్రాలలో బీజేపీ మెజారిటీ పార్టీగా కొనసాగుతున్నది. అందులో అత్యధిక ఓటు విలువ కలిగిన పెద్ద ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలోను, తక్కువ స్థానాలు ఉన్న పుదుచ్చేరి అసెంబ్లీలోను బీజేపీదే మెజారిటీ.

జూలై తరువాత ఏ పార్టీ బలం ఎంతో స్పష్టమవుతుంది. అయితే ఆగస్ట్‌లో కాంగ్రెస్‌కు చెందిన 13 మంది పదవీ కాలం ముగుస్తుంది. కాబట్టి ఆగస్ట్‌లో జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాలు నిలవగలిగే అవకాశం లేదు. మొన్న గెలిచిన నాలుగు రాష్ట్రాల కారణంగా ఈసారి కూడా రాష్ట్రపతి భవన్‌లో బీజేపీ కోరుకున్న అభ్యర్థే ప్రవేశిస్తారు. 17 రాష్ట్రాలలో బీజేపీ మెజారిటీ పార్టీగా కొనసాగుతున్నది. అందులో అత్యధిక ఓటు విలువ కలిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలోను, తక్కువ స్థానాలు ఉన్న పుదుచ్చేరి అసెంబ్లీలోను బీజేపీదే మెజారిటీ.

త్వరలో ఉత్తరప్రదేశ్‌కు జరిగే రాజ్యసభ ఎన్నికలలో మూడు బీజేపీకే దక్కుతాయి. అస్సాం, హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అవి కూడా బీజేపీవే. ఈ విధంగా మొత్తం ఎన్‌డీఏ కూటమికి 19 స్థానాలు దక్కుతాయి. అంటే రాజ్యసభలో ఎన్‌డీఏ బలం 123కు చేరుకుంటుంది. 245 స్థానాల ఈ సభలో మెజారిటీ పార్టీకి కావలసిన స్థానాలు 122. ఈ ఆధిక్యంతో బీజేపీ నడక నల్లేరు మీద నడక కావచ్చు. లోక్‌సభలో రెండు స్థానాలతో ప్రయాణం ప్రారంభించిన బీజేపీ 300 సంఖ్యను అధిగమించింది. రాజ్యసభలో జనసంఘ్‌గా 1 స్థానంతో ప్రయాణం ప్రారంభించి, బీజేపీగా 123 స్థానాల దిశగా దూసుకుపోతూ ఉండడం ఆధునిక భారత రాజకీయ చరిత్రలో విశేషమైన అధ్యాయం. ★

## ఏప్రిల్ 14 అంబేడ్కర్ జయంతి

**రెండు ప్రపంచ యుద్ధాలు ముగిసి, ఒక నూతన రాజకీయ చింతనలోకి ప్రపంచం ప్రవేశించిన కాలంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. వలస పాలనలు, రాచరికాలు కాలగర్భంలో కలసిపోతున్న కాలంలో భారత్ ప్రజాస్వామ్య యుగంలో ప్రవేశించింది. ఇందుకు అవసరమైన సుస్థిర రాజ్యాంగం అనే తొలి సోపానాన్ని అమర్చినవారే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్. భారత్ సార్వభౌమాధికారం కలిగిన దేశంగా స్వతంత్ర రాజ్యాంగంతోనే ఆవిర్భవించింది. తరువాత ఏడున్నర దశాబ్దాలుగా ఆ రాజ్యాంగమే భారత వ్యవస్థను నడిపిస్తున్నది.**



అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా సంఘం అధ్యక్షులు. ఎస్సీలు,మహిళలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమించారు. సంఘ సంస్కర్త. స్వాతంత్ర్యానంతర తొలి ప్రభుత్వంలో ఆయన న్యాయశాఖను నిర్వహించారు. బొంబాయి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఎలిఫెన్‌స్టన్ కళాశాలలో ప్రవేశం పొందిన తొలి 'అంటరాని' వ్యక్తి అంబేద్కర్ కావడం విశేషం. అక్కడ నుంచి 1913లో కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి రాజనీతిశాస్త్రంలో, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో డాక్టరేట్లు సాధించారు.

అంబేద్కర్ అభిమానులుగా చెప్పుకునే వారు రెండు ప్రధాన అంశాలను సౌకర్యంగా మరుగు పరుస్తూ ఉంటారు. ఈ పని ఆయన ఆశయానికీ, విజ్ఞతకీ అపచారమని కూడా వీరు భావించలేకపోతున్నారు. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని అంబేద్కర్ వ్యతిరేకించారు. అలాగే ఉమ్మడి పౌరస్మృతిని ఆయన సమర్థించారు. ఆయన ఆలోచనలే గెలిచాయని ఇటీవల ఆర్టికల్ 370 రద్దు విషయంలో రుజువైంది. ఆ ఆర్టికల్ కారణంగా కశ్మీర్ భారత్ నుంచి విడిపోయేటంత ప్రమాదం ఏర్పడింది. బీజేపీ ప్రభుత్వం ఆ ఆర్టికల్‌ను రద్దు చేయడంతో పరిస్థితులు మెరుగుపడ్డాయి. వేర్పాటువాదం తగ్గుముఖం పట్టింది. ఇక ఉమ్మడి పౌరస్మృతిని కూడా భారతదేశం ఏర్పాటు చేసుకుంటే అంబేద్కర్ ఆశయం నెరవేర్చినట్టవుతుంది.

ఉమ్మడి పౌరస్మృతి ఇవాళ్టి 'అవసరం' అని నవంబర్ 18, 2021న అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించిన సంగతిని ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలని కూడా ఆ న్యాయస్థానం ఆదేశించింది.

# అంబేడ్కర్ ఆశయం ఉమ్మడి పౌరస్మృతి

ఆనాడు రాజ్యాంగ పరిషత్ పెద్దలు అభిప్రాయపడిన రీతిలోనే ఈ హైకోర్టు వ్యాఖ్యలు ఉన్నాయి. ఉమ్మడి పౌరస్మృతి అనేది దేశ సమైక్యతకు దోహదం చేయగలదని అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయం సక్రమంగా అందించేందుకు, అమలు పరిచేందుకు ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావాలని 2021లోనే ఢిల్లీ హైకోర్టు కూడా పిలుపునిచ్చింది. వాస్తవాల సంఘర్షణ నేపథ్యంలో ఇది అవసరమని ఒక విడాకుల కేసు వాదనలో ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. పిల్లి మెడలో గంట కట్టవలసినది ఎవరూ అన్న రీతిలోనే అంతా ఈ అంశం విషయంలో వ్యవహరిస్తున్నప్పటికీ అలాంటి స్మృతిని ఆచరణలోకి తేవలసిన బాధ్యత కేంద్రానికి ఉందని చెప్పింది. ఇదే అంశం మీద రాజ్యాంగ పరిషత్‌లో నవంబర్ 23, 1948న లోతైన చర్చ జరిగిన విషయం గుర్తుంచుకోవాలని కూడా స్పష్టం చేసింది. దేశంలో హిందువులు, ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు వంటివారందరికీ ఎవరి చట్టాలు వారికి ఉన్నాయి. వీటన్నిటి స్థానంలో ఒక ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావాలన్న కోరిక నాడు రాజ్యాంగ పరిషత్ చర్చలలో వ్యక్తమైంది.

రాజ్యాంగ పరిషత్ పనిచేస్తున్నప్పుడు అనేక అంశాల మీద కీలకమైన చర్చలు జరిగాయి. కుల విభేదాలతో, అసమానతలతో ఉన్న భారత సమాజాన్ని అంబేడ్కర్ సంస్కరించాలని ప్రగాఢంగా వాంఛించారు. ఇందుకు ఒక మార్గంగా ఆయన పౌరస్మృతిని ఎంచుకున్నారు. అలాగే పర్సనల్ లా గురించి పట్టుబట్టే వర్గాలను ఆయన దూరంగా ఉంచారు. ముఖ్యంగా షరియత్‌ను సమర్థించే ముస్లిం ప్రతినిధి బృందాలను ఆయన ప్రోత్సహించలేదు. భారతదేశం మొత్తానికి వర్తించేటట్టు ఉమ్మడి పౌరస్మృతిని తెచ్చుకోవడానికి రాజ్యం పాటుపడాలని ఆయన చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా దేశ ప్రజలకు ఉమ్మడి పౌరస్మృతిని అందించేందుకు కృషి చేయాలనే చెప్పింది. ఇలాంటి ఒక ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఏమిటి? పాత స్మృతులు, మత గ్రంథాల ఆధారంగా, కుల కట్టుబాట్ల పునాదిగా వచ్చిన స్మృతులను ఆధునిక కాలంలో దూరంగా ఉంచడానికే. అంటే దేశం యావత్తు, ప్రజలంతా, కులమత భేదాలు లేకుండా ఒక పౌరస్మృతి కిందకు వస్తారు. కానీ ఈ ప్రయత్నం మైనారిటీల ధోరణి కారణంగా వాస్తవ రూపం దాల్చలేదు. మరీ ముఖ్యంగా ముస్లింలు ఛాందస వైఖరి తీసుకున్నందున ఈ ఆలోచనకు కూడా ఎవరూ వెళ్లే సాహసం చేయలేదు. రాజ్యాంగ పరిషత్‌లో సభ్యుడైన నజీరుద్దీన్ అహ్మద్, ఇంకొందరు ఆయా మతాల వారి అనుమతి లేకుండా అవి చెప్పే చట్టాల జోలికి వెళ్లరాదని గట్టిగా వాదించారు. ఇప్పటికి ఉమ్మడి పౌరస్మృతి విషయంలో దేశంలో డోలాయమాన స్థితి కొనసాగుతున్నది. అలాగే వివాహం, విడాకులు, దత్తత అంశాలతో కూడిన హిందూ కోడ్ బిల్లును కూడా ఆనాడు కొందరు హిందువులు కూడా వ్యతిరేకించిన మాట నిజం. కానీ ఇందులో హిందూ వ్యవస్థలో రావలసిన కొన్ని సంస్కరణల కోసమే అంబేడ్కర్ ఈ ప్రయత్నం చేశారు. పురాతన కాలానికి చెందిన స్మృతులను అలా ఆచరిస్తూ వెళితే మహిళలకు విపరీతమైన అన్యాయం జరుగుతుందని అంబేడ్కర్ అభిప్రాయపడ్డారు. వారు వివక్షకు గురి కావడమే కాదు, హక్కులు లేనివారిగా మిగిలి పోతారని ఆయన ఆవేదన చెందారు.

ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా రాజ్యాంగ పరిషత్ చర్చలలో అంబేడ్కర్, కేఎం మున్షి, అల్లాడి కృష్ణస్వామి ఉమ్మడి పౌరస్మృతి అవసరమనే వాదించారు. ఒక దేశ సామాజిక ఔన్నత్యాన్ని ఉమ్మడి పౌరస్మృతి నిలబెడుతుందని మున్షి వాదించారు. ఉమ్మడి పౌరస్మృతి దేశవాసుల మధ్య ఐక్యతా స్పృహను కలిగిస్తుందని అల్లాడి అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్లాడి వాదనలను సమర్థిస్తూనే ఇంకొన్ని అంశాలను కూడా అంబేడ్కర్ చెప్పారు. నిజానికి ఉమ్మడి పౌరస్మృతి కొత్తగా తెచ్చేది ఏమీ ఉండదని, ఇప్పటికే అది అమలులో ఉన్నదని చెప్పారు. వివాహ వ్యవస్థ, వారసత్వం చట్టాలు ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యాలని అన్నారు. అసలు ఉమ్మడి పౌరస్మృతి లేకుంటే ప్రభుత్వం తీసుకురాదలచిన సంస్కరణలకు చోటు ఉండదని కూడా ఆయన హెచ్చరించారు. ఆర్టికల్ 35కు పలువురు ముస్లిం సభ్యులు చేసిన సవరణల పట్ల కూడా అంబేడ్కర్ తీవ్రంగానే స్పందించారు. వాయువ్య భారతంలో 1935 వరకు అసలు షరియా లేనేలేదని, హిందూ చట్టాలనే అక్కడ పాటించారని, ఈ సంగతి సభ్యులు మరచిపోయారని కూడా అంబేడ్కర్ చెప్పవలసి వచ్చింది. 1939లోనే కేంద్ర చట్టం వచ్చిన తరువాతే ముస్లింలను హిందూ చట్టం నుంచి మినహాయించారని చెప్పారు.

ఉమ్మడి పౌరస్మృతితో వివిధ వర్గాల మధ్య ద్వేషం పెరుగుతుందని ముస్లిం సభ్యులు చేసిన వాదనను అల్లాడి కృష్ణస్వామి పూర్తిగా నిరాకరించారు. అలాంటి ద్వేషం పోగొట్టి దేశంలో ఒక ఐక్య వాతావరణం తీసుకురావడమే ఉమ్మడి పౌరస్మృతి ఆశయమని గుర్తు చేశారు. ఈ వాదోపవాదాలు ముగిసిన తరువాత రాజ్యాంగంలో ఉమ్మడి పౌరస్మృతిని భాగం చేయాలని అత్యధికంగా ఓట్లు వేశారు. కానీ అది జరగలేదు. ఇందుకు మినహాయింపు గోవా. అక్కడ మాత్రం ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలలో కూడా ఉమ్మడి పౌరస్మృతి అంశం చర్చకు వచ్చింది. ఉత్తరాఖండ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఈ స్మృతిని తీసుకువస్తామని ముఖ్యమంత్రి అభ్యర్థి పుష్కర్‌సింగ్ హామీ ఇచ్చారు కూడా. కాబట్టి ఈ అంశం దేశం మరిచిపోయే, పక్కనపెట్టే అవకాశం ఉండదు. అలాగే కర్ణాటకలో హిజాబ్ వివాదం పతాకస్థాయికి చేరుకున్న సందర్భంలో అక్కడి బీజేపీ ప్రభుత్వం అంబేడ్కర్ మాటలనే ఉటంకించింది. 'మనం మత ఆదేశాలను విద్యాసంస్థల బయటనే విడిచిపెడదాం' అని ఆయన అన్నారు. నిజానికి ఉత్తరాఖండ్‌లో ముఖ్యమంత్రి అభ్యర్థి బీజేపీకి చెంది ఉండడం, కర్ణాటకలో ప్రభుత్వం కూడా బీజేపీదే కావడం కేవలం యాదృచ్ఛికం. బీజేపీ ఉమ్మడి పౌరస్మృతి అంశాన్ని ఈ ఎన్నికలలో లేదా హిజాబ్ వివాదం నేపథ్యంలో స్వీకరించినది కాదు. కోర్టు తీర్పులు ఉన్నాయి. రాజ్యాంగబద్ధ కర్తవ్యంగా కూడా ఉమ్మడి పౌరస్మృతి నిర్మాణం ఇప్పటికి మిగిలే ఉంది. ★

ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా రాజ్యాంగ పరిషత్ చర్చలలో అంబేడ్కర్, కేఎం మున్షి, అల్లాడి కృష్ణస్వామి ఉమ్మడి పౌరస్మృతి అవసరమనే వాదించారు. ఒక దేశ సామాజిక ఔన్నత్యాన్ని ఉమ్మడి పౌరస్మృతి నిలబెడుతుందని మున్షి వాదించారు. ఉమ్మడి పౌరస్మృతి దేశవాసుల మధ్య ఐక్యతా స్పృహను కలిగిస్తుందని అల్లాడి అభిప్రాయం వ్యక్తం చేశారు. అల్లాడి వాదనలను సమర్థిస్తూనే ఇంకొన్ని అంశాలను కూడా అంబేడ్కర్ చెప్పారు. నిజానికి ఉమ్మడి పౌరస్మృతి కొత్తగా తెచ్చేది ఏమీ ఉండదని, ఇప్పటికే అది అమలులో ఉన్నదని చెప్పారు.



హిందూ బంధువులందరికి..
హనుమాన్ జయంతి
(ఏప్రిల్ 16)
శుభాకాంక్షలు
హనుమాన్ జయంతి సందర్భంగా
భారీ శోభయాత్ర 16.04.2022,
ఉదయం 9 గం॥లకు కర్మన్‌ఘాట్ దేవస్థానం
నుంచి తాడ్‌బంద్ హనుమాన్
దేవస్థానం వరకు..
అందరూ తప్పక
పాల్గొనగలరు.
మద్ది రాజశేఖర్ రెడ్డి
రంగారెడ్డి జిల్లా, బీజేపీ అధికార ప్రతినిధి
మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి
బీజేపీ కార్పొరేటర్, గాయత్రినగర్ డివిజన్, మీర్‌పేట కార్పొరేషన్




హిందూ బంధువులందరికి..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది &
శ్రీరామనవమి & హనుమాన్ జయంతి శుభాకాంక్షలు
BRAHMADANDI RAMESH
BRAHMADANDI SWARNALATHA
Advocates
Off: # 3-4-472, Lane to RBVR Reddy Women's Degree College,
Narayanaguda, Hyderabad-500 027. Telangana State
Cell: 9396530946 / 9030030946, Off: 040-48555946, Email: rameshbrahmadandi.0946@gmail.com




హిందూ బంధువులందరికి..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది &
శ్రీరామనవమి (ఏప్రిల్ 10) &
హనుమాన్ జయంతి (ఏప్రిల్ 16) శుభాకాంక్షలు..
శ్రీ సాంబారి ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల, తెలంగాణ.


Dil main
INDIA
Let's
illuminate
the nation
with
Make in India
SURYA
MADE IN INDIA
LIGHTING | APPLIANCES
FANS | STEEL & PVC PIPES
AATMA NIRBHAR BHARAT KI PEHCHAN
SURYA ROSHNI LIMITED
E-mail: consumercare@surya.in | www.surya.co.in | suryalighting surya_roshni
Tel: +91-11-47108000, 25810093-96 | Toll Free No.: 1800 102 5657

# వాస్తవాలు తెలుసు

దేవాదాయ ధర్మాదాయ, విద్యా రంగాల్లో సరికొత్త అధ్యాయానికి కర్ణాటక శ్రీకారం చుట్టనుంది. భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని బసవరాజు బొమ్మై ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు వాస్తవాలను వక్రీకరిస్తూ సాగిన విద్యార్థుల పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాల్లో మార్పులు తీసుకురానుంది. విద్యారంగంలో చరిత్రకు సంబంధించి ఒకవైపును మాత్రమే విశ్లేషిస్తూ సాగిన బోధనకు తెరవేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది. విద్యార్థులకు నైతిక విలువలను బోధించేందుకు పవిత్ర హిందూ మత గ్రంథమైన భగవద్గీతను ప్రామాణికంగా తీసుకునేందుకు చర్యలు చేపట్టనుంది. అదే విధంగా హిందూమత ఆలయాల వద్ద అన్యమతస్తుల వ్యాపార నిర్వహణపై కూడా సర్కారు నిషేధం విధించింది. సహజంగానే లౌకికవాదం పేరుతో, రాజ్యాంగం పేరుతో ప్రభుత్వ విధానాలను తప్పుపట్టేందుకు విపక్ష కాంగ్రెస్, జనతాదళ్ (సెక్యులర్) ముందుకు వస్తున్నాయి. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దీన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ఆ రెండు పార్టీలు గట్టిగానే ప్రయత్నిస్తున్నాయి. నిర్ణయాలను సహేతుక కోణంలో కాకుండా రాజకీయ కోణంలో చూడటమే వాటి లక్ష్యంగా మారడం విచారకరం.



బసవరాజు బొమ్మై

వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా భగవద్గీతలోని ముఖ్యాంశాలను 'మోరల్ సైన్స్' పాఠ్యాంశంగా తీసుకురావాలని ప్రతిపాదించింది. ప్రపంచం కార్పొరేటీకరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఏ రంగంలో చూసినా లాభం, నష్టం అంశాలే కీలకంగా మారాయి. ఈ దిశగానే ప్రపంచం నడుస్తోంది. లాభం సాధించిన వాడిని విజేతగా, నష్టం పొందిన వాడిని పరాజితుడిగా చూసే విధానం నానాటికీ విస్తరిస్తోంది. ఈ క్రమంలో విలువలు, నీతి, నిజాయితీ వంటి అంశాలు వెనకబడి పోతున్నాయి. ఇదే ధోరణి మున్ముందూ కొనసాగితే పరిస్థితులు మన నియంత్రణలో ఉండవు. సక్రమ మార్గంలో సాధించని గెలుపు అసలు గెలుపే కాదన్నది అందరూ అంగీకరించే విషయం. అందుకే భావిభారత పౌరుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కర్ణాటక సర్కారు నడుం కట్టింది. విమర్శలకు వెరవకుండా ముందుకు సాగుతోంది. భగవద్గీత ప్రధానాంశంగా 'మోరల్ సైన్స్' పాఠ్యాంశంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని గుజరాత్ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరం నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు మార్చి 17న గుజరాత్ విద్యా శాఖ మంత్రి జితు వాఘానీ స్పష్టం చేశారు. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న కర్ణాటక ఆ బాటలోనే సాగేందుకు సిద్ధమవుతున్నట్లు శాసనమండలిలో ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బి.సి. నగేష్ వెల్లడించారు. రామాయణం, భారతం, భాగవతం వంటి గ్రంథాల్లోని ముఖ్యాంశాలను పిల్లలకు బోధించడం ద్వారా వారిలో మానవీయ విలువలు, నైతిక విలువలు, సంప్రదాయాలు, వ్యవహారశైలి మెరుగుపడతాయని ఆయన వివరించారు.

ఈ నిర్ణయంపై సహజంగానే విపక్ష కాంగ్రెస్ ధ్వజమెత్తింది. ప్రభుత్వం మతాన్ని వాడుకుంటోందని పీసీసీ చీఫ్ డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య తదితరులు నిరసించారు. జాతిపిత మహాత్మాగాంధీ తన జీవితంలో గీతా ప్రాధాన్యాన్ని ఎన్నోసార్లు వివరించారు. క్లిష్ట సమయాల్లో గీత తనకు మార్గదర్శిగా, దిక్సూచిగా నిలిచిందని ఆయన పేర్కొనడాన్ని అందరూ గమనించాలి. భగవద్గీత అన్నది కేవలం హిందువులకు సంబంధించినది కాదని, సమస్త మానవాళిలో స్ఫూర్తిని నింపే గ్రంథమని వివిధ రంగాలకు సంబంధించిన అనేకమంది ప్రముఖులు పేర్కొనడం హస్తం పార్టీ పెద్దలకు తెలియదని అనుకోలేం. అయినప్పటికీ వారు విషయాన్ని రాజకీయ కోణంలోనే చూస్తున్నారు. ఒక్క భగవద్గీత మాత్రమే కాదు, అన్యమత పవిత్ర గ్రంథాల్లోని అంశాలను సైతం పాఠ్యాంశాలుగా పరిగణిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ విపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం గమనార్హం. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఏకపక్షంగా లేదు. అన్ని వర్గాలతో చర్చిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై పేర్కొనడాన్ని గుర్తించాలి.

**టిప్పుపై ప్రచారానికి తెర..**

మైసూరు పాలకుడు టిప్పు సుల్తాన్ పాఠ్యాంశంపై సమీక్షించేందుకు సైతం ప్రభుత్వం సిద్ధమవుతోంది. టిప్పు సాహసాలను పాఠ్యాంశాల్లో ఘనంగా వర్ణించిన తీరుపై ఇప్పటికే పలు హిందూ మత సంఘాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి బి.సి. నగేష్ స్పష్టం చేశారు. చరిత్రను వక్రీకరించడం, ఏదేని మతాన్ని లక్ష్యంగా చేసుకుని కీర్తించడం, లేదా కించపరిచే పాఠాలను తొలగించేందుకు వెనకాడబోమని ఆయన చెప్పారు. ఇందుకు సమగ్ర చర్చ అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. 1750-1799 మధ్యకాలంలో టిప్పు సుల్తాన్ మైసూరు రాజ్యాన్ని, సమీపంలోని శ్రీరంగ పట్టణాన్ని పాలించారు. ఆ సమయంలో ఆయన మతమార్పిళ్లకు పాల్పడ్డారు. హిందూ మత ఆలయాల విధ్వంసానికి పాల్పడ్డారు. హిందువులను వేధించారు. వారి పట్ల నిరంకుశ ధోరణితో వ్యవహరించారు. టిప్పు తండ్రి హైదర్ అలీ సైతం ఇదేవిధంగా వ్యవహరించారు. తండ్రి బాటలోనే టిప్పు ప్రయాణం సాగింది. ఈ చేదు నిజాలను విస్మరించిన నాటి పాలకులు ఆయనను కీర్తిస్తూ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడంపై పలు హిందూ మత సంఘాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఇంతకుముందున్న కాంగ్రెస్ నాయకత్వంలోని సిద్ధరామయ్య సర్కారు ముస్లిం ఓటుబ్యాంకు కోసం టిప్పును ఆకాశానికి ఎత్తేసింది. అంతేకాక ఏటా ఆయన జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నవంబరు 7న జరపాలని అధికార

యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒక్క టిప్పునే కాదు మొఘల్ చక్రవర్తులపై గల పాఠ్యాంశాలను సైతం సమీక్షించాలని బొమ్మై సర్కారు నిర్ణయించింది. మొఘలుల స్థానంలో దేశం కోసం పోరాడిన హిందూ రాజుల చరిత్రకు పెద్దపీట వేయాలని తీర్మానించినట్లు కర్ణాటక పాఠ్య పుస్తక పునః రచనా సమితి అధ్యక్షుడు రోహిత్ చక్రతీర్థ తెలిపారు. అయిదు దశాబ్దాలకు పైగా పాలించిన మేటి హిందూ రాణి చెన్న బైరాదేవికి సంబంధించిన పాఠ్యాంశాలకు చోటు దక్కలేదు. అందువల్ల చరిత్రకు సంబంధించిన అవమానతలను సరిదిద్దే కార్యక్రమాన్ని తమ కమిటీ చేపడుతోందని చక్రతీర్థ వివరించారు.



వాస్తవానికి యుడియూరప్ప హయాంలోనే ఇందుకు బీజం పడింది. ఏ మాత్రం చారిత్రక ఆధారాలు లేకుండా కేవలం వ్యక్తిగత అభిప్రాయాల ప్రాతిపదికగా రూపొందించిన టిప్పు పాఠ్యాంశాలపై

# కుందాం!

సమీక్షించాలని రాష్ట్ర బ్రాహ్మణ అభివృద్ధి మండలి సర్కారును కోరింది. దీనిని పరిశీలించాలని నాటి యుడియూరప్ప సర్కారు సమీక్ష సమితికి ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుత పాఠ్యాంశాలకు సంబంధించి ఎలాంటి చారిత్రక ఆధారాలు లేవని సమీక్ష సమితి అధ్యక్షుడు రోహిత్ చక్రతీర్థ తేల్చిచెప్పారు. తాజాగా బొమ్మై ప్రభుత్వం టిప్పు సుల్తాన్ పాఠ్యాంశంపై సమీక్షించాలని నిర్ణయించింది. ఈ విషయంపై హస్తం పార్టీ ఎప్పటిలాగానే తన సహజధోరణిలో స్పందించింది. చరిత్ర మార్చరాదని, టిప్పు సుల్తాన్ చరిత్ర కల్పిత గాథ కాదంటూ పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టిప్పు సుల్తాన్‌కు ‘మైసూరు పులి’ అని ఎవరు బిరుదు ఇచ్చారన్న విషయమై లండన్‌లోని గ్రంథాలయం పుస్తకాలను పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. నాటి బ్రిటిష్ పాలకులే ఆ బిరుదు ఇచ్చారన్నారు. ఇది చరిత్రను వక్రీకరించడం తప్ప మరొకటి కాదు. టిప్పు చరిత్రపై భారతదేశ గ్రంథాలను ప్రామాణికంగా తీసుకోవాలి తప్ప లండన్‌లోని గ్రంథాలను ప్రామాణికంగా తీసుకోవాలన్న వాదనలో హేతుబద్ధత లేదు. కొల్లూరు శ్రీ మూకాంబిక దేవాలయంలో టిప్పు పేరిట ‘సలాం మంగళహారతి’ కార్యక్రమం నిర్వహించేవారు. దీనిని ఇప్పుడు నిషేధించారు. మైసూరు ప్రాంతంలోని కొన్ని దేవాలయాల్లోనూ ఈ పద్ధతికి త్వరలో తెరపడనుంది.



టిప్పు సుల్తాన్

రాష్ట్రంలోని హిందూ దేవాలయాల వద్ద అన్యమతస్తుల వ్యాపార కార్యకలాపాలపై నిషేధం విధించాలని సర్కారు నిర్ణయించింది. హిందూ ఆలయాల వద్ద ఆ మతానికి సంబంధించిన వారే వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని సర్కారు ఆదేశించింది. దీనిపైనా విపక్షాలు ఒంటికాలిపై విమర్శలకు దిగాయి. వాస్తవానికి ఇది ఇప్పటికిప్పుడు బొమ్మై సర్కారు తీసుకున్న నిర్ణయం కాదు. కాంగ్రెస్ నాయకత్వంలోని ముఖ్యమంత్రి ఎస్.ఎం. కృష్ణ గతంలో తీసుకున్న నిర్ణయమిది. అప్పట్లో ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ చట్టానికి సవరణలు చేశారు. నాటి కాంగ్రెస్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని అప్పట్లో ఎవరూ తప్పుపట్టలేదు. దానినే భాజపా సర్కారు కొనసాగించాలని నిర్ణయిస్తే మాత్రం లౌకికవాద పార్టీలమని చెప్పుకునే నాయకులు నిరసనలు వ్యక్తం చేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఈ రెండు నాల్కల ధోరణి వల్ల తాత్కాలికంగా రాజకీయ లబ్ధి పొందవచ్చు. అంతేతప్ప దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇవ్వదు. ఈ విషయాన్ని వారు గ్రహించడం లేదు.

హిందూమత చరిత్రకు సంబంధించి మరికొన్ని వక్రీకరణలూ ఉన్నాయి. వేదిక కాలంలో పూజలు, యజ్ఞాలకు ఆవు నెయ్యి, పాలు వినియోగించడం వల్ల ఆహార కొరత ఏర్పడింది. అందువల్లే ప్రత్యామ్నాయ ఆహారాన్ని భుజించే విధంగా జైన, బౌద్ధ మతాలు ఆవిర్భవించాయని కొన్ని పాఠ్య పుస్తకాల్లో ప్రస్తావించారు. అప్పట్లో ప్రజలకు సంస్కృతం అర్థంకాలేదన్న విషయాన్ని పేర్కొన్నారు. ఇవన్నీ చరిత్రకు వక్రభాష్యాలే అని వేరే చెప్పనక్కర్లేదు.

అనేక పాశ్చాత్య దేశాలు సైతం హిందూ సంప్రదాయాలు, ఆచారాల పట్ల ఆకర్షితులవుతున్న నేపథ్యంలో స్వదేశంలోని కొందరు కుహనా లౌకికవాదులు అందుకు భిన్నంగా మాట్లాడటం ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. వివిధ రాష్ట్రాల్లో తమకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రజాతీర్పు వస్తున్నప్పటికి విపక్షాలు తమ పంథాను మార్చుకోవడానికి ఎంతమాత్రంగా సిద్ధంగా లేవు. అన్ని మతాలను ఆదరించే, గౌరవించే సంప్రదాయం ఒక్క భారత్‌లో తప్ప మరే దేశంలో లేదన్న సంగతిని వారు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

హిందువులు గర్వకారణంగా భావించే ఏ చరిత్ర పురుషుడికీ హిందూ దేశంలో చోటు లేకుండా చేయడం ఇవాళ్టి సెక్యులరిజం లక్షణం కాబోలు. ఇందుకు పోలీసుల, ప్రభుత్వాల సహకారం, స్థానిక నేతల ప్రోద్బలం దండిగా ఉండడమే అత్యంత దురదృష్టం. ఇక ముస్లిం రాజకీయ పార్టీల సంగతి సరేసరి. ఈ పార్టీలకీ, హిందువుల ఓట్లతో గెలిచే 'సెక్యులర్' పార్టీలకి హిందూ వ్యతిరేకత లో విభజన రేఖ ఏదీ లేదు. తెలంగాణలోని బోధన్ పట్టణంలో ఇటీవల ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు అటంకాలు, ఉద్రిక్తతలకు దారితీసిన పరిస్థితుల వెనుక ఉన్నవి ఇలాంటి కారణాలే. బోధన్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు యోచన హిందువులలో పెరుగుతున్న జాతీయవాద భావజాలానికి ప్రతీక. శతాబ్దాలుగా స్వీయ విస్మృతికి లోనైన హిందూ సమాజం క్రమంగా తమ సంస్కృతీ వైభవాన్ని, దేశం కోసం తమ పూర్వులు చేసిన త్యాగాలను, వాస్తవాలను గ్రహిస్తూ మేల్కొంటున్న క్రమానికి తార్కాణం కూడా.



# హిందూ చైతన్యాన్ని తట్టి లేపిన బోధన్ శివాజీ

అధికారంలో ఉన్న ప్రాంతీయ, కుటుంబ పార్టీలు ఆయా రాష్ట్రాలలో తమను తాము (కుహనా) లౌకికవాదులుగా చిత్రీకరించుకోవాలని పడుతున్న జుగుప్సా కరమైన తపనకు ఇదొక వికృత దృష్టాంతం. బోధన్ చరిత్రాత్మక నగరం. ఈ ఏకచక్ర నగరం పాండవులకు ఆతిథ్యం ఇచ్చిందని ప్రసిద్ధి. హిందూ ధర్మ రక్షణకు, హిందువుల ధన, మాన, ప్రాణాలను కాపాడడానికి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొగలుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు ఛత్రపతి శివాజీ నడచిన నేల.

ఇలాంటి నేపథ్యం కలిగిన ఈ పట్టణంలో ఛత్రపతి విగ్రహం ఏర్పాటు ఉద్రిక్తతలను రేకెత్తించింది అనడం కంటే, స్వీయ విస్మృతి నుంచి బయట పడుతున్న హిందూ సమాజంలో వారసత్వ సంస్కృతిని పునరుజ్జీవింప చేయాలనే కాంక్షకు అదొక వ్యక్తీకరణ అని చెప్పడం సబబు.

బోధన్‌లో శివాజీ ప్రతిమ హిందువుల చిరకాల ఆకాంక్ష. విగ్రహ ఏర్పాటుకు శివసేనకు చెందిన పసులోటి గోపీకిషన్, ఇతర హిందూ నాయకులు 2021లో విజ్ఞాపనపత్రంతో స్థానిక ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లారు. ఎమ్మెల్యే విజ్ఞాపన పత్రాన్ని స్వీకరించి అందరి సమక్షంలో ప్రకటన విడుదల చేశారు. హిందూ సమాజం ఆకాంక్ష మేరకు బోధన్ మున్సిపల్ స్థలంలో ఈ విగ్రహ ఏర్పాటుకు మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాననేదీ, తన సంపూర్ణ సహకారం ఉంటుందనేదీ ఆ ప్రకటన సారాంశం.

కానీ స్థానిక ఎమ్మెల్యే రెండు రోజుల తరువాత మరో ప్రకటన చేశారు. బోధన్‌లోని మైనారిటీవర్గం టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటుకు సంప్రదించారన్నదే దాని సారాంశం. ఎమ్ఐఎమ్ నాయకులు టిప్పు విగ్రహ ఏర్పాటుకు పట్టుబడు తున్నారని చెబుతూనే, ఎమ్ఐఎమ్ ప్రతిపాదించని సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలంటూ రాజకీయ డ్రామాకి తెరలేపాడు. ఈ డ్రామా పట్టణంలో అలజడి రేపింది. ఆ మరుసటి రోజు ఎమ్మెల్యే ఇంకొక ప్రకటన జారీ చేశారు. ఖురాన్‌కు, షరియాకు వ్యతిరేకం కాబట్టి మైనార్టీ పెద్దల కోరిక మేరకు బోధన్‌లో అన్ని విగ్రహాల ఏర్పాటు ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెడుతున్నట్లు కుయుక్తితో ప్రకటించారు. ఈ విషయం మరోసారి చర్చిస్తామని విషయాన్ని నానబెట్టే యత్నం చేశారు.

స్థానిక ఎమ్మెల్యే కుయుక్తిని అర్థం చేసుకొన్న హిందూ సమాజం తన ప్రయత్నాలు తాను ప్రారంభించింది. మున్సిపల్ కౌన్సిలర్‌లను, స్థానిక అధికార యంత్రాంగాన్ని సంప్రదించింది. హిందూ సమాజం ఒత్తిడితో మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి పద్మాశరత్‌రెడ్డి శివాజీ విగ్రహంతో పాటు డా॥ అబ్దుల్‌కలాం, చాకలి ఐలవ్వ, మౌలానా అబుల్‌కలాం ఆజాద్, బసవేశ్వరుడు విగ్రహాలు ఏర్పాటుచేయాలని కౌన్సిల్ అజెండాలో ప్రతిపాదించారు. ఇందుకు అంబేద్కర్ చౌరస్తాలో గ్రీన్‌బెల్టు ఏర్పాటు చేయాలని తీర్మానించడానికి అన్ని పార్టీల కౌన్సిలర్‌లను మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త, కౌన్సిలర్ శరత్‌రెడ్డి సంప్రదించారు. హిందూ కౌన్సిలర్లను పార్టీల కతీతంగా ఏకంచేసి జనవరి29, 2022న తీర్మానాన్ని ఆమోదింపజేసి కలెక్టరుకు పంపారు కూడా.

బోధన్‌లో 52 శాతం ముస్లిం జనాభా, 48శాతం హిందూ జనాభా ఉంది. హిందువులు మైనారిటీలుగా ఉన్న పట్టణంలో హిందూ కౌన్సిలర్లు పార్టీలకతీతంగా శివాజీ విగ్రహ ఏర్పాటుకు తీర్మానం చేయడం చారిత్రక ఘట్టం. తాను లేనప్పుడు జరిగిన ఈ తీర్మానంతో కంగుతిన్న స్థానిక ఎమ్మెల్యే దీనిని ప్రస్తుతానికి ఆపాల్సిందిగా కలెక్టర్‌ను ఆదేశించాడు. హిందూ సమాజం పదే పదే స్థానిక యంత్రాంగం, అధికారులకు, కలెక్టర్‌ను విన్నవించగా కలెక్టర్ ఫిబ్రవరిలో దీనిని పరిశీలించి ఆమోదిస్తామని చెప్పారు. ఫిబ్రవరిలో మరలా కలెక్టర్, బోధన్ పట్టణ ప్రభుత్వ అధికారులను సంప్రదించగా కర్ణాటకలో హిజాబ్ వివాదం ఉన్నందున ప్రస్తుతానికి ఆమోదించ లేమని, మార్చిలో పరిశీలిస్తానని తెలిపారు.

మార్చిలో హిజాబ్‌పై తీర్పు వెలువడిన తరువాత మరలా స్థానిక అధికారులను, కలెక్టరును సంప్రదించగా, రంజాన్ నెల ఏప్రిల్ ప్రారంభమై మే నెలలో ముగుస్తున్నది. కాబట్టి మే 15 తర్వాత పరిశీలిస్తానని చెప్పడంతో విసిగిపోయిన హిందూ నాయకులు కావాలనే కాలయాపన చేస్తూ విగ్రహ ఏర్పాటును జాప్యం చేస్తున్నారని భావించి, తదుపరి కార్యాచరణపై ఆలోచించి మార్చి 19 తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో మున్సిపాలిటీ తీర్మానించిన గ్రీన్‌బెల్ట్ (అంబేద్కర్ చౌరస్తా) ప్రాంతంలో, మున్సిపల్ స్థలంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

మార్చి 20 ఉదయం విగ్రహాన్ని చూసిన కౌన్సిలర్లు మీర్ నజీర్ ఆలీ అలియాస్ దబ్బు, మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్ (టిఆర్ఎస్), సమీర్, షేక్ ఇంతియాజ్ హుస్సేన్ (ఎమ్ఐఎమ్), ముషీర్‌బాబా

(కాంగ్రెస్, ఓటమి చెందిన కౌన్సిలర్) విగ్రహం ఎదుట ఆందోళనకు దిగారు. ఇది గమనించిన హిందూ యువకులు అక్కడికొచ్చి ఆందోళన నిర్వహించారు. క్రమంగా ఉద్రిక్తతలు పెరగడంతో పోలీసులు వారితో సంప్రదించి దూరంగా కూర్చునేలా ఏర్పాటు చేశారు.

కొందరు ముస్లిం యువకులు వెకిలి చేష్టలు, సంజ్ఞలతో రెచ్చగొడుతున్నా హిందూ యువకులు, భారతీయ జనతాపార్టీ, హిందూవాహిని కార్యకర్తలు సంయమనం పాటించారు. పోలీస్ కమిషనర్ వచ్చి మాట్లాడేవరకు సంయమనం పాటించాలని పోలీసుల సూచన మేరకు హిందూ కార్యకర్తలు ఆ వెకిలి చేష్టలను భరిస్తూ మౌనంగా ఉన్నారు.

క్రమంగా ఈ విషయం సోషల్ మీడియా గ్రూపుల ద్వారా బోధన్ చుట్టు ప్రక్కల గ్రామాలకు తెలియడంతో పెద్ద ఎత్తున హిందూ యువకులు పార్టీలు, సంస్థలకు అతీతంగా కదలి వచ్చారు. ఇలా ఒక గ్రామం నుంచి వస్తున్న హనుమాన్ మాల ధరించిన స్వామి బోధన్‌కు చేరుకున్నప్పుడు పాత బస్టాండ్ ప్రాంతంలో ఐదుగురు ముస్లిం యువకులు ఆయనపై దాడిచేసి బైక్‌ని పగులగొట్టి గాయ పరిచారు. మరొక యువకుడితో కలసి ఆందోళన జరుగుతున్న ప్రాంతానికి రావాలనుకోవడమే ఈ హనుమాన్ స్వామి చేసిన తప్పు. ఈ విషయం తెలుసుకున్న హనుమాన్ స్వాములు అందరూ ప్రదర్శనగా ఘటనా ప్రాంతానికి రాసాగారు. ఆ సమయంలో ముస్లింలు రాళ్లు రువ్వారు. మొదట రాళ్లదాడి అటువైపు నుంచి రావడంతో అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న హిందూ యువకులలో అలజడి చెలరేగింది. స్వామిని కొట్టారని తెలియడంతో మరింత ఆగ్రహోదగ్రులైనారు.

ముస్లింలు రాళ్లు రువ్విన 10 నిమిషాలకు పోలీస్ కమిషనర్ అక్కడికి చేరుకొన్నారు. ఈ రాళ్ల దాడితో ఆగ్రహించిన హిందూ యువకుల దగ్గరికి పోలీస్ కమిషనర్, అడిషినల్ కలెక్టర్, ఆర్.డి.ఓ వచ్చి సంయమనం పాటించాలని కోరారు. ముస్లింలతో కూడా అధికారులు మాట్లాడారు. తర్వాత మరలా హిందూ యువకులతో మాట్లాడడానికి రావడంతో ముస్లింలు రాళ్లదాడి ప్రారంభించారు. ఇక సహనం కోల్పోయిన హిందూ యువకులు ప్రతిదాడి ప్రారంభించారు. ఈ దాడిలో పోలీసులకు, అధికారులకు స్వల్పగాయాలు అవడంతో లాఠీచార్జి, బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. హిందూ యువకులే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ లాఠీచార్జి, బాష్పగోళ వాయువు ప్రయోగం చేయించాడు.

ఈ లాఠీఛార్జీలో నలుగురు హిందూ యువకులకు తీవ్ర గాయాలైనాయి. 26 మందికి స్వల్పగాయాలైనాయి. ఒక్క ముస్లిం మీద కూడా లాఠీ పడలేదు. పోలీస్ కమిషనర్ నాగరాజు టిఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వం ఆదేశానుసారంగా కేవలం ఒక వర్గం యువతనే లక్ష్యంగా చేసుకునే విచక్షణారహితంగా కొట్టాడు. హిందువులపై పోలీస్ దాడికి నిరసనగా సాయంత్రం 5 గంటల సమయంలో 21, 22 తేదీలలో బోధన్ బంద్‌కు పిలుపునిచ్చారు. లాఠీఛార్జీలో గాయపడిన హిందూ యువకులకు సంఘీభావంగా హిందూ వ్యాపారులంతా బంద్‌కు మద్దతునిచ్చారు. హిందూ సమాజం స్వచ్ఛందంగా తమ వ్యాపార సముదాయాలను మూసి ఉంచారు. హిందువులలో చిన్న వీధి వ్యాపారస్తుడు కూడా ఇది తన పైననే జరిగిన దాడిగా భావించాడు. ఈ బంద్ హిందూ ఐక్యతకు నిదర్శనంగా వెలుగొందింది. స్వచ్ఛంద బంద్‌ను చూసి ఆశ్చర్యపోయిన పోలీస్ కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి బంద్‌కు అనుమతి లేదని, దుకాణాలు తెరిచినవారికి



రక్షణ కల్పిస్తామని పత్రికల సాక్షిగా చెప్పినా హిందూ వ్యాపారులు తిరస్కరించారు.

మార్చి 22న శాంతిభద్రతలు పరిరక్షణ పేరుతో 35మంది వివిధ హిందూ సంస్థల కార్యకర్తలపై 147,148,149,153 (ఎ), 307,353,108 వంటి సెక్షన్ల కింద క్రిమినల్ అభియోగాలు మోపి రిమాండ్‌కి తరలించారు. సంఘటనతో సంబంధం లేని క్రియాశీలంగా ఉండే ఇతర హిందూ యువకులపై, సంస్థలకు సంబందించిన నాయకులపై కూడా అభియోగాలు మోపడానికి పూనుకొన్నారు. 70 మంది వరకు కేసులలో ఇరికించాలని టిఆర్ఎస్ నాయకుల ఆదేశాల మేరకు సి.పి. ప్రయత్నం చేశారు. కానీ హిందూ సమాజ ఐక్యతకై కృషిచేస్తున్న వివిధ హిందూ సంస్థలు ఈ చర్యను విజయవంతంగా అడ్డుకొన్నారు. మార్చి 21వ తేదీన శాంతి చర్చల డ్రామాకి తెరలేపారు. తమకు అనుకూలంగా ఉండే కుహనా సెక్యులరిస్టులతో సమావేశం నిర్వహించారు. కానీ హిందూ సంస్థల నుంచి ప్రాతినిధ్యం లేదని విమర్శలు రావడంతో మరునాడు శాంతి సమావేశం నిర్వహించగా అక్రమ అరెస్టులు ఆపాలని, శివాజీ విగ్రహాన్ని తొలగించరాదని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ముస్లింలలో హింసకు కారకులైన వారిని అరెస్టు చేయాలని స్పష్టం చేశారు.

24 మంది ముస్లింల మీద కేసులు రిజిస్టర్ చేసి రిమాండ్ పంపిన తర్వాత కూడా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, టిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే షకీల్ ఆదేశానుసారం క్రియాశీలంగా ఉండే ఇంకొందరు హిందూ యువకులను కేసులలో ఇరికించాలని ప్రయత్నించారు. హిందూ నాయకులు ఈ ప్రయత్నాన్నీ విజయవంతంగా అడ్డుకొన్నారు. రాత్రివరకు హైడ్రామా నడిచింది. ఏ1 నిందితుడు, శివసేన నేత గోపీకిషన్ లొంగిపోవడంతో ఆయనను అడ్డం పెట్టుకుని మున్సిపల్ తీర్మానానికి కృషిచేసిన ఛైర్‌పర్సన్ భర్త తూము శరత్‌రెడ్డిని పోలీసులు ఇరికించాలని ప్రయత్నించారు. కానీ సంఘటన జరిగిన రోజు ఆయన హైదరాబాద్ వెళ్లడంతో అది సాధ్యపడ లేదు.

మార్చి 24న స్థానిక ఎమ్మెల్యే బోధన్ వచ్చి పత్రికా సమావేశంలో కల్లబొల్లి కబుర్లు చెప్పారు. అసలు అందరం కలసి కోరుకున్న అన్ని విగ్రహాలను వైభవంగా ఏర్పాటు చేసుకునేవారమనీ, ఆవిష్కరణ ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకొనేవాళ్లమని, తొందరపడి ఇలా చేయడం పద్ధతిగా లేదని మొసలి కన్నీరు కార్చారు.

ఏ విధంగా చూసినా టీఆర్ఎస్ ముస్లిం బుజ్జగింపు విధానం ఈ ఘటనలో సుస్పష్టం. దీని నుంచి సెక్యులరిస్టులమని చెప్పుకునే హిందువులు, గుళ్లూ గోపురాలు తిరుగుతూ, హిందువుల ప్రయోజనాలను మాత్రం పట్టించుకోని నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలనేది తేటతెల్లం అయింది. మతోన్మాదం నెత్తికెక్కిన ముస్లింలు మెజారిటీ అయితే ఎలా ఉంటుందో ఈ ఘటన ద్వారా అంతా తెలుసుకోవాలని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ★

# శ్రీశైలంలో అన్యమ



**శ్రీశైలం దేవస్థానం అరాచక మూకల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. పవిత్రమైన ఈ ఆలయానికి హిందూభక్తులు రాకుండా చేయాలని, ఇక్కడ మతమార్పిడులు చేసి తమ మత ప్రాంతంగా మార్చాలనేది వీరి లక్ష్యం. అందుకోసం ఇక్కడ తిష్టవేసుకుని దేవస్థాన పవిత్రతకు భంగం కలిగించే పనులన్నీ చేస్తున్నారు. దేవస్థానం అంగళ్లు వీరి ఆధీనంలోనే ఉన్నాయి. వస్తువుల ధరలు పెంచి భక్తులను దోచుకుంటున్నారు. ఆలయ పరిసరాల్లో నిషేధిత పదార్థాలైన మద్యం, గంజాయి, మాంసం తదితరాలు సరఫరా చేస్తున్నట్లు హిందూ సంస్థలు ఆరోపిస్తున్నాయి. అక్రమ వ్యాపారాలను యథేచ్ఛగా నడుపుతూ ప్రశ్నించిన వారిపై భౌతికదాడులు చేస్తున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరిపే నిర్మాణ పనులు వీరి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. కాంగ్రెస్, తెదేపా, వైకాపాలు వీరిని తమ అక్రమ కార్యకలాపాలకు వాడుకుంటున్నాయి. గుండాయిజం, అరాచకాలు యథేచ్ఛగా కొనసాగేలా ప్రోత్సహిస్తున్నాయి. వీరెన్ని తప్పులు చేసినా ఈగ వాలనీయకుండా కాపాడుతున్నాయి. దేవస్థానం పాలకవర్గం కూడా వీరు చెప్పినట్లు వింటోందని విమర్శలున్నాయి. శ్రీశైలం మొత్తం తమ నియంత్రణ లోకి తీసుకున్న ఈ రౌడీమూకలు హిందువులకే కాదు, భారత శిక్షాస్మృతికి, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకికవాదానికి సవాల్ విసురుతున్నాయి.**

శ్రీశైలం ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం. అష్టాదశ శక్తిపీఠ క్షేత్రం. ఏపీ, తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు విశేషంగా వస్తారు. మహాశివరాత్రి, సంక్రాంతి, ఉగాది, కార్తికమాసం, మాఘమాసాల్లో వచ్చే పండుగలకు ఇక్కడికి విశేషంగా భక్తులు తరలివస్తారు. మండల దీక్షలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా ఉగాదికి కర్ణాటక భక్తులు విశేషంగా తరలివస్తారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

భ్రమరాంబ అమ్మవారిని తమ ఆడపడుచుగా భావించి ఉగాది రోజు చీరే, సారె, ఒడిబియ్యం సమర్పిస్తే ఆ సంవత్సరమంతా మంచి జరుగుతుందనే విశ్వాసంతో నెల రోజుల ముందు నుంచి పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటారు. కొండల్లో, లోయల్లో ప్రయాణించి, వేసవి మండుటెండల్లో కూడా భక్తిభావంతో శ్రీశైలం చేరుకున్న భక్తులు ధూళిదర్శనం చేసుకుంటారు. ప్రతి సంవత్సరం జగద్గురు పీఠాధిపతి, దేవస్థానం సిబ్బంది కలిసి ఉగాదికి ముందు కర్ణాటక ప్రాంతానికి వెళ్లి అక్కడ భ్రమరాంబ, మల్లికార్జునస్వామి కల్యాణం చేసి భక్తులను ఉగాది పండుగకు శ్రీశైలానికి స్వాగతించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఈ సంవత్సరం కూడా పూజ్య జగద్గురు పీఠాధిపతి, ఆలయ ఈఓ, సిబ్బంది తదితరులు కలిసి కర్ణాటకలోని బాగల్కోట్‌లో స్వామివారి కల్యాణం పూర్తిచేసి భక్తులను ఉగాదికి రావలసిందిగా స్వాగతించారు. వీరితో పాటు ఒక ప్రచారరథం కూడా వెంట ఉండి గ్రామాల్లో ప్రచారం చేస్తుంది. ఈ ఏడాది మార్చి 30 వరకు స్పర్శ దర్శనం ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ప్రతి ఏటా ఉగాది నాటికి కర్ణాటక ప్రాంతం నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు శ్రీశైలం చేరుకుంటారు. వీరు నాలుగు లేదా ఐదురోజులు శ్రీశైలంలో ఉంటారు.

ఈ ఏడాది కూడా ఉగాది పండుగ కోసం కర్ణాటక నుంచి శ్రీశైలానికి కొందరు భక్తులు వచ్చి విడిదిచేశారు. మార్చి 30న రాత్రిపూట ఒక వ్యక్తి మంచినీళ్ల సీసా కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. దుకాణదారుడు సామియేలు రూ.25 విలువచేసే సీసాను రూ.50 అని చెప్పాడు. ఈ అరాచకాన్ని ప్రశ్నించిన భక్తుడిని సామియేలు తిట్టడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. కోపం పట్టలేని సామియేలు తన వద్ద ఉన్న గొడ్డలితో దాడిచేయగా ఇద్దరు కర్ణాటక భక్తులకు గాయాలయ్యాయి. దీనికి ప్రతీకారంగా కర్ణాటక భక్తులు ఆగ్రహంతో దుకాణాన్ని, అక్కడున్న వాహనాలను ధ్వంసం చేయగా, స్థానిక వ్యాపారులు కూడా కర్ణాటక భక్తులపై దాడిచేసి వారి వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ దాడి మొత్తం రఫీ, రజాక్ అనే ఇద్దరు వ్యక్తుల ప్రోద్బలం వల్లే జరిగిందని భాజపా వేసిన నిజనిర్ధారణ కమిటీ నివేదిక వెల్లడిస్తోంది.

పవిత్రమైన శ్రీశైలంలో ఈ రకమైన విధ్వంస కాండ, అశాంతి గత కొన్నేళ్లుగా జరుగుతోంది. దీనికి అన్యమతాలకు చెందిన అరాచకశక్తులే కారణం. ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను, దేవస్థానం నిర్వహణను తమ కనుసన్నల్లో ఉంచుకుని ఆదాయ మార్గాలను వశం చేసుకున్నారు. దేవస్థానానికి సంబంధించిన దుకాణాలు, హోటళ్లలో 90 శాతం ముస్లింలు, క్రైస్తవులే ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రఫీ అనే వ్యక్తి, ఇప్పుడు వైకాపా హయాంలో రజాక్ అనే వ్యక్తి ఇక్కడ తిష్టవేసి పెద్దసంఖ్యలో గ్రూపులను తయారుచేశారు. ముస్లింలు, క్రైస్తవులను ఇక్కడకు తీసుకువచ్చారు. వీరంతా ఇక్కడే స్థిర పడిపోయారు. వైకాపా ప్రభుత్వం వీరికి ఇక్కడ వేల ఇళ్లను కేటాయించి శాశ్వత నివాసం కల్పించింది. స్థానిక ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ఈ మొత్తం వ్యవహారానికి నిర్వాహకుడిగా హిందూ సంస్థలు ఆరోపిస్తున్నాయి. దేవస్థానం నిర్వహించే దుకాణాల నుంచి కాంట్రాక్టు పనుల వరకు శిల్పా చక్రపాణి అనుచరుడు రజాక్ కనుసన్నల్లో జరగాల్సిందే. దేవస్థాన ఉద్యోగుల విధుల

# తస్తుల ఆగడాలు!



కేటాయింపు, సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా ఇతని కనుసన్నల్లో నడుస్తున్నాయి. ఆలయానికి సంబంధించి ఏ కార్యక్రమమైనా ఇతనికి తెలీకుండా జరగదు. శ్రీభ్రమరాంభ, మల్లిఖార్జునస్వామి వార్లకు పూజల కోసం వినియోగించే పూలను తీసుకొచ్చే సమయంలో పూలకింద మద్యంబాటిళ్లు, మాంసాన్ని శ్రీశైలానికి తరలిస్తున్నట్లు హిందూసంస్థలు ఆరోపిస్తున్నాయి. అన్యమత ప్రచారం, మతమార్పిడి వీరి లక్ష్యం అంటున్నాయి. దేవస్థానం నిర్వహించే గోశాలలో నెలకు 2 ఆవులు వ్యాధులతో మరణిస్తున్నాయని చెబుతున్నారని, కాని వాటిని మాంసం కోసం వధిస్తున్నట్లుగా ఆరోపిస్తున్నారు.

పాపాల చెరువు ప్రాంతం గంజాయికి అడ్డాగా మారింది. సున్నిపెంట గ్రామంలో రెండు వైన్ షాప్‌లున్నాయి. శ్రీశైలంలోని కొత్తపేట, అన్నదానం వెనక ప్రాంతాల్లో అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడుపుతున్నారు. ఇటీవల ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 40 మద్యం బాటిళ్లు పట్టుకున్నప్పటికి పోలీసులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోనై కేసులు నమోదు చేయలేదు. దీనంతటికీ కారణమైన రజాక్‌పై ఎన్ని ఆరోపణలు ఉన్నా పోలీసులు కేసులు నమోదుచేయడం లేదు. శ్రీశైలంలో సుమారు 250 వరకు ఆటోలున్నాయి. వీటిలో 100కి పైగా ముస్లింలు సొంతదారులుగా కానీ, డ్రైవర్లుగా కానీ ఉన్నారు. 20 నుండి 30 మంది వరకు క్రిస్టియన్లు డ్రైవర్లుగా ఉన్నారు.

ఏటా మహాశివరాత్రి, ఉగాది, కార్తికమాసం, సంక్రాంతి, శివదీక్షల సమయంలో శ్రీశైలానికి భక్తులు కాలినడకన నల్లమల కొండల నుంచి వస్తారు. ఈ మార్గం మొత్తం రాళ్లు, చెట్లతో నిండి ఉంటుంది. సుమారు 50 వేల మంది ఈ మార్గంలో వస్తారు. దారిలో వసతి సదుపాయం కూడా కల్పించలేదు. ఒక్క ప్రాంతంలో మాత్రం నీరిస్తారు. 12 గంటల పాటు సాగే ఈ నడకదారిలో ఆ నీటినే జాగ్రత్తగా వాడుకోవాలి. పోలీసుల రక్షణ కూడా ఉండదు. భక్తుల నుంచి విరాళాలకై చూపే శ్రద్ధ వారికి కల్పించాల్సిన సదుపాయాల గురించి ఆలోచించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో ఆలయ అధికారులు, పోలీసులు, రాష్ట్ర అటవీశాఖ సహా అందరూ అశ్రద్ధగా వ్యవహరిస్తున్నారని భాజపా నిజనిర్ధారణ కమిటీ నివేదిక సమర్పించింది.

శ్రీశైలంలో కులానికో సత్రం ఉంది. ఇవన్నీ ప్రైవేటు సంస్థలవే. ఉచితంగా వసతి సౌకర్యం ఇవ్వరు. డబ్బులు చెల్లించాల్సిందే. అంటే ఒక విధంగా కులాల పేరుతో నడిచే లాడ్జీలన్న మాట. వాస్తవానికి దేవస్థానాలే దర్శనాలకు వచ్చే భక్తులకు వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలి. కాని పాలక వర్గాలు దేవస్థానాలను ఆదాయం తెచ్చే వ్యాపార సంస్థలుగా భావిస్తున్నాయి. దాంతో కులసంస్థలు ఇక్కడ స్థలాలు కొనుగోలు చేసి భవనాలు నిర్మించి ఆలయానికి వచ్చిన భక్తులకు నగదు చెల్లిస్తే వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు అధిక ధరలు వసూలుచేస్తూ భక్తులను పీడించుకుతింటున్నారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు దేవస్థానమే కల్పిస్తే ఈ పరిస్థితి రాదు.

**హిందూధర్మంపై దాడి!**

గజనీ, ఘోరీలతో పాటు మొగల్ పాలకుల దాడుల నుంచి ఏ ధార్మిక వ్యవస్థను రక్షించుకునే క్రమంలో హిందువులు ప్రాణాలు సైతం ధారపోశారో ఆ త్యాగాలకు అర్థం లేకుండా పోయింది. స్వతంత్ర భారతదేశం ఆవిర్భవించినా, ప్రజాస్వామ్యం అమలు చేసుకుంటున్నట్లు గొప్పగా చెప్పుకుంటున్నా అదంతా మాటలకే పరిమితమవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటుబ్యాంకుగా చేసుకుని అన్ని విధాలుగా ప్రోత్సాహం ఇచ్చిన ముస్లిం, క్రైస్తవ సమాజాలు ఇప్పుడు హిందువుల మనుగడకు అడుగడుగునా అడ్డుపడుతున్నాయి. ఒకవైపు మత మార్పిడులకు భారీగా పాల్పడుతున్న వీరు అత్యంత పవిత్రంగా భావించే హిందూధార్మిక సంస్థలపైనా కన్నేశారు. దేవస్థానాలున్న ప్రాంతంలో ఉపాధి కోసం చేరినట్లు నాటకమాడుతూ హిందూధార్మిక విధానాలకు వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ దేవస్థానాల్ని అపవిత్రం చేస్తున్నారు. దేవస్థానం పాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకొని నిర్వహణను తమకు అనువుగా మార్చుకుంటున్నారు. ఓటుబ్యాంకు రాజకీయల కోసం వీరు చెప్పినట్లు రాజకీయ పార్టీలు కూడా చేస్తున్నాయి. దేవస్థానాలను అపవిత్రం చేసి హిందూధర్మాన్ని అపహాస్యం చేయడమే వీరి ప్రధాన కుట్రగా హిందూ సంస్థలు ఆరోపిస్తున్నాయి. దేవస్థాన పరిపాలన ప్రభుత్వాల చేతిలో కాకుండా హిందూ ధార్మిక సంస్థల నిర్వహణ కింద ఉంటేనే ఇలాంటి దుర్మార్గాలకు అంతం పలకవచ్చని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.

**షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్టు ఆదర్శం**

భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో షిర్డీలోని సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ భక్తులకు రూ. 150 నామమాత్రపు ధరలతో వసతి సౌకర్యం లభిస్తుంది. వసతి సౌకర్యాలు ఇచ్చిన చోట ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తారు. రూ. 3కు ఐదు రొట్టెలు, రూపాయికి టీ, కాఫీ, పాలు ఇస్తారు. రూ. 5కు నీళ్ల సీసా ఇస్తారు. ఇందులో పరిమితి లేదు. ఎన్నయినా తీసుకోవచ్చు. తిరుపతిలో కూడా వసతి నామమాత్రపు ధరకు, ఉచితంగా భోజన సదుపాయం లభిస్తుంది. చాలా వరకు దేవస్థానాల్లో ఇదే పరిస్థితి ఉంది. కాని అందుకు విరుద్ధంగా శ్రీశైలంలో జరుగుతోంది. ★

**పవిత్రమైన శ్రీశైలంలో ఈ రకమైన విధ్వంస కాండ, అశాంతి గత కొన్నేళ్లుగా జరుగుతోంది. దీనికి అన్యమతాలకు చెందిన అరాచకశక్తులే కారణం. ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను, దేవస్థానం నిర్వహణను తమ కనుసన్నల్లో ఉంచుకుని ఆదాయ మార్గాలను వశం చేసుకున్నారు. దేవస్థానానికి సంబంధించిన దుకాణాలు, హోటళ్లలో 90 శాతం ముస్లింలు, క్రైస్తవులే ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రఫీ అనే వ్యక్తి, ఇప్పుడు వైకాపా హయాంలో రజాక్ అనే వ్యక్తి ఇక్కడ తిష్టవేసి పెద్దసంఖ్యలో గ్రూపులను తయారుచేశారు.**

దోర్బల పూర్ణిమాస్వాతి

# బలి దానం.. దానవులకు ముప్పు



విష్ణువు ఆనతి ప్రకారం ప్రహ్లాదుడు చిరకాలం రాజ్య పాలన చేసి, కుమారుడైన విరోచనుడికి పట్టంకట్టి, విష్ణుభక్తితత్పరుడై వనాలకు వెళ్లాడు. విరోచనుడి తర్వాత అతని కుమారుడు బలి రాజ్యానికొచ్చాడు. క్షీరసాగరమథనంలో పుట్టిన ఉచ్చైశ్రవాన్ని బలి తీసుకున్నాడు. రాక్షసుల శిల్పి మయుడు అతనికి నేలపైనా, నీటిలోనూ, అంతరిక్షంలో పోగల గొప్ప వాహనాన్ని నిర్మించి ఇచ్చాడు.

అమృతం తమకు దక్కకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారంగా దేవతలతో యుద్ధానికి దిగాడు. దేవతలు అమృతం సేవించిన ధైర్యోత్సాహాలతో రాక్షసులను ఎదుర్కొన్నారు. బలి ఇంద్రుడితో గొప్పగా పోరాడాడు. దేవ ప్రముఖులకూ, రాక్షస ప్రముఖులకూ ముఖాముఖీగా, విడివిడిగా సాగాయి. ఆ దేవదానవ సంగ్రామంలో రాక్షసులు చిత్తుగా ఓడిపోయారు. హతులైన రాక్షసులను రాక్షసుల గురువైన శుక్రాచార్యుడు మృతసంజీవనీ విద్యను ప్రయోగించి తిరిగి బతికించాడు.

ఓటమితో బలి మరింత పట్టుదలతో రాక్షసులందర్నీ కూడగట్టుకొని నాయకుడై, భూమండలం అంతటినీ జయించి, కట్టుదిట్టంగా ఆదర్శవంతమైన పరిపాలన సాగిస్తూ, బలిచక్రవర్తి అనిపించుకున్నాడు. శుక్రుడు అతని చేత నూరు అశ్వమేధ యాగాలు చేయించాడు. బలి విజృంభించి స్వర్గం మీదకు దాడి చేశాడు. అతని ధాటికి వెరచి ఇంద్రాది దేవతలు స్వర్గాన్ని వదలి అరణ్యాల బాటపట్టారు. దిక్పాలకులు బలిచక్రవర్తికి బంటుల్లా మెలగసాగారు. దాంతో ఆవేదన చెందిన దేవతల తల్లి అదితి, భర్త కశ్యప ప్రజాపతితో తన సంతతి వారైన దేవతలు, ఇంద్రుడు, శచీదేవి అరణ్యాల్లో పడుతున్న పాట్లు చెప్పుకొని, వారికి తిరిగి ఎలాగైనా స్వర్గ సామ్రాజ్యం చేకూరే మార్గం చెప్పమని మొరపెట్టుకోగా విష్ణువు గూర్చి వ్రతం చెయ్యమని కశ్యపుడు సలహా చెప్పాడు. అదితి విష్ణువును ఆరాధించి మెప్పించింది. విష్ణువు ఆమె కడుపున పుట్టి దేవతలకు స్వర్గం సమకూర్చిపెడతానని చెప్పాడు. ఆ విధంగా విష్ణువు అదితి కశ్యపులకు పుట్టి, దశావతారాల్లో ఐదవదైన వామనావతారాన్ని ఎత్తాడు.

అప్పుడు బలిచక్రవర్తి నర్మదానదీ తీరంలో.. గొప్పదైన విశ్వజిద్యాగాన్ని శుక్రుని ఆధ్వర్యంలో ప్రారంభించి గొప్పగొప్ప దానాలు చేస్తున్నాడు.

వామనుడు జందెం, కృష్ణాజినం, కమండలం మొదలైనవాటిని ధరించి గొడుగూ, పావుకోళ్లూ వేసుకొని, మూర్తీభవించిన బ్రహ్మతేజస్సుతో బలిచక్రవర్తి దగ్గరికి బయలుదేరాడు. బుడి బుడి నడకలతో వస్తున్న వామనుణ్ణి చూడడంతో బలిచక్రవర్తికి మహదానందం కలిగింది, "చిట్టినాయనా! ఎవరునువ్వు? ఏమి కావాలి?" అని అడిగాడు.

సమాధానంగా వామనుడు, "ఎవర్ని చెప్పేది, అంతా నావారే! అయినా ఇప్పుడు ఒంటివాణ్ణి, సిరిగలవాడినే, అయినా ఇప్పుడు లేదు. మేటి దాతవై అంతులేని దానాలు చేస్తున్న నీ కీర్తివిని నీనుంచి దానం పుచ్చుకోవాలని వచ్చాను!" అన్నాడు. "అలాగే పుచ్చుకో, నువ్వు ఏమడిగినా ఇస్తాను!" అని బలిచక్రవర్తి అన్నాడు. అప్పుడు శుక్రాచార్యుడు బలిచక్రవర్తిని పిలిచి, "వామనుడెవరో కాదు, సాక్షాత్తూ విష్ణువే! నిన్ను వంచించి, నీ సర్వస్వాన్నీ హరించడానికి వచ్చాడు. అతనికి ఎటువంటి దానప్రదానమూ చేయవద్దు!" అని హెచ్చరించాడు.

అందుకు బలిచక్రవర్తి, "విష్ణువంతటివాడు, దేహీ




❋ 'తాత్త్వి'కథ ❋

# ఆధ్యాత్మికత అలవ

ఆధ్యాత్మికత అనేది అందరికీ అవసరం. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవరచుకుంటే ఈ చిక్కులూ, చికాకులూ, ఆందోళనలూ, అవరోధాలూ ఉండవు అని అందరూ చెబుతుంటారు కదా! మరి, ఆ ఆధ్యాత్మికతని పెంపొందించుకోనేది ఎలా అన్నది ప్రశ్న.

దీనికి యోగులు ఒక సులభమైన మార్గం చెప్పారు. అది ఏమిటంటే, నిరంతరం జ్ఞానులు, పరమ పవిత్రుల సాంగత్యంలో గడపడం. వారందరూ తమ అహాన్ని విడిచిపెట్టినవాళ్లు కాబట్టి, మనల్ని సులభంగా అజ్ఞానమనే చీకటి నుంచి జ్ఞానమనే వెలుగులోకి తీసుకువెళతారు. జీవితంలో మనకు కావాల్సిన సౌందర్యం ఇదే. చెట్టూ చేమలు అందంగా ఎదగడానికి ఎలాగైతే తగినంత వెలుతురు కావాలో అలాగే మనలోని అజ్ఞానాన్ని తొలగించుకొని, మన అనుబంధాలను అందంగా, ఆనందంగా మార్చుకోవడానికి జ్ఞానమనే వెలుతురు కావాలి.



అయితే, మనలో ప్రేమ, విచక్షణ అనేవి తగ్గిపోయి ప్రతికూల భావోద్వేగాలు పెరిగి, తీరని

అని చేయిచాచగా, నా చేయి మీద్దై దానం ఇవ్వడం గొప్ప అదృష్టమే కాకుండా, నా ఘన విజయాన్ని చాటుతుంది! అంతేగాకుండా, ఇస్తానని లేదనడం అసత్యదోషం కదా!" అన్నాడు.

ఆ మాటలకు శుక్రుడు కోపంతో, "గురువుగా నీ హితవుకోరి చెప్పింది వినకుండా ధిక్కరిస్తున్నావు. నీ సర్వస్వాన్నీ, రాజ్యాన్నీ కోల్పోతావు!" అని శపించినట్టు అన్నాడు.

బలిచక్రవర్తి, "గురుదేవా! నీ శాపాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నాను!" అన్నాడు.

శుక్రుడు తెల్లబోయి నిరుత్తరుడై తల వంచుకున్నాడు. బలి వామనుడి దగ్గిరికి వెళ్ళబోతుండగా శుక్రుడు, "ఓ దానవనాథా! విష్ణువు బిచ్చానికి వచ్చి నిన్ను బిచ్చగాణ్ణే చేస్తాడో, అథఃపాతాళానికి అణిచేస్తాడో, ఏంచేసినా చెయ్యవచ్చు. ఈ త్రిలోకాధిపత్యమూ, సంపదలూ, వైభవమూ దేనికి కష్టించి సంపాదించావు? శరీరం తర్వాతనే కదా ఏ ధర్మసాధన అయినా!" అని అన్నాడు.

"రాజ్యమూ సంపదలూ సతతం వుండేవి కావు. ఎలా సంపాదించానో అలాగే పోగొట్టుకోవడం సహజమేకదా. శరీరం కూడా శాశ్వతం కాదుగదా!" అన్నాడు బలి.

శుక్రుడు, "నీ వినాశం నీ ఒక్కడిదే కాదు. దానవకులానికే ముప్పూ, అవమానమూ తెస్తుందని తెలుసుకో!" అన్నాడు. "అంతేకాదు, ఒక దానవుడు ధర్మపాలన చేశాడు, విష్ణువుకు భిక్షపెట్టాడు! అని దానవకులానికంతటికీ ఘనత తెస్తుంది కదా!" అని బలిచక్రవర్తి వామనుడి దగ్గిరికి వెళ్ళాడు.

**(తరువాయి వచ్చే సంచికలో)**

ఆశలకూ, తద్వారా నిరాశా నిస్పృహలకు దారితీస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, చీకటి గదిలో లైటు వేయడానికి స్విచ్ కోసం వెతుక్కొనే వాడిలా మన పరిస్థితి మారుతుంది.

'సౌందర్యలహరి' లాంటి రచనలు మనలో పెంపొందించుకోవాల్సిన ఈ జ్ఞానం గురించి చెబుతాయి. మన సంబంధాలన్నింటిలో ఈ రకమైన సౌందర్యాన్నంతటినీ కట్టి ఉంచే శక్తిగా చేసుకోవాలి. దానివల్ల ప్రతి ఒక్కరిలోని మంచిని మనం

## రచుకోవడం ఎలా...

గుర్తించగలుగుతాం. అనవసరపు వాదనలు చేయం. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించడం, అయినదానికీ కానిదానికీ విమర్శలు చేయడం మానగలుగుతాం. ఎదుటివారితో సంబంధాలు ఒత్తిడికి గురైనప్పటికీ, వారిలోని తప్పులను క్షమించి, ముందుకు సాగుతాం. హాయిగా, ప్రశాంతంగా జీవితాన్ని గడపగలుగుతాం. ★

## ❄ 'మొక్క'బడి ❄

కొన్ని రకాల ఆకులు, పూలకు ఔషధ, ఆరోగ్య విశిష్టతలతో పాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని కల్పించారు మన పూర్వీకులు. అలాంటి ఆకుల్లో తుమ్మి కూడా ఒకటి. చవితి పూజల్లో కనిపిస్తుంది. ల్యూకస్ అస్పేరా దీని శాస్త్రీయ నామం. వర్షాకాలం వస్తే చాలు... పొలాల్లో ఎక్కడపడితే అక్కడ తుమ్మి గుబురు గుబురుగా పైకి లేస్తుంది. తెల్లపూలు పూస్తాయి. లేతగా ఉన్నప్పుడు ఆకుల్ని తెంపుకుని... కందిపప్పు, చింతపండు లేదంటే పచ్చి చింతకాయతో కలిపి వండుతారు. కార్తీకమాసంతో పాటు శివరాత్రి, వినాయకచవితికి తుమ్మికూరను వండుకుని తినడం తరతరాల నుంచి ఆనవాయితీగా వస్తోంది. దీన్ని చాలా మంది పిచ్చి మొక్కగా భావించి పట్టించుకోరు. అయితే ఈ చెట్టు ఆకు వలన బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ చెట్టు పూలు అంటే మహాశివుడికి ప్రీతి.. తుమ్మి మొక్కలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయి అవి ఏమిటో తెలుసుకుందాం..!!

ఈ మొక్కలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి చిన్నగా ఉంటుంది. రెండోది ఒక మీటరు ఎత్తు వరకూ పెరుగుతాయి. వర్షాకాలంలో తుమ్మి మొక్కలు బాగా పెరుగుతాయి. చెట్టుకున్న పూలు ఘాటైన సువాసన కలిగి ఉంటాయి. శంఖు ఆకారం గల పూలు పూస్తాయి. ఈ పూలతో




శివుని పూజిస్తారు. శివునికి ఇష్టమైన పూలు ఇవి. తుమ్మి పువ్వు వగరుగా ఉంటుంది. ఇది జలుబును తగ్గిస్తుంది. మహిళల్లో నెలసరి సమస్యలను తగ్గిస్తుంది. ఈ ఆకుల రసాన్ని ఒక స్పూన్ తీసుకుంటే తలనొప్పి నుంచి వెంటనే ఉపశమనం ఉంటుంది.

తుమ్మి చెట్టు ఆకులు, పువ్వులు తీసుకొని రెండు గ్లాసుల నీటిలో వేసి బాగా మరిగించాలి. అవి గ్లాసు నీళ్ల అయ్యే వరకు మరిగించాక వడపోసి తాగితే పార్శ్వపు తలనొప్పి తగ్గుతుంది. తుమ్మిపూల రసం 15 చుక్కలు, తేనె 15 చుక్కలు కలిపి తీసుకుంటే దాహార్తి, నీరసం, అలసట తగ్గుతాయి.

25 పూలను సగం గ్లాసు పాలలో వేసి ఒక గంట నానబెట్టి పిల్లలకు ఇస్తే గొంతు సమస్యలు రావు. గొంతులో గర గర తగ్గుతుంది. తుమ్మి చెట్టు ఆకులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..! ఈ చెట్టు ఆకులను పెసరపప్పుతోకలిపి కూర వండుకుని తింటే కామెర్ల వ్యాధి తగ్గుతుంది. కాలేయ సంబంధిత రోగాలు రాకుండా చేస్తుంది. పక్షవాతం ఉన్నవారు తుమ్మికూర తింటే త్వరగా తగ్గుతుంది. ఈ ఆకులను కూరగా వండుకుని తినటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

ఇది వాత, కఫ, పిత్త రోగాలను హరించే శక్తి కలిగి ఉంటుంది. విషజ్వరాలకు, అలాగే స్త్రీలకు బహిస్టు సమయంలో వచ్చే కడుపు నొప్పికి, అధిక రక్తపోటు, మధుమేహం ఇలా ఎన్నోరకాల వ్యాధులకు బాగా పనిచేస్తుంది. తేలు కుట్టిన చోట ఈ ఆకురసాన్ని తీసి ఆకులతో కట్టుకడితే తగ్గుతుంది. అలాగే ఈ ఆకుల రసాన్ని తేలుకుట్టిన వ్యక్తి తాగితే ఫలితం ఉంటుంది.

సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న వారు తుమ్మి ఆకుల రసాన్ని రోజూ రెండు పూటలా చర్మానికి రాసుకుని గంట తరువాత సున్నిపిండితో నలుగు పెట్టుకుని స్నానం చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

చీము కారడం, దురద, గజ్జి, తామర వంటి చర్మ వ్యాధులతో బాధపడేవారు తుమ్మి ఆకుల రసానికి కొద్దిగా ఉప్పు కలిపి రాసుకుంటే చర్మవ్యాధులు తగ్గుతాయి.

ఇన్ని ఉపయోగాలు ఉన్నాయి కాబట్టే శివుడు, ఆయన కుమారుడైన గణపతి... ఇద్దరికీ ఈ పూలన్నా, ఆకులన్నా ఇష్టం కాబోలు.

ధారావాహిక



# నేతాజీ

**39**

నెహ్రూ గారి షానవాజ్ 'పప్పెట్ షో' ముగిసిన పద్నాలుగేళ్ల తరువాత వారి అమ్మాయిగారి దర్శకత్వంలో ఖోస్లా కమిషన్ అనే కీలుబొమ్మ ప్రహసనానికి తెర లేచింది. దానికి ఒక నేపథ్యముంది.

కాంగ్రెసు సర్కారు ఖర్మ కాలి 1967 ఎన్నికలలో సమర్ గుహ అనే నేతాజీ వీరాభిమాని ఎంపీ అయ్యాడు. లోక్‌సభలో అడుగు పెడుతూనే అతడు ఇండియా, జపాన్, ఫార్మోసా ప్రభుత్వాలు కలిసి నేతాజీ మిస్టరీపై జాయింటు ఎంక్వైరీ చేయాలని డిమాండు చేశాడు. ప్రభుత్వం పట్టించుకోలేదు. అతగాడు పార్లమెంటులో ధర్నా చేశాడు. కొందరు జాతీయ స్థాయి ప్రముఖులతో ఒక నేషనల్ కమిటీని తాను కన్వీనరుగా ఏర్పరచాడు. ఆ దరిమిలా అన్ని పార్టీలకు చెందిన 350 మంది ఎంపీలు ఏకమై రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు 1968 మేలో మెమోరాండం సమర్పించారు.. ఆ వినతిపత్రాన్ని ప్రసిద్ధ జాతీయ చరిత్రకారుడు ఆర్‌సి మజుందార్ తయారు చేశాడు.

“ఎర్రకోటపై స్వాతంత్ర్య పతాకం ఎగరటానికి మూడేళ్ల ముందే ఐఎన్ఎ నేతాజీ స్ఫూర్తిదాయక నాయకత్వంలో బ్రిటిష్ బానిసత్వం నుంచి భారత భూభాగాన్ని విముక్తి చేసి, స్వాతంత్ర్య పతాకాన్ని ఎగురవేసింది. నిజానికి నేతాజీయే స్వతంత్ర భారతానికి మొదటి రాష్ట్రపతి. నేతాజీ విశిష్ట వ్యక్తిత్వానికి, ఉజ్వల నాయకత్వానికి సముచిత గౌరవం, గుర్తింపు ఇవ్వటంలో ప్రభుత్వం విఫలమయింది. జపాన్, తైవాన్ ప్రభుత్వాల కొలాబరేషనుతో కొత్తగా సమగ్ర దర్యాప్తు చేసి, నేతాజీకి సంబంధించిన మిస్టరీని తొలగించాలి. దానికోసం సుప్రీం కోర్టు న్యాయమూర్తి, సమర్థులైన ఇద్దరు ముగ్గురు విశిష్ట వ్యక్తులతో ఒక కమిటీని నియమించాలి. భారత విమోచనకు ప్రధాన కారకులలో ఒకరైన నేతాజీకి సంబంధించిన వాస్తవాలను కనుగొనటంలో ఇంకా జాగుచేసి నిర్లక్ష్యం, అలసత్వం చూపితే భావితరాలు క్షమించవు.” అని మెమోరాండంలో విన్నవించారు.

అన్ని రాజకీయ పక్షాలకు చెందిన 350 మంది పార్లమెంటు సభ్యులు సంయుక్తంగా డిమాండ్ చేసినా ఇందిరమ్మ సర్కారు చలించలేదు. ఇంతకుముందే ఎంక్వైరీ జరిపించాము కదా? కొత్తగా ఇంకొకటి వెయ్యాల్సిన అవసరమేముంది? ఘటన తరువాత 22 ఏళ్లకు ఇంకో విచారణ జరిపితే మాత్రం కొత్త విషయాలు ఏమి తెలుస్తాయి అంటూ ప్రభుత్వం తలాయించింది. వాజపేయి, మధులిమాయే, సమరగుహ వంటి ఉద్దండులు పట్టువదలక వెంట పడ్డారు. 45 మంది ఎంపీలు విచారణ కమిషన్ వెయ్యాలంటూ నేరుగా ప్రధానమంత్రికి లేఖ రాశారు. అమ్మగారు లక్ష్య పెట్టలేదు.

అప్పుడే (1969లో) రాష్ట్రపతి ఎన్నిక వివాదం పర్యవసానంగా కాంగ్రెసు పార్టీ నిలువునా చీలింది. ప్రభుత్వ మనుగడ కోసం ప్రతిపక్షాల సహాయ సహకారాల మీద ఆధారపడవలసిన అగత్యం వచ్చింది. ఇందిరవర్గం మద్దతుతో రాష్ట్రపతిగా ఎన్నికైన వివి గిరి నేతాజీ అభిమానుల మొరను సానుభూతితో ఆలకించి, సానుకూల చర్యకు సిఫారసు చేస్తూ ఎంపీల వినతిపత్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించాడు. ఉద్విగ్నులైన ఎంపీలను అనునయించి, నచ్చచెప్పమని హోం మంత్రి వైబి చవాన్‌ను ప్రధాని ఇందిర పురమాయించింది. అది అతడి వల్ల కాలేదు. నేతాజీకి ఏమయ్యిందో తెలుసుకోవాలని కోట్లాది ప్రజలు తహతహలాడుతున్న సమయాన ప్రభుత్వం విచారణకు అడ్డుపడుతున్నదన్న అభిప్రాయం కలగనివ్వటం మంచిది కాదని కేంద్ర కేబినెట్ సమావేశంలో ఎనిమిది మంది సీనియర్ మంత్రులు గట్టిగా చెప్పారు. విధిలేని పరిస్థితుల్లో కేంద్రం దిగివచ్చి 1970 జూలై 11న ఏకసభ్య కమిషన్ను వేస్తున్నట్టు ప్రకటించింది.

నెహ్రూ గారి 1956 కమిటీలో అసలువాడు కాక ఇద్దరైనా ఇతరులు ఉన్నారు. తండ్రే నయం అనిపించటం ద్వారా తండ్రికి మంచిపేరు తేవాలని కంకణం కట్టుకున్న ఇందిరా ప్రియదర్శిని అలాంటి జంజాటం పెట్టుకోకుండా ఒకే ఒక్కడితో కమిషన్ను సరిపెట్టింది. కీలక నియామకానికి 'అనర్హుడు కావటమే అర్హత' అని నెహ్రూజీ పెట్టిన వరవడిని సుపుత్రిక చక్కగా కొనసాగించటమేకాక ఇంకా ముందుకు తీసుకుపోయింది. తండ్రి వేసిన కమిటీ చైర్మన్ షానవాజ్‌కు కనీసం నేతాజీ సహచరుడన్న పేరైనా ఉంది. నెహ్రూ పుత్రిక జాగ్రత్తగా గాలించి ఏరికోరి కమిషన్ అధిపతిగా ఎంపిక చేసిన జస్టిస్ జీడీ ఖోస్లాకు అసలు నేతాజీ పేరు వింటేనే కంపరం. కేంబ్రిడ్జ్‌లో సుభాస్ చంద్రబోస్ సహాధ్యాయిగా ఉన్నకాలం నుంచే అతడికి బోస్ అంటే కోపం. ఎందుకంటే ఐసిఎస్ కొలువులో చేరి తాను బ్రిటిషువారి సేవ చేయనున్నట్టు తోటి విద్యార్థుల ముందు అతగాడు గొప్పగా చెపితే దేశం కోసం ఆ కొలువును ఎడమ కాలితో తన్నేసిన సుభాస్ అసహ్యంగా ఒక చూపు చూసి నలుగురిలో అవమానించాడట. నేతాజీ అంటే పడకపోవటానికి తోడు నెహ్రూకు స్నేహితుడు, ఇష్టుడు కావటం ఖోస్లాకు అదనపు అర్హత. దానిని మించిన అసలుసిసలు క్వాలిఫికేషన్ ఏమిటంటే ఆయన ఇందిరాగాంధీ అనుగ్రహం కోసం అంగలార్చే వీర విధేయుడు.

నేతాజీ మిస్టరీని ఛేదించటానికి వేసిన రెండో ఎంక్వైరీ దేశమంతటా తీవ్ర ఆసక్తిని, ఆశాభావాన్ని రేకెత్తించింది. మొదటి కమిటీలా కాకుండా ఈ సారి గజ్జె కట్టింది జుడిషియల్ కమిషను. పంజాబ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన పెద్ద జడ్జి చేస్తున్న విచారణ కాబట్టి ప్రభుత్వ ఒత్తిళ్లకు , మొగమాటాలకు లోనవకుండా స్వతంత్రంగా వ్యవహరించి, ప్రభుత్వం దాచిపుచ్చిన రహస్య పత్రాలను బయట పెట్టించి నేతాజీకి సంబంధించిన అసలు నిజాన్ని వెలికి తీస్తారని జనం ఆశపెట్టుకున్నారు.

## ఇందిరమ్మ

జాతీయ ప్రాధాన్యం ఉన్న పెను వివాదాన్ని విచారించే మాన్య న్యాయమూర్తికి ముఖ్యంగా ఉండవలసినవి నిగ్రహం, సంయమనం, హుందాతనం. జస్టిస్ గోపాల్ దాస్ ఖోస్లాలో లేనివి సరిగ్గా ఆ మూడు లక్షణాలే. 1964లో పంజాబ్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన సందర్భంలో తనకు ఏదో మర్యాదలోపం చేశారన్న కచ్చతో అప్పటి అడ్వకేట్ జనరల్ ఎస్ఎం సిక్రీనీ, ఆయన భార్యనూ ఒక పత్రికకు రాసిన వ్యాసంలో అవమానకరంగా చిత్రించిన ఘనుడాయన. దానిపై సిక్రీ క్రిమినల్ కేసు పెట్టాడు. అరెస్టును తప్పించుకోవటానికి ఖోస్లా లండన్ పారిపోయాడు. తరువాత చెంపలేసుకుని సిక్రీ దంపతులకు బహిరంగ క్షమాపణ చెప్పుకున్నాడు.

అవసరమైతే ప్రభుత్వాన్ని సైతం వేలెత్తి చూపవలసిన తీర్పరి బాధ్యతను తలకెత్తుకున్నాక ప్రభుత్వాధినేతకు బాకా ఊదే చిల్లర పనికి వివేకం, విజ్ఞత ఉన్న ఏ న్యాయమూర్తీ కక్కుర్తిపడడు. కమిషను చైర్మను అయ్యాక జస్టిస్ ఖోస్లా ఇందిరాగాంధీ జీవిత చరిత్రను రాసే కాంట్రాక్టుకు ఒప్పుకున్నాడు. దానికి మంచి రాయల్టీని మాట్లాడుకున్నాడు. అంతేకాదు జుడిషియల్ కమిషను పని ముగించటానికి ముందే ఆ పవిత్ర గ్రంథాన్ని పబ్లిష్ చేశాడు. కమిషన్ పనిమీద తైవాన్ వెళ్లినప్పుడు ఖరీదైన కానుకను షాపింగు చేసి,

వెనక్కి రాగానే ఇందిరమ్మ గారి దర్శనం చేసుకుని దానిని సమర్పించి తరించిన ఆదర్శ పురుషుడాయన. ఇంకా సిగ్గుచేటు నిర్వాకం ఏమిటంటే – జుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక పార్లమెంటులో ప్రవేశ పెట్టటానికి ముందే ఖోస్లా అందులోని అంశాలను యథాతథంగా పొందుపరచి తన సొంతలాభం కోసం“Last Days of Netaji” అనే గ్రంథాన్ని మార్కెట్లోకి వదిలాడు. అది నీతి బాహ్యతకు పరాకాష్ఠ.

అసలు ఖోస్లా కమిషన్ పుట్టుకకు కారణమే నేతాజీ మిస్టరీకి సంబంధించి కొందరు ఎంపీల ద్వారా తైపే నించి అందిన కొత్త సమాచారం రేకెత్తించిన సంచలనం. డాక్టర్ సత్యనారాయణ సిన్హా అనే ఎంపీ 1964లో తైపే వెళ్లి అక్కడివారిని విచారిస్తే 1945 ఆగస్టు 18 న అసలు విమాన ప్రమాదమే ఏదీ జరగలేదని చెప్పారు. ఆ తేదీకి ముందు 1944 అక్టోబరులో జరిగిన విమాన ప్రమాదానికి సంబంధించిన ఫోటోలనే జపాన్‌వారు అందించగా

# కీలుబొమ్మ

షానవాజ్ నమ్మేసి అవే నేతాజీ ప్రమాదానికి రుజువులుగా తన రిపోర్టులో చూపెట్టాడని సత్య నారాయణ సిన్హా ఆరోపణ. ఈ సంగతి పార్లమెంటులో ప్రస్తావించటమేగాక 1966లో తాను రాసిన Netaji Mystery అనే గ్రంథంలో సిన్హా వివరంగా చెప్పాడు. అది అప్పట్లో పెద్ద సంచలన మయింది. నేతాజీ సైబీరియాలో రష్యన్ చెరలో ఉన్నాడని, ప్రధాని ఇందిరాగాంధీ తలచుకుంటే అది నిజమో కాదో తేల్చిగ్గా వెరిఫై చేయించగలదని సత్యనారాయణ సిన్హా వాదం.

సిన్హా గ్రంథం వెలువడిన 1966 సంవత్సరంలో రిపబ్లిక్ ఆఫ్ చైనా (ఫార్మోసా) ఆహ్వానం మీద కొంతమంది మన ఎంపీలు సుహృద్భావ పర్యటన చేశారు. తైపేలో ఆ ప్రతినిధివర్గాన్ని రిసీవ్ చేసుకుని వారి వెంబడే ఉన్న డాక్టర్ లిన్ అనే ప్రభుత్వ అధికారిని నేతాజీ విమాన ప్రమాదం గురించి ఎంపీలు అడిగారు. తమ విదేశాంగ శాఖ ఉపమంత్రి ఆదేశం మీద అంతకుముందు తానే దాని గురించి దర్యాప్తు జరిపానని, 1945 ఆగస్టు 18 న ఎలాంటి విమాన ప్రమాదం జరగలేదని ఆ అధికారి చెప్పాడు. ఆ కాలాన తైపే మేయరుగా పనిచేసిన వ్యక్తి కూడా ఆ తేదీన ప్రమాదం అబద్ధం అని ధ్రువీకరించినట్టు అతడు తెలిపాడు. అప్పటి ఎంపీల డెలిగేషనులో ఉన్న సీనియర్ పార్లమెంటేరియన్ ములక గోవిందరెడ్డి ఈ సంగతి ఖోస్లా కమిషను ముందు ఇచ్చిన సాక్ష్యంలో వెల్లడించాడు.

“విదేశాంగ ఉపమంత్రి అన్నారే– ఆయనను మీరు కలిశారా?” అని జస్టిస్ ఖోస్లా ప్రశ్న.

“ఔను. ఒక డిన్నర్ పార్టీలో మేము అతడి గెస్టులము. ఆ సందర్భంలో నేతాజీ విమాన ప్రమాదం గురించి అడిగాం. లిన్ చెప్పినదాన్ని మంత్రి ధ్రువీకరించాడు. ఆ విషయమై దర్యాప్తుకు భారత ప్రభుత్వం ఒక కమిషన్‌ను గాని, అధికారిని కాని పంపిస్తే ఫార్మోసా గవర్నమెంటు తప్పక సహకరించ గలదని అతడు హామీ ఇచ్చాడు” అని గోవింద రెడ్డి జవాబు.

“మా డెలిగేషనులోని ఎంపీలందరం తైవాన్ ప్రధాని చాంగ్ కై షేక్‌ను కూడా కలిశాం. భారత ప్రభుత్వం విమాన ప్రమాదం గురించి ఏదైనా విచారణ జరపదలచుకుంటే తాము అవసరమైన సహాయం చేయగలమని ప్రధాని మాట ఇచ్చాడు.”



ఎం.వి.ఆర్. శాస్త్రి

అని ఇంకో ఎంపీ ప్రకాశ వీరశాస్త్రి ఖోస్లా కమిషను ముందు సాక్ష్యమిచ్చాడు.

తిరిగివచ్చాక ప్రకాశ వీరశాస్త్రి, ఇంకో తొమ్మిది మంది ఎంపీలు 1967జులైలో లోక్‌సభలో దీనిగురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తైవాన్ ప్రభుత్వం నుంచి అటువంటి వర్తమానం ఏదీ అందలేదని, కొత్తగా ఒక దర్యాప్తు సంఘాన్ని తైవాన్ పంపించే ఆలోచన లేదని ప్రభుత్వం బదులిచ్చింది. మనం ఏదైనా విచారణ జరిపిస్తాం సహాయం చేయండి అని కోరితే తైవాన్ చేస్తుంది కాని– రండి బాబూ మా సహాయం అందుకోండి అని తైవాన్ ఎందుకు వర్తమానం పంపుతుంది? విచారణ అవసరం మనదా వారిదా? ఆ సంగతి అందరూ అడగటం మొదలెట్టాక రాజకీయంగా ఒత్తిడి పెరిగి ఖోస్లా కమిషన్ ఏర్పాటుకు దారి తీసింది.

ఫార్మోసాతో మనకు దౌత్య సంబంధాలు లేవన్న వంకతో నెహ్రూ ప్రభుత్వం 1956 లో వేసిన మొదటి కమిటీని ప్రమాద స్థలం దగ్గరికి పోనివ్వలేదు. మీరు వెళ్లినా అక్కడి ప్రభుత్వం సహకరించకపోవచ్చు కాబట్టి పోనే వద్దు అంటూ న్యూఢిల్లీ అప్పుడు అడ్డం పడింది. ప్రజలు, పార్లమెంటు ఒత్తిడి చేసిన మీదట తప్పనిసరై కొత్తగా జుడిషియల్ కమిషనును నియమించిన తరవాతైనా విచారణ సంఘాన్ని ప్రమాదస్థలం చూడనివ్వాలన్న వివేకం కేంద్ర ప్రభుత్వం కనపరచ లేదు. దౌత్య సంబంధాలు లేవు కనక అక్కడికి వెళ్ళటం కుదరదు అని 1956లో తండ్రి పాడిన పాతపాటనే 1970ల్లో కుమార్తె కూడా జంకు లేకుండా వినిపించింది. తమను ప్రమాద స్థలానికి వెళ్లనివ్వండి అని షానవాజ్ ప్రభుత్వాన్ని అడగనైనా అడిగాడు. హైకోర్టు ప్రధానన్యాయమూర్తి పదవి వెలగబెట్టి, అప్పటికి రికార్డు స్థాయిలో డజనుకు పైగా ఎంక్వైరీ కమిషన్లను కడతేర్చిన విశేష అనుభవశాలి ఖోస్లా గారికి ఘటన గురించి విచారించాలంటే ఘటనా స్థలానికి వెళ్లి చూడటం అవసరమన్న ఆలోచన పని మొదలెట్టిన రెండేళ్ల వరకూ రాలేదు. సాక్ష్యమిచ్చిన మాజీ ఎంపీలు గోల పెట్టిన తరువాత తప్పనిసరై– వెళ్ళమంటారా అని ఏలినవారిని ఖోస్లా అడిగాడు. దౌత్య సంబంధాలు లేని కారణంగా మీరు తైవాన్ వెళ్లేందుకు వీలులేదు అని 1972 మే 10న ప్రభుత్వం బదులిచ్చింది. న్యాయమూర్తిగారు చిత్తం అన్నారు.







నేతాజీ మిస్టరీకి సంబంధించి ప్రధానమైన ఆరోపణ ఏమిటంటే 1945 ఆగస్టు 18న తైపే (అప్పట్లో దాని జపనీస్ పేరు తైహొకు)లో అసలు విమానప్రమాదమే ఏదీ జరగలేదని! 1944 అక్టోబరులో రన్వేకు దూరాన గుట్టల దగ్గర కూలిన విమానం ఫోటోలను 1945 ఆగస్టులో రన్వే దాపున జరిగినట్టుగా చెప్పబడిన ప్రమాదానికి రుజువులుగా బనాయించారని! అంతకు ముందు సత్యనారాయణ సిన్హా లాగే గుహ, ముఖర్జీలు కూడా డిటెక్టివ్ వర్కు చేశారు. పాత విమానాశ్రయ సమీపాన ప్రమాద స్థలానికి జస్టిస్ ఖోస్లాను వారు బలవంతపెట్టి లాక్కుపోయారు.

కమిషను ఊరకున్నా ప్రతిపక్షం ఊరుకోలేదు. దౌత్య సంబంధాలు లేని ఎన్ని దేశాలకు మన అధికారులు రాకపోకలు జరపటం లేదు? దౌత్య సంబంధాలు లేకపోయినా ఎంపీల ప్రతినిధి వర్గాలు తైవాన్‌లో పర్యటించలేదా? మొదటి నుంచీ భారతదేశం పట్ల సుహృద్భావం ఉన్న చాంగ్ కై షేక్ స్వయంగా సహాయాన్ని వాగ్దానం చేశాక దానిని స్వీకరించటానికి మీకు ఏమిటి ఇబ్బంది? దౌత్య సంబంధాలు లేకున్నా తైవాన్‌తో ఇంటెలిజెన్సు వగైరాలలో మీకు లోపాయకారీ బంధాలు లేవా? వాటిని బయటపెట్టమంటారా – అంటూ ప్రతిపక్ష నాయకుడు అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో 26 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానమంత్రికి ఘాటైన లేఖ రాసి, పార్లమెంటులో నిలదీసిన మీదట ప్రభుత్వం దారికొచ్చి తైవాన్ వెళ్లేందుకు కమిషనుకు అనుమతి ఇచ్చింది. ఆ తరవాతైనా విచారణ సవ్యంగా జరిగిందా?

తనకు అప్పగించిన విచారణను తానే ధ్వంసం చెయ్యాలని ముందుగా నే నిర్ణయానికి వచ్చిన జస్టిస్ ఖోస్లా 1973 జూలై 11న తైపేలో అడుగు పెట్టాడు. వెళ్లీ వెళ్లగానే ఎంపిక చేసిన కొద్దిమంది పత్రికా విలేకరులను తాను బస చేసిన హోటల్‌కు పిలిపించాడు. కమిషన్ ముందు సాక్ష్యమిచ్చిన జపాన్ వారందరూ విమానప్రమాదంలో బోస్ మరణాన్ని ధృవీకరించారని వారి చెవిన వేశాడు. జపాన్‌తో బంధాలు, మొగమాటాలు అనేకం ఉన్న తైవాన్ ప్రభుత్వం పత్రికల్లో ఆ వార్త చూశాక జపాన్ వారికి వ్యతిరేకమైన వైఖరి తీసుకోవటానికి జంకుతుందని బహుశా అతడి వంకర తెలివి! జపాన్ సాక్షులు ఏమి చెపితేనేమి– కమిషన్ నుంచి ఎవరైనా అడిగితే నిజ నిర్ధారణకు సహాయపడటానికి తైవాన్ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండదు. కాని అడగటానికి కమిషన్ న్యాయమూర్తే సిద్ధంగా లేడు. ఖోస్లా కంటే ముందే తైపే వెళ్లి పరిశీలన చేసి, స్థానిక అధికారు లతో మాట్లాడి రంగం సిద్ధం చేసిన సమర్‌గుహ వంటివారు కమిషన్ సెక్రెటరీని నిగ్గదీస్తే తెలిసింది ఏమిటంటే రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రభుత్వాన్ని కాని, మరి ఏ ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర ఏజెన్సీని కాని కాంటాక్ట్ చేయరాదు అని బయలుదేరే ముందే కమిషనును విదేశాంగ శాఖ కట్టడి చేసిందట. 'ఈ సంగతి మాకు దిల్లీలోనే ఎందుకు చెప్పలేదు? ఇక్కడికి అసలు మీరు ఎందుకొచ్చారు?" అని సమర్ గుహ ఖోస్లాను మొహం మీదే దులిపేశాడు. "తైవాన్ ప్రభుత్వానికి ఒక్క లేఖ రాయండి. తైపే మేయరు చేసిన దర్యాప్తు నివేదిక, విమాన ప్రమాదం మీద ప్రభుత్వ ఎంక్వైరీ రిపోర్టులు, చాంగ్ కై షేక్‌కు నెహ్రూ రాసిన రహస్య లేఖ లాంటి ముఖ్యమైన పత్రాలు వారి ఆర్కైవ్స్‌లో ఉన్నాయి. మీరు అడిగితే చాలు వాటిని ఇవ్వటానికి వారు సిద్ధంగా ఉన్నారు" అని నేషనల్ కమిటీ ముఖ్యులు గుహ, ముఖర్జీ ఎంత మొత్తుకున్నా జస్టిస్ ఖోస్లా నుంచి స్పందన లేదు. విచారణ చేయటానికి వచ్చిన వాడు ఎక్కువ సమయం హోటల్ రూములో కులాసాగా గడిపితే గుహ, ముఖర్జీలే విమానాశ్రయానికీ, ఆస్పత్రికీ, మునిసిపల్ ఆఫీసులకూ, దహనవాటికకూ వెళ్లి సొంత ఇన్వెస్టిగేషన్లు చేసి వెనుకటి సాక్ష్యాలలో వైరుధ్యాలను కనిపెట్టే ప్రయత్నం చేశారు. ఆఖరికి వారు తన ముందు పెట్టిన విషయాలను కీగంట పరిశీలించ టానికి కూడా ఖోస్లాకు ప్రాణం ఒప్పలేదు. ఏమి చూస్తే, ఏమి చేస్తే భారత ప్రభుత్వ ప్రకటిత వైఖరికి ఇబ్బంది వస్తుందో, దాని వల్ల ప్రధాన మంత్రికి తన మీద ఎక్కడ దయ తప్పుతుందో అనే ఎంత సేపూ ఆ (అ)న్యాయమూర్తి ఆరాటం. అమ్మగారి మెహర్బానీ కోసం గిప్టుల షాపింగు మీద చూపించిన శ్రద్ధలో నూరో వంతయినా అసలు పని మీద పెట్టి ఉంటే రకరకాల అనుమానాలకు, ఆరోపణలకు, ఊహా గానాలకు, వదంతులకు జుడిషియల్ విచారణ ద్వారా తైపేలోనే తెరపడి ఉండేది. నిజానిజాలు ఏమిటో లోకానికి తెలిసేది.

నేతాజీ మిస్టరీకి సంబంధించి ప్రధానమైన ఆరోపణ ఏమిటంటే 1945 ఆగస్టు 18న తైపే (అప్పట్లో దాని జపనీస్ పేరు తైహొకు)లో అసలు విమానప్రమాదమే ఏదీ జరగలేదని! 1944 అక్టోబరులో రన్వేకు దూరాన గుట్టల దగ్గర కూలిన విమానం ఫోటోలను 1945 ఆగస్టులో రన్వే దాపున జరిగినట్టుగా చెప్పబడిన ప్రమాదానికి రుజువులుగా బనాయించారని! అంతకు ముందు సత్యనారాయణ సిన్హా లాగే గుహ, ముఖర్జీలు కూడా డిటెక్టివ్ వర్కు చేశారు. పాత విమానాశ్రయ సమీపాన ప్రమాద స్థలానికి జస్టిస్ ఖోస్లాను వారు బలవంతపెట్టి లాక్కుపోయారు. ఇక్కడ పరిసరాల వాస్తవ స్థితికీ, జపాన్ వారు చూపించిన మూడు ఫోటోలలో కనపడే దానికీ పొంతన లేదు. మీరే చూడండి. అసలు ఆ మూడూ వేరువేరు ప్రమాదాలకు సంబంధించిన బొమ్మలు – అని వారు చూపించారు. కాని ఖోస్లా ఎదురుగా కనపడేదానిని కాకుండా ఆకాశంలోకి చూస్తూ కాసేపు నిలబడ్డాడు. తరవాత 'ఈ ఫోటోలతో నాకేమిటి సంబంధం' అంటూ విసవిసా వెళ్లి కారెక్కాడు. ఆసుపత్రికీ, దహనవాటికకీ వెళ్లినప్పుడూ అంతే. ఎవరిని కదిపితే వినకూడనిది ఏమి వినవలసి వస్తుందో అన్నట్టు, నిజం చూడనని ఒట్టేసుకున్నట్టు ఖోస్లా సాక్ష్యాల సేకరణ చేశాడు. నేతాజీ చికిత్స వివరాలు, మరణ సమయం, డెత్ సర్టిఫికేట్ జారీకి సంబంధించి డాక్టర్ల, సాక్షుల వాంగ్మూలాలలో వైరుధ్యాల మీదికి అతడి కన్ను పొమ్మన్నా పోలేదు.



వెనక్కి వెళ్లాక ఖోస్లా విచిత్ర నిర్వాకం మీద సమర్ గుహ పార్లమెంటులో రచ్చరచ్చ చేశాడు. ప్రభుత్వమే కావాలని విచారణకు తూట్లు పొడిచింది. తైవాన్ అధికారులను కాంటాక్ట్ చెయ్యరాదని కమిషన్‌కు మీరు ఇచ్చిన ఆదేశాన్ని బయట పెట్టండి అని వాజపేయి, మధులిమాయే విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్‌ను గట్టిగా తగులుకున్నారు. బయట పెట్టటం కుదరదు అన్నాడే తప్ప అలాంటి ఆదేశమేదీ తాము ఇవ్వలేదని మంత్రి ఖండించలేదు.

రాజకీయ పాలకులు తనమీద పెట్టుకున్న నమ్మకానికి పూర్తి న్యాయం చేస్తూ, జస్టిస్ ఖోస్లా పని మొదలెట్టిన నాలుగేళ్లకు 1974 జూన్ 30న తన నివేదికను ప్రభుత్వానికి ఇచ్చాడు. సమర్ గుహ లోక్‌సభలో దానిని చించి పోగులు పెడితేనేమి? ప్రతిపక్షం ఎన్ని అభ్యంతరాలు తెలిపితేనేమి? తనకున్న బండ మెజారిటీ సాయంతో ఇందిరమ్మ ప్రభుత్వం దానికి పార్లమెంటు ఆమోద ముద్ర పొందింది.

ఖోస్లా లీలల కథ అక్కడితో అయిపోలేదు. తన అడ్డదిడ్డపు రిపోర్టులో నెహ్రూకు, ఇందిరకూ పనికిమాలిన సర్టిఫికెట్లు ఎడా పెడా ఇవ్వటంతో ఖోస్లా ఆగలేదు. నేతాజీ చుట్టూ అలముకొన్న అనవసరపు మిస్టరీని పటాపంచలు చేయవలసిన వాడు ఆ పనిని మానేసి నేతాజీ మీద దుర్భాష లాడాడు. నేతాజీ



ఖోస్లా నెహ్రూ

జపాన్ చేతిలో కీలుబొమ్మ!ఎప్పుడు ఎలా కావాలంటే అలా వాడుకుని అవతల పారేసే విధంగానే నేతాజీని వారు వాడుకున్నారు! ఇండియాలోకి దండయాత్రకు ఐఎన్ఎ అగ్రభాగాన ఉండాలని నేతాజీ చేసింది అత్యుత్సాహంతో కూడిన అవాస్తవిక ఆలోచన! జపాన్ సహాయంతో బోస్ ఇండియాలోకి ప్రవేశించటమంటే ఇండియా జపాన్‌కు వలస రాజ్యం కావటమే! నేతాజీ కాంపెయిన్ పూర్తిగా ఫెయిల్యూర్! ఇవి ఖోస్లా కలం నుంచి జాలువారిన కొన్ని ఆణిముత్యాలు. అసందర్భ ప్రేలాపనలు, అప్రస్తుత వ్యాఖ్యలతో నిండిన కమిషన్ రిపోర్టులో రాసిన ఇలాంటి రాతలనే దానికంటే ముందు తాను వెలువరించిన Last Days of Netaji గ్రంథంలోనూ కూశాడు.

దాని మీద ఒళ్లుమండి నేతాజీ అన్న కొడుకు ద్విజేంద్రనాథ్ బోస్ క్రిమినల్ కేసు పెట్టాడు. అరెస్టును తప్పించుకోవటానికి ఖోస్లా నానా తంటాలు పడ్డాడు. అన్ని ఎత్తులూ విఫలమయ్యాయి. పంజాబ్ హైకోర్టులో చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన వాడు 1978 ఏప్రిల్1న మెట్రోపాలిటన్ ఎదుట చేతులు కట్టుకుని నిలబడి“ద్విజేంద్రనాథ్‌కూ, బోస్ కుటుంబానికీ బేషరతుగా క్షమాపణ చెబుతున్నాను. నేతాజీ మాతృభూమికి విమోచన కలిగించిన మహనీయుడు. మహాత్మాగాంధీ అన్నట్టు నేతాజీ దేశభక్తులలో కెల్లా దేశభక్తుడు. ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, ఇతర రాష్ట్ర రాజధానులన్నిటి నుంచీ వెలువడే అన్ని పత్రికలలో నా క్షమాపణను ఎడ్వర్టయిజ్మెంటుగా వేయిస్తాను. అభ్యంతరకరమైన నా గ్రంథం కాపీలను వెంటనే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తాను. ఇంతకుముందు దాని కాపీలు అమ్మిన బుక్ స్టోర్ల ముందు నా క్షమాపణను ప్రముఖంగా ప్రదర్శించేట్టు చేస్తాను”అని లెంపలేసుకుని ముక్కు నేలకు రాశాడు!

మిగతా వచ్చేవారం

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అనేకమంది స్త్రీ, పురుషులు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తమ అకుంఠిత దేశభక్తిని ప్రదర్శించి ఘనకీర్తి పొందారు. గాంధీజీ నాయకత్వంలో సత్యం, అహింసలను ఆయుధాలుగా చేసుకొని, భారతీయులు ప్రపంచంలోని బలహీనమైన జాతులపై దౌర్జన్యపాలన సాగిస్తున్న ఆంగ్లేయులను ఎదుర్కోవడం ప్రపంచ చరిత్రలోనే వినూత్న పోరాట ప్రక్రియ. దేశమంతటా వివిధ దశలలో, వివిధ ప్రాంతాలలో జరిగిన ఈ స్వాతంత్ర్యోద్యమ సమరంలో అనేకమంది చరిత్రకు అందినా, మరికొంతమంది త్యాగనిరతి చరిత్రకు అందకుండా చీకటిలోనే ఉండిపోయింది. బహుశా వారి పేర్లు జ్యుడీషియల్ రికార్డులలో గాని, పోలీసు రికార్డులలో గాని లేకపోవటమే కారణం అయి ఉండవచ్చు. బహుశా ఆ విధంగా కూడా ఎవరు స్వాతంత్ర్య సమరయోధులో ఆంగ్లేయ ప్రభుత్వమే నిర్ణయించినట్లయింది. అలా ప్రభుత్వ రికార్డులలో లేని కొందరి వీరోచిత పోరాటం పత్రికలలో మాత్రమే మిగిలిపోయింది. ఆంధ్ర రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలో చరిత్రకందని విస్మృత వీరాంగనలు పులుగుర్త కనకమ్మ, తాడేపల్లి సత్యవతీ జయదేవి.**

## శాసనోల్లంఘన ఉద్యమంలో..

# చరిత్రకందని నారీమణులు

ఫిబ్రవరి 15, 1930న కాంగ్రెసు కార్యవర్గం సబర్మతినందు సమావేశాన్ని నిర్వహించింది. గాంధీజీ తన ఇష్టమొచ్చిన తేదీన “శాసనోల్లంఘన ఉద్యమాన్ని” ప్రారంభించవచ్చునని సమావేశంలో ఆయనకు అధికారమిచ్చారు. గాంధీజీ మార్చి 12వ తేదీన ఉప్పు శాసనాన్ని ఉల్లంఘించటానికి దండికి తన 78 మంది సహచరులతో పాదయాత్ర ప్రారంభించారు. మార్చి 29వ తేదీన గుంటూరులో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు సంఘ సమావేశంలో ఆరు జిల్లాలలో సత్యాగ్రహం జరుపవలసిన కేంద్రాలను నిర్ణయించారు. ఏప్రిల్ 6వ తేదీ నుండి 13వ తేదీలోపు అనుకూలమైన రోజున శాసనోల్లంఘన చేయమని జిల్లా సంఘాలను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సమీపంనందలి మట్లపాలెం గ్రామాన్ని ఉప్పు శాసనాన్ని ఉల్లంఘించే కేంద్రంగా నిర్ణయించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఈ ఉద్యమాన్ని నిర్వహించడానికి కొండా వెంకటప్పయ్యను “డిక్టేటర్”గా నియమిస్తూ ఆంధ్ర కాంగ్రెసు అన్ని హక్కులు ఇచ్చింది. అదే విధంగా జిల్లాలకు కూడా డిక్టేటర్‌లను నియమించారు. పశ్చిమగోదావరి జిల్లాకు సర్దార్ దండు నారాయణరాజు డిక్టేటర్‌గా

నియమించారు. ఆయన నాయకత్వంలో మార్చి 31వ తేదీన ఏలూరు జాతీయ విద్యాలయం నుండి సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరిన శాంతి సత్యాగ్రహదళం, ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం మట్లపాలెం చేరి, 11వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వశిష్ఠ గోదావరి నుండి ఉప్పు నీటిని తెచ్చి మండిగలలో పోసి మరగబెట్టి ఉప్పు శాసనాన్ని ఉల్లంఘించారు.

ఈ సందర్భంగా నర్సాపురం తాలూకాలో శాసనోల్లంఘన ఉద్యమంలో ప్రధాన భూమిక నిర్వహించిన స్త్రీ రత్నం పులగుర్త కనకమ్మ. ఈమె నర్సాపురం లో సంపన్న సాంప్రదాయ కుటుంబంలో జన్మించారు. గాంధీజీ స్వాతంత్ర్యోద్యమ సమర శంఖారావంతో సాంప్రదాయ వరదాలను ఛేదించుకొని ఉద్యమంలో ప్రవేశించారు. నర్సాపురం తాలుకాలో జరిగిన వివిధ సభలలో ఈమె చేసిన స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలు వందలాదిమంది స్త్రీలు ఉద్యమంలో చేరటానికి కారణమయ్యాయి. మట్లపాలెంలో తయారుచేసిన 'స్వరాజ్యలవణా'న్ని తీసుకొని, ఆత్మకూరి గోవిందాచార్యులు నాయకత్వంలో ఒకదళం ఏప్రిల్ 15వ తేదీన నర్సాపురం వచ్చి ఒక బహిరంగ సభను నిర్వహించారు. తాము తయారుచేసిన స్వరాజ్య లవణాన్ని చిన్న చిన్న పొట్లాలుగా కట్టి బహిరంగ వేలం వేశారు. సుమారు 2000 మంది హాజరైన ఆ సమావేశానికి పులగుర్త కనకమ్మ అధ్యక్షత వహించి, తన గంభీర ఉపన్యాసంలో స్వరాజ్య లవణాన్ని కొనుగోలు చేసి నర్సాపురం ప్రజలు వీరులు కావాలని పిలుపు నిచ్చారు. వందలాది మహిళలు ఈ ఉద్యమంలో ప్రవేశించి గాంధీజీ ఆశయాలను సఫలం చేయాలని బోధించారు. విదేశీ వస్త్ర దుకాణాల వద్ద, మద్యం దుకాణాల వద్ద మహిళలు పికెటింగు చేయటం వలన మంచి ఫలితాలు ఉంటాయని, ఖద్దరు వస్త్రాలను వీధులలో అమ్మి స్త్రీలు జాతీయ ఉద్యమానికి విజయం చేకూర్చాలని ప్రబోధించారు. స్వరాజ్య లవణం విక్రయించగా మహిళలు రూ.30 రూపాయలకు కొన్నారు.

తర్వాత మట్లపాలెం నుండి శాసనోల్లంఘన శిబిరాన్ని నర్సాపురం తాలూకాలోని తూర్పుతాళ్లుకు మార్చారు. ఏప్రిల్ 27వ తేదీన తాళ్లులో ఏర్పాటు చేసిన వాలంటీర్ల సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్త్రీ వాలంటీర్లతో సహా దాదాపు ఆరువందల మంది హాజరయ్యారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి దాదాపు పదివేల మంది ప్రజలు హాజరయ్యారు. అనేకమంది జిల్లా కాంగ్రెసు నాయకులు, నర్సాపురం నుండి పదిమందికి పైగా న్యాయవాదులు పాల్గొన్నారు. ఆ సభలో ఉపన్యసించిన ఏకైక మహిళ పులగుర్త కనకమ్మ. ఆమె తన ఉపన్యాసంలో ప్రభుత్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. నాయకులు దండు నారాయణరాజు, ఆత్మకూరి గోవిందాచార్యులను అరెస్టు చేసినందుకు ఆమె తన అభ్యంతరాన్ని తెలియజేస్తూ "నిర్బంధించిన ఒక్కొక్క నాయకునికి బదులు వందమంది నాయకుల చొప్పున ఉద్భవించి సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధించి భారతమాతకు అర్పించండి. ప్రజలారా! నిర్భయంగా ఉప్పు శాసనాలను ధిక్కరించండి. మనదేశంలో,



మనభూమిలో, మనశక్తితో ఉప్పు తయారు చేసుకొంటే అడ్డుకొనే హక్కు ఆంగ్ల ప్రభుత్వానికి లేదు" అని రైతులను ప్రోత్సహించారు. ఆ స్ఫూర్తితో దాదాపు 60 మంది రైతులు తమ భూములలో నేటి నుండి ఉప్పు పడించగలమని ప్రమాణం చేశారు. క్రమంగా సముద్రతీర ప్రాంతవాసులు యధావిధిగా తమ భూములలో ఉప్పుసేద్యం ప్రారంభించారు.

మే 4వ తేదీన గాంధీజీని అరెస్టు చేసి ఎర్రవాడ జైలునందు నిర్బంధించారనే వార్త మెరుపు వేగంతో దేశమంతా వ్యాపించింది. నర్సాపురంలో మే 6వ తేదీన ప్రముఖ న్యాయవాది సి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభలో పులగుర్త కనకమ్మ గాంధీజీ అరెస్టును ఖండిస్తూ, ఆంగ్ల ప్రభుత్వ దౌర్జన్య విధానాలను నిశితంగా విమర్శించారు. ఆమె ఉపన్యాసం నర్సాపురం ప్రజలలో చైతన్యాన్ని నింపింది. "గాంధీజీకీ జై" అనే నినాదాలతో సభ ప్రతిధ్వనించింది. తదుపరి నర్సాపురం నందు హర్తాళ్ జరిగింది.

జిల్లా కాంగ్రెస్ నాయకులు మే 11వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఒకేసారిగా ఉప్పు చట్టాలను ధిక్కరిస్తూ ఉప్పు తయారు చేయవలసిందిగా పిలుపు నిచ్చారు. ఆ పిలుపునందుకొనిన పులగుర్త కనకమ్మ నర్సాపురంలోని గడ్డి బజారులో 30 మంది వాలంటీర్లతో వశిష్ఠ గోదావరి నుండి ఉప్పు నీటిని తెచ్చి ఉదయం 8 గంటలకు మండిగలపై ఉంచి నీటిని కాస్తూ ఉప్పు శాసనాలను ఉల్లంఘించారు. మండిగల చుట్టు వాలంటీర్లు కాపలా ఉన్నారు. ఈ వార్త తెలిసిన సబ్ కలెక్టర్ స్వామినాథన్ ఉదయం 9 గంటలకు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, హెడ్‌కానిస్టేబుల్, నలుగురు పోలీసు జవాన్లతో కలిసి సంఘటనా స్థలానికి వచ్చాడు. ఉద్యమకారులు తక్కువమంది ఉండటం వలన వారి ప్రతిఘటనను లెక్క చేయకుండా లాఠీచార్జి జరిపి కుండలను పగులగొట్టి ఉద్యమకారులను హెచ్చరించి, వెళ్లిపోయాడు. ఈ వార్త నిమిషంలో నర్సాపురం అంతా వ్యాపించింది. దాదాపు రెండు వేలమందికి పైగా సంఘటనా స్థలానికి వేగంగా చేరుకున్నారు. కనకమ్మ జరిగిన విషయాలను ప్రజలకు తెలియజేశారు. కనకమ్మ నాయకత్వంలో మళ్లీ ఉప్పు తయారుచేసే కార్యక్రమం ప్రారంభమైంది. మండిగల చుట్టూ కొద్దిదూరం వరకూ గాలి కూడా చొరబడటానికి వీలులేని విధంగా మానవహారంలా ప్రజలు నిలబడ్డారు. ఈ వార్త తెలుసుకున్న స్వామినాథన్ మళ్లీ అదే పోలీసు బలగంతో ఉదయం 11 గంటలకు బయలుదేరి వచ్చాడు. పాత్రలను పగులగొట్టే ఉద్దేశంతో జనంలోనికి చొరబడే ప్రయత్నం చేశాడు. కాని ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా ప్రజలు అడ్డగించారు. ప్రజలు అసహనంతో చూడటంతో పరిస్థితిని గ్రహించిన సబ్ కలెక్టర్ పోలీసులతో సహా వెనుకకు వెళ్లిపోయాడు. ప్రజలు బ్రిటీష్ ప్రభుత్వానికి, స్వామినాథన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొంతమంది అల్లరిమూక రాళ్లు విసిరారు. స్వామినాథన్ భీమవరం నుండి రిజర్వు పోలీసు బలగాలను పంపాలని కబురు చేశాడు. కలెక్టరు కలుగజేసుకుని ప్రజలను రెచ్చగొట్టవద్దని స్వామినాథన్‌కు హితవు చెప్పాడు. కాని సబ్ కలెక్టర్‌ను ప్రజలు రాళ్లతో కొట్టారని, ఆయన పారిపోయాడని జిల్లా అంతా విస్తృతంగా వదంతులు వ్యాపించాయి. మద్రాసు ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌ను ఈ విషయమై వివరణ కోరింది. కలెక్టరు తన వివరణలో పై విషయాన్ని తెలియచేసినప్పటికీ పులగుర్త కనకమ్మ పేరుగాని, సబ్ కలెక్టర్ స్వామినాథన్‌ను ప్రజలు రాళ్లతో కొట్టారని గాని, తెలియచేయకపోవటం గమనార్హం. పైగా సబ్ కలెక్టర్ స్వామినాథన్ విచక్షణా

రహితమైన సాహసం చేశాడని కూడా పేర్కొన్నాడు. తర్వాత పులగుర్త కనకమ్మపై కేసు నమోదు చేయటానికి గాని, కనీసం వివరణ కోరటానికిగాని జిల్లా యంత్రాంగం సాహసించలేక పోయింది. నర్సాపురం తాలూకాలో కనకమ్మకి గల సామాజిక హోదా, ప్రజాబాహుళ్యంలో ఆమెకు ఉన్న కీర్తి ప్రతిష్ఠలు బ్రిటీష్ ప్రభుత్వాన్ని అచేతనం చేశాయి. శాసనోల్లంఘన ఉద్యమంలో నర్సాపురం తాలూకాలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధులలో పేరిచర్ల సుబ్బరాజు తర్వాత పేర్కొనవలసిన నాయకురాలు పులగుర్త కనకమ్మ.

**తాడేపల్లి సత్యవతీజయదేవి**

1929లో గాంధీజీ పశ్చిమ గోదావరి పర్యటనలో స్త్రీలు స్వాతంత్ర్యోద్యమం లోనికి రావలసిన ఆవశ్యకతను గూర్చి చేసిన ఉపన్యాసాలు, మాగంటి అన్నపూర్ణాదేవి, యలమంచిలి సత్యవతీ దేవి వంటి త్యాగశీలురను ఆదర్శంగా తీసుకొని ఉద్యమ స్ఫూర్తి పొందాలని చేసిన బోధనల ఫలితంగా అనేకమంది మహిళలు శాసనోల్లంఘన ఉద్యమంలో ప్రధానపాత్ర నిర్వహించారు. సామాజికంగా, ఆర్థికంగా ఎంతో ఉన్నతస్థాయిలో ఉండి ఎండకన్నెరుగని నారీమణులు సాంప్రదాయ పరదాలను తొలగించి ఉద్యమంలో ప్రవేశించి నాయకత్వం వహించడం ఎంతో ఆసక్తిని కలిగించే విషయం. ఇలాంటి కోవకు చెందిన వనిత తాడేపల్లి సత్యవతీ జయదేవి.

తాడేపల్లి సత్యవతీ జయదేవి ఏలూరు నగరంలో ప్రముఖ వైద్యులు డా॥ తాడేపల్లి అనంతశాస్త్రి ఎంఎల్‌సి సతీమణి. గాంధీజీ 1929 ఏప్రిల్ 23వ తేదీన ఏలూరు పురమందిరంలో రెండువేల మంది మహిళలను ఉద్దేశించి చేసిన ఉపన్యాసంతో ప్రభావితురాలై 100 రూపాయల విలువ కలిగిన తన నగలను ఖద్దరు నిధికి గాంధీజీకి సమర్పించింది. ఆమెను ఆదర్శంగా తీసుకుని అనేకమంది స్త్రీలు ఖద్దరు నిధికి చందాలను అందజేశారు.

గాంధీజీ 1930లో ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమంలో ప్రవేశించి తన ఉపన్యాసాల ద్వారా నిర్మాణ కార్యక్రమాల ద్వారా చురుకైన పాత్రను నిర్వహించారు. మే 3వ తేదీన తాడేపల్లి సత్యవతీ జయదేవి 50 మంది మహిళా వాలంటీర్లను, తన ముగ్గురు కుమారులను వెంటబెట్టుకుని ఖద్దరు వస్త్ర దుకాణాలను పికెటింగ్ చేసేందుకు, మహిళలతో స్వదేశీదీక్ష స్వీకరింపచేసేందుకు సాయంత్రం 4 గంటలకు తన స్వగృహం నుండి బయలుదేరారు. దాదాపు వెయ్యిమంది పురవాసులు, ఇతర గ్రామస్తులు జయజయ ధ్వానాలతో వారి ఇంటికి చేరారు. తాడేపల్లి అనంతశాస్త్రి ప్రజలను ఉద్దేశించి.. "నా భార్య సత్యవతీ జయదేవిని, నా ముగ్గురు కుమారులను దేశసేవ నిమిత్తం ఖద్దరు ప్రచారానికి ఈరోజు నుంచే భారతమాతకు దత్తతు ఇస్తున్నాను" అని గంభీర ఉపన్యాసం ఇచ్చారు. తరువాత సత్యవతీ జయదేవి మాట్లాడుతూ "నా భర్త అనుమతితో నేను, నా ముగ్గురు మగపిల్లలు నేటినుండి ఏలూరు తాలూకా అంతటా ఖద్దరు ప్రచారం సాగిస్తూ, మహిళలు ఖద్దరు ధరించే విధంగా వారిని ఒప్పిస్తాం" అని తెలియచేశారు. గుఱ్ఱపు బండిపై గాంధీ పటాన్ని ఉంచి ఊరేగింపుగా వారి ఇంటినుండి ప్రచారం ప్రారంభించారు. పుర మందిరం చేరేసరికి వేలాదిమంది ప్రజానీకంతో నగర వీధులన్నీ నిండిపోయాయి. డా॥ అనంతశాస్త్రిని, జయదేవీలను కర్పూర దండలతో, పూలహారాలతో ప్రజలు ముంచెత్తారు. వందలాది మంది మహిళలు వీధుల లోనికి వచ్చి "విదేశీ వస్త్రాలను జీవితంలో ఎప్పుడూ ధరించమని, ఖద్దరు వస్త్రాలనే వినియోగిస్తామని" ప్రమాణ పత్రాలను రాసి ఇచ్చారు. నాలుగురోజులు



పాటు జయదేవి నాయకత్వంలో ఏలూరు నందు, తర్వాత తాలూకా అంతటా ఖాదీ ప్రచారం విరివిగా సాగింది. ఏలూరులో ఖాదీ ప్రచారం విస్తృతంగా జరుగుతున్నప్పుడు గాంధీజీని అరెస్టు చేసిన వార్త తెలిసినది. మే 7వ తేదీన ఏలూరులో హర్తాళ్ జరిగింది. 15 వేల మంది ప్రజానీకం ఏలూరు పుర వీధులలో ఊరేగింపు జరిపి హైస్కూల్ ఆవరణలో పెద్దసభను నిర్వహించారు. అనేకమంది నాయకుల ఉపన్యాసాల అనంతరం సత్యవతీజయదేవి మాట్లాడుతూ గాంధీజీ అరెస్ట్ వలన ఉద్యమం తీవ్ర తరమౌతుందని హెచ్చరిస్తూ గాంధీజీ ఆశయాలను అమలుపరచేందుకు ప్రజలంతా ఉద్యమించాలని పేర్కొన్నారు. తర్వాత సభలో స్వరాజ్య లవణం 5 గ్రాముల ప్యాకెట్లు బహిరంగ విక్రయానికి వేలం పెట్టారు. తాడేపల్లి సత్యవతీ జయదేవి ఒక ప్యాకెట్టును 116 రూపాయలకు కొనుగోలు చేసి, స్వరాజ్య లవణ ప్రాముఖ్యతను సభకు తెలియజేశారు. అదే సమావేశంలో స్వదేశీ దీక్షను స్వీకరించిన తన 150 మంది వాలంటీర్లతో విదేశీ వస్త్రాలను గుట్టగా



**డా. గాదం గోపాలస్వామి**

వేసి తగులబెట్టించారు.

జూన్ 1వ తేదీన ఏలూరు టౌన్‌హాలులో గాంధీజీ చిత్రపటాన్ని అధ్యక్ష స్థానంలో ఉంచి గొప్ప బహిరంగసభ నిర్వహించారు. ఆ సభలో సత్యవతీ జయదేవి కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాల గూర్చి, మహిళలు నిర్వహించాల్సిన పాత్ర గూర్చి గంభీర ఉపన్యాసం ఇచ్చారు. సభకు అనేక వందలమంది స్త్రీలు హాజరయ్యారు. ఉపన్యాసానంతరం ఆమె రెండు వెండి కుంకుమ భరిణెలను కాంగ్రెసు సంఘానికి బహుమతిగా ఇచ్చారు. కాంగ్రెస్ సంఘం వాటిని బహిరంగ వేలం వేయగా అందులో ఒకదానిని తిరిగి ఆమే రూ॥60 లకు కొని తన దేశభక్తిని చాటారు. సత్యవతి త్యాగనిరతిని ఆనాటి సభలో అనేకమంది నాయకులు కొనియాడారు. 1933 డిసెంబర్ 27న గాంధీజీ ఏలూరును సందర్శించారు. ఆ సందర్భంలో సత్యవతీ జయదేవి పుర ప్రముఖులతో పాటు వెళ్లి గాంధీజీ రైల్వేస్టేషన్‌లో దిగగానే ఆయనను పూలమాలలతో సత్కరించి, తన మెడలోని రూ.116ల విలువైన బంగారు గొలుసును, రెండు బంగారు కుంకుమ భరిణెలను గాంధీజీకి సమర్పించి ఆయనకు పాదాభివందనం చేశారు. ఆరోజున గాంధీజీ ఏలూరులో పాల్గొన్న అన్ని సభలలో జయదేవి ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించి గాంధీజీ ఆశీస్సులు పొందారు. ★



# ఆదివాసీల సంస్కృతికి అక్షర నారీ శక్తి సంపన్న

'సంచలనం' అంటే ఏమిటి? ఒక్క మాటలో చెప్పటం చాలా కష్టం. కాని ప్రసన్న శ్రీకి మాత్రం సులువు. ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో ఆంగ్లాన్ని బోధించే ప్రసన్న శ్రీ వృత్తినీ ప్రవృత్తినీ సాహసోపేతం చేసుకున్నారు కనుక. ఒక ప్రొఫెసర్‌కి సాహసంతో పనేమిటి అనైతే అడగకండి. ఎప్పుడో చదువుకున్న వాటిని గుర్తు పెట్టుకుని, లేదంటే నోట్సుగా రాసుకుని ఆ అంశాలనే పదే పదే అదేపనిగా తరగతి గదిలో వల్లె వేయరు. రోజువారీ పరిణామాల్ని జోడించి, హేతుబద్ధతను రంగరించి, పాఠాల అంతరార్థాన్ని బోధిస్తారు. పరీక్షల్లో మార్కులు, ఆ తర్వాత ఏదో విధంగా ఉద్యోగాల సాధనే అంతిమం అన్నట్లు ఒత్తిడినంతా కేంద్రీకరించరు. మనసునీ మెదడునీ సమన్వయించేలా, గత ప్రస్తుత భవితవ్యాలను సవ్యరీతిలో విద్యార్థినీ విద్యార్థుల ముందుంచుతారు. అలనాటి పాఠ్యాంశాలే అయినా, వాటిని నవీకరించి ఎప్పటికప్పుడు సరికొత్త సృజన రీతులను జోడించి చాలా చక్కగా బోధిస్తారు. పుస్తకాలనేవి మానసిక శక్తిని పెంచేవే తప్ప, పరీక్షల్లో జ్ఞాపకశక్తిని వెళ్లగక్కే సాధనాలు కాదంటారు. బోధనలో ఏ రోజుకు ఆ రోజునే నవ్యతను ఆవిష్కరించినప్పుడే విశ్వ విద్యాలయం తన పేరును సార్థకం చేసుకుంటుందని గాఢంగా నమ్ముతారామె. అన్నింటినీ ఆచరించి చూపుతారు కాబట్టే తాను సంచలనాల స్త్రీ. వరుసగా రెండేళ్లకూ జాతీయ స్థాయి పురస్కారాన్ని రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతుల మీదుగా ఈ మధ్యనే అందుకున్న నారీ శక్తి!



ఐదుపదుల వయసు దాటిన సత్తుపాటి ప్రసన్న శ్రీ నిత్యమూ ఉత్సాహం తొణికిసలాడేలా భాష, సాహిత్య ప్రక్రియల్లో మునిగి తేలుతుంటారు. విద్యార్థులైనా, తోటి అధ్యాపకులైనా ఏదైన అంశాన్ని ప్రస్తావిస్తే పూర్వాపరాలన్నింటినీ ఉదాహరణలతో విపులీకరిస్తారు. అందునా గిరిజన భాషల గురించి చర్చకు వస్తే–ఇప్పటిదాకా ఎవరికీ తెలియని, ఇంత వరకూ ఏ గ్రంథాల్లోనూ లభించని సమాచారాన్ని వెల్లడించి అందరినీ చకితుల్ని చేస్తుంటారు. కొండదొర, కోయ, సవర, సుగాలి, పదాల్ని, ఆయా ప్రత్యేకతల్ని మనలో కొంతమందైనా తెలుసుకునే ఉంటారు. కానీ అందరికీ తెలియాల్సిన గిరిజన భాషలు, సంస్కృతులు, పద్ధతుల వివరాలను సరళరీతిన విశదీకరించడంలో ఆమె దిట్ట. విశాఖ సరిహద్దు ప్రాంతం ఒడిశాలో మరీ ముఖ్యంగా కోరాపుట్ జిల్లాలో గిరిజన జీవనరీతులన్నీ ఆమెకు కొట్టిన పిండి. భాషా కుటుంబాల తీరుతెన్ను లన్నింటినీ ఆమూలాగ్రం పరిశీలించి లిఖితరూపంలో పొందుపరిచారు. తాను ప్రత్యేకించి చదివిన ఆంగ్లం, మాతృభాష తెలుగు, సమీప ఒడియాలతోపాటు ఛత్తీస్‌గఢ్ ప్రదేశాలవారి ఆచార వ్యవహారాలకు సంబంధించి గట్టిపట్టు సంపాదించారు. ప్రత్యేక లిపి నిర్మాణక్రమంలో తనదైన కీలకపాత్ర వహించారు.

తెలంగాణ, మహారాష్ట్రల్లోని విస్తృతభాష ఆనుపానుల్నీ పరిశీలించి పరిశోధించి ఒకరూపు తెచ్చారు. మధ్యప్రదేశ్ ప్రాంతీయుల భాషానురక్తికీ పరవశించి శాశ్వత భద్రత కార్యక్రమాలు చేపట్టారు. అనేకానేక చోట్ల నూతన సంవిధానాల ఆవిష్కర్తగా విధులు నిర్వర్తించారు. పర్వత, మైదాన ప్రాంతాల్లోని వివిధ భారతీయ గిరిభాషలకు వర్ణమాల తయారీలోనూ ఈమె ముందడుగు. విభిన్న అధ్యయన సంస్థల పనుల్లో తలమానికంగా నిలుస్తున్నారు. హిందీ, బెంగాలీ భాషలన్నా తనకెంతో మక్కువ. ఇవన్నీ సంచలనాలు కావూ?

**సేవా సహాయాల కలనేత**

ప్రసన్నశ్రీ తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో, బదిలీల రీత్యా ఎప్పుడూ చలనాలే. ఏ ప్రదేశానికి వెళ్లినా అక్కడి భాషలను నేర్చుకోవడం ఆమె అలవాటుగా చేసుకున్నారు. ఎంత దూరమైనా వెళ్లడం, ఆ స్థానికుల భాషను ఎంతో ఇష్టంగా అభ్యసిస్తారు. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. ఆదివాసీలకు ఆమె ఆత్మీయురాలు. 'భాషలు దూరాలను కలిపే దారాలంటారు. మనసుల్ని మంచిగా మార్చే సాధనాలని చెబుతారు. అటువంటప్పుడు కొండ, అరణ్య ప్రాంతాల వాసుల భాషలకీ సమప్రాధాన్యం ఇవ్వాలి కదా. వారికంటూ ప్రత్యేక లిపి ఉంటే, అన్ని విధాలా పురోగతి సాధ్యపడుతుంది. అందుకే నా సమయాన్ని, శక్తిని, వికాసాన్ని ఆదివాసీల భాషోన్నతికే వినియోగిస్తున్నా. దేనికైనా గట్టి నమ్మకం ఉండాలి. నా మీద నాకు ప్రగాఢ విశ్వాసముంది. గిరివాసుల అంకితభావం మీద మరింతగా ఉంది. మాటకు, మనసుకు, మంచి పనికి ప్రాణమిచ్చే వారి కోసం ఎంతైనా, ఏమైనా చేస్తాను. ఆ మాండలికాలను నేర్చుకుని, తరగతి గదుల్లోనూ నేర్పిస్తాను. జీవనశైలుల అధ్యయనం పుస్తకాల్లో ఉండదు. వర్సిటీల బోధన గదులకే అది పరిమితం కాకూడదు. ప్రతి అధ్యాపకుడు, అధ్యాపకురాలు తమ ఆలోచన పరిధులను విస్తరించి గ్రామీణ జన జీవితాలతో పూర్తిగా మమేకం కావాలి. అప్పుడే భాష వికసిస్తుంది, సాహిత్యం విస్తరిస్తుంది. అనుభవాలతో వెలువడేదే రచన అవుతుంది కానీ, పదాలను పేర్చడం కాదు' అంటున్నారామె. డజనుకు పైగా భాషల లిపిని పొందుపరచిన సమర్థురాలు. ఆదివాసీల సంస్కృతికి అక్షర రూపాన్నిచ్చి, వారి హృదయాల్లో స్థానం పొందిన, పొందుతున్న భాషావేత్త.

# రూపం.. ప్రసన్న శ్రీ



**జంధ్యాల శరత్‌బాబు**

ఇప్పటికే పాతిక పుస్తకాలు రాశారు. అనేకానేక అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో ప్రసంగాలు చేశారు. రచయిత్రిగా, ప్రసంగకర్తగా ఎంతో వైవిధ్యం కనబరచి దీక్షాదక్షతలు చాటుకున్నారు. నవలల్లో స్త్రీ అనే అంశంమీద విస్తారంగా శోధన జరిపి, ప్రత్యేక గ్రంథాన్ని వెలువరించారు. ఆధునిక సారస్వత ప్రక్రియల్లో వనితల అంతరంగం ఏ విధంగా ఆవిష్కృతమైందో విశదీకరిస్తూ పెద్ద పుస్తకమే తెచ్చారు. వీటితోపాటు మానసిక విశ్లేషణలన్నీ పుస్తకాలుగా ముద్రించి, తనదైన మరో కోణాన్ని చదువరులందరి ముందూ ఉంచారు. మాటల మూటగా పేరొందిన ఈ అధ్యాపకురాలికి మౌనం గురించిన అవగాహనా ఎక్కువ. ఆ తీరులోనూ ఓ సంకలనాన్ని తీసుకొచ్చారు.

**శోధనతోనే సాధన**

సర్దార్‌పటేల్ పేరిట ఉన్న మహా విద్యాలయంలో పరిశోధన చేసినందుకే,భావాల రీత్యా ఇంతటి ఉక్కు వనిత అయ్యారనిపిస్తుంది. దేశీయంగానే కాదు, విదేశీయంగా బ్రిటన్ కవితా రూపాల్నే సమగ్ర అధ్యయనం చేశారు ప్రసన్నశ్రీ. అధ్యాపక, పరిపాలక రంగాల్లో మూడున్నర దశాబ్దాలకు పైగా విశేష అనుభవం. మహిళా కళాశాలలో, ఆంధ్రా వర్సిటీలో తన నిబద్ధత తెలియనివారంటూ ఉండరు.ఆఫ్రో ఏషియాటిక్ స్టడీస్ సంస్థకు విజిటింగ్ సీనియర్ రీసెర్చి ఫెలోగా ఎన్ని సేవలందించారో విదేశీయు లందరికీ విదితమే. ఇక తాను సముపార్జించిన ఇతర పురస్కారాల మాట ఏమిటంటారా? పెద్ద జాబితానే ఉంది మరి. ఏపీ రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళావక్తగా అవార్డు. విశిష్ట వనితగా, సమాజ హితాభిలాషిగా, ఆదర్శ బోధకురాలిగా, గిరిజన అక్షర శిల్పిగా లెక్కకు మిక్కిలి బహూకృతులు ఈమె సొంతమయ్యాయి. విజయవాడ ఉన్నత పాఠశాలలో చదువుతున్నప్పుడే నాయకత్వ ప్రతిభ వెల్లడైంది. వరుసగా ఐదేళ్లు విద్యార్థి సంఘ నాయకుల్లో ఒకరిగా పనిచేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ అగ్రభాగాన నిలిచి ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షురాలయ్యారు. యూనివర్సిటీ స్థాయిలో ఆమె స్వతంత్ర పరిశోధకురాలు.

శోధనలో భాగంగా దాదాపు పాతికేళ్ల వివిధ ప్రాంతాల్లో పర్యటనలు సాగిస్తూనే వచ్చారు. లిపి రూపకల్పనలో విశిష్టపడతిగా ప్రత్యేకత సంతరించు కున్నారు. లక్ష్య సాధనలో చేదు అనుభవాలు ఎదురైనా సహనంతో భరించారు. ప్రతికూల స్థితిగతులు చూసి వెరవలేదు. రెట్టించిన పట్టుదలతో ముందుకు కదిలారు. తాను పర్యటించిన మారుమూల పల్లెల సంఖ్య వందల్లోనే. సమస్యలు తెలుసుకోవటం, వివరాలను నమోదు చేసుకోవడం, స్వరాలను ధ్వనిబద్ధం చేసుకోవడం, ఓర్పునేర్పులతో సమాచార సమీకరణ కొనసాగించడం... వీటన్నింటికీ ఎంత సత్తువ ఉండాలి? ఇంకెంత సహనశీలత కావాలి? అన్నీ ఉన్నాయి కాబట్టే ప్రసన్నశ్రీ నారీశక్తిగా నిలిచారు, గెలిచారు.



**ఒకే ఒక్కరు... దీక్షా దక్షురాలు**

మన దేశంలో, అందులోనూ దక్షిణాది విశ్వవిద్యాలయ స్థాయిల్లో ఇంతగా గిరిజన భాషాసేవ చేసిన, చేస్తున్న మహిళా అధ్యాపకురాలు లేరనే చెప్పాలి. ఎప్పుడో ముప్పయి సంవత్సరాల క్రితం విశాఖ ప్రాంత అరకులోయను తన చిన్నారి పాపతో సందర్శించారీమె. అక్కడి గ్రామీణ వాతావరణ శోభకు పులకించి, పల్లెవాసుల ఆదరాభిమానాలకు చలించి, ఆనాడే అనుకున్నారు– ఈ పర్యటనలకు ముగింపు అనేదే ఉండకూడదని. అప్పటి నుంచి కొనసాగుతూనే వస్తున్న సుదీర్ఘ యాత్రలో మలుపులు లెక్కలేనన్ని. ఆదివాసీల జీవన రీతుల్ని కళ్లద్దాలతో కాదు, కళ్లతో చూశారు. వారి గుండె చప్పుళ్లను చెవులతో కాక మనసుతో విన్నారు.చూసిందీ, విన్నదీ అక్షరీకరించి శాశ్వతత్వం కలిగించేందుకు జీవితాన్నే అంకితం చేస్తున్నారు. ఈ కృషి ఫలితంగానే 2020, 2021 సంవత్సరాలకు శక్తి మహిళగా ఈమెను కేంద్రం ఎంపిక చేసింది. అవార్డు ప్రదానోత్సవ తరుణంలో ఇటీవల ఆ సభా ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకీ సంబంధించి, ఈ మహిళామణి ఒక్కరికే ఇటువంటి మహోన్నత పురస్కృతి. గ్రామీణ, భాషా సాహిత్యాలు, సేవారంగాల పరంగా ఇంత విస్తృతి, విలక్షణతను ఆసియాలో మరెక్కడా ఏ వనితలోనూ చూడలేం. ప్రసన్నశ్రీ ఒక పతాక, ప్రతీక. ఓ చలనం, జ్వలనం. ఇప్పుడు చెప్పండి మీరే సంచలనం అంటే ఏమిటీ? ఎంచుకున్న రంగంలో అంచులు చూడటం. ఇందులో మించిన ఆమె అక్షరాలా నారీశక్తి కాక మరేమిటి?

శోధనలో భాగంగా దాదాపు పాతికేళ్ల వివిధ ప్రాంతాల్లో పర్యటనలు సాగిస్తూనే వచ్చారు. లిపి రూపకల్పనలో విశిష్టపడతిగా ప్రత్యేకత సంతరించు కున్నారు. లక్ష్య సాధనలో చేదు అనుభవాలు ఎదురైనా సహనంతో భరించారు. ప్రతికూల స్థితిగతులు చూసి వెరవలేదు. రెట్టించిన పట్టుదలతో ముందుకు కదిలారు. తాను పర్యటించిన మారుమూల పల్లెల సంఖ్య వందల్లోనే.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



# 'ప్రణీత' పాత్రోద్భవ

**దేశంలో ఎన్నో నదులు, ఉపనదులు ఉన్నా జీవనదులైన కొన్నిటికే పుష్కరాలు వస్తాయి. అలాంటి వాటిలో 'ప్రణీత' (ప్రాణహిత) ఒకటి. గోదావరి ఉపనదులలో ప్రధానమైన ప్రాణహిత పుష్కరాలు గురువు (బృహస్పతి) మీనరాశిలో ప్రవేశించడంతో ఏప్రిల్ 13న ప్రారంభమవుతాయి. దక్షిణ భారతదేశంలో పుష్కరయోగం గలిగిన మరో ఉపనది ఇది (కృష్ణా ఉపనది తుంగభద్రకు గత ఏడాది పుష్కరాలు జరిగాయి). ప్రతి రాశికి ఆయా నదీ పరీవాహక ప్రాంతాలపై ఆధిపత్యం ఉంటుంది. ఆ క్రమంలోనే మీనరాశికి ప్రాణహితపై ఆధిపత్యం ఉంటుంది.**

కడిమి చెట్టు పన్నెండేళ్లకు ఒకసారి పూస్తుంది. జీవనదులకు పన్నెండేళ్లకు ఒకసారి పుష్కరాలు వస్తాయి. కనుక పుష్కరం మహా పర్వదినం. పుష్కరుడు అంటే పుణ్యజలమనీ అర్థం చెబుతారు. అంటే ఆయన నివాసం ఉన్నంత కాలంలో ఆయా నదులు మరింత పుణ్యదాయినిలుగా భావిస్తారు. గురువు (బృహస్పతి) గ్రహం ఏడాదికి ఒక రాశి వంతున పన్నెండు రాశలను పన్నెండేళ్లలో చుట్టివస్తుంది. అలా ఒక్కొక్క రాశిలో ప్రవేశించినప్పుడు ఆ నదికి మహత్వం కలుగుతుందంటారు. అప్పుడు ఆ నదికి పుష్కరాలు వచ్చినట్లు.

పుష్కరాల ఆవిర్భావ నేపథ్యాన్ని స్మరించుకుంటే.. సృష్టి ఆరంభంలో తుందిలుడు అనే గంధర్వుడు ఘోరతపస్సుతో పరమేశ్వరుడిని మెప్పించాడు. ఈశ్వరుడిలో శాశ్వతస్థానం పొందేలా వరం కోరగా, తథాస్తు అన్న పరమేశ్వరుడు, తన అష్టమూర్తులలో ఒకటైన జలమూర్తిలో తుందిలుడికి శాశ్వత స్థానం కల్పించాడు. అలా మూడున్నర కోట్ల తీర్థాలకు అధిపతి, జలాధిపతి అయినందున పుష్కరుడయ్యాడు.

**పురాణాల ప్రకారం...**

సృష్టి నిర్మాణ క్రమంలో బ్రహ్మకు జలంతో అవసరం ఏర్పడి శివుడి వద్ద నుంచి జలాధికారి పుష్కరుడిని గ్రహిస్తాడు. దాంతో పుష్కరుడు విధాత కమండంలో ప్రవేశిస్తాడు. కాగా సకల జీవరాశిని పునీతం చేసేందుకు, అందుకు జీవనాధారమైన జలం ఇవ్వాలని బ్రహ్మదేవుడిని బృహస్పతి అర్థించాడు. అయితే ఆ కమండలాన్ని వీడేందుకు పుష్కరుడికి మనస్కరించలేదు. చివరికి విధాత వారిద్దరి మధ్య సానుకూల ఒప్పందం కుదుర్చుతాడు. ఆ ప్రకారం, బృహస్పతి ఒక నది నుంచి మరో నదికి మారేటప్పుడు పన్నెండు రోజులు, ఏడాది చివర బృహస్పతి మరో నదికి మారేటప్పుడు పన్నెండురోజులు పుష్కరుడు ఆయనను అనుసరించి ఉండేలా అవగాహన కుదురుతుంది. ఏడాదిలో మిగిలిన రోజులలో ప్రతిదినం మధ్యాహ్నం రెండు ముహూర్తముల (నాలుగు గడియలు) సమయం మాత్రమే బృహస్పతితో ఉండి, మిగతా కాలమంతా తన కమండలంలోనే ఉండేలా పుష్కరుడిని బ్రహ్మ ఒప్పించాడు. అలా బృహస్పతి ఒక్కొక్క రాశిలో ప్రవేశించినప్పుడు ఒక్కొక్క నదికి పుష్కరాలు వస్తుంటాయి. ఆ ప్రకారం మేషంలో (గంగ), వృషభం (రేవ), మిథునం (సరస్వతి), కర్కాటకం (యమున), సింహం (గోదావరి), కన్య (కృష్ణా), తుల (కావేరి), వృశ్చికం (భీమారథి), ధనుస్సు (బ్రహ్మపుత్ర), మకరం (తుంగభద్ర), కుంభం (సింధు), మీనం (ప్రాణహిత).. ఇలా పుష్కరాలు వస్తుంటాయి. పుష్కరుడితో పాటే సమస్త దేవతలు, రుషులు, ఇతర నదీమ దేవతలు కూడా ప్రవేశిస్తారని, పుష్కరాల విశిష్టతకు అదీ ఒక కారణమని చెబుతారు.




**'ప్రాణహిత' ఆవిర్భావం**

జనం నీటి కడగండ్లను తీర్చేందుకు బ్రహ్మదేవుడు తన వద్ద 'ప్రణీత పాత్ర' (యజ్ఞపాత్ర) నుంచి జలాన్ని సృష్టించాడు కనుక ఆ నదికి ప్రాణహిత అని పేరు వచ్చిందని చెబుతారు. ఈ నది వింధ్య పర్వతాలలో ఆవిర్భవించింది. మహారాష్ట్రలోని గడ్చిరోలి, తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దులో ప్రవహించే ఇది గోదావరి ఉపనదులలో అతి ముఖ్యమైనది. చెన్నూర్ వద్ద గోదావరిలో కలుస్తుంది. దీనికి వార్ధా, వెయిన్ గంగా అనే ఉపనదులు కలుస్తున్నాయి. 113 కిలోమీటర్ల మేర ఈ నది ప్రవహిస్తోంది. మొత్తం మీద గోదావరిలో ప్రవహించే జలాల్లో ప్రాణహిత నుంచి వచ్చేది 40 శాతం వరకు ఉంటుంది. దానిని 'దక్షిణ గంగోత్రి'




అనీ వ్యవహరిస్తారు. ఈ నదీ పరీవాహక ప్రాంతంలో వేములవాడ రాజరాజేశ్వస్వామి, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాలు ప్రసిద్ధమైనవి.

ఈ నదీ తీరంలోని మరో ప్రసిద్ధ క్షేత్రం కాళేశ్వరం. కాళేశ్వరస్వామి, ముక్తీశ్వరస్వామి వార్లు ఒకే పానపట్టంపై ప్రతిష్ఠితులు కావడం విశేషం. కాళేశ్వర, ముక్తీశ్వర లింగాలను యమధర్మరాజు, బ్రహ్మదేవుడు ప్రతిష్ఠించారని పురాణవాక్కు. కాళేశ్వరంలో మహా సరస్వతి కొలువుదీరారు. బాసరలో శారదాదేవి జ్ఞాన సరస్వతిగా పూజలందు కుంటుండగా, కాళేశ్వరంలో మహాసరస్వతిగా, ప్రౌఢ సరస్వతిగా ఖ్యాతినొందారు.

**పుష్కర విధులు**

'జన్మప్రభృతి యత్పాతం స్త్రియావా పురుషైనవా
పుష్కరేత్ స్నాన మాత్రస్య సర్వమేవ ప్రణశ్యతి'..

పుట్టినప్పటి నుంచి సంక్రమించే పాపాలు తొలగి పోవాలంటే పుష్కర సమయంలో నదీస్నానం చేయాలని శాస్త్రం చెబుతోంది. ఏ నదిలోనైనా బృహస్పతి ఏడాది పొడవునా ఉన్నా, తొలి పన్నెండు రోజులు, తుది పన్నెండు రోజులు శ్రేష్ఠతరమైనవని చెబుతారు. వాటినే ఆది, అంత్య పుష్కరాలని అంటారు. ముఖ్యంగా.. పుష్కర స్నానం సమయంలో పాటించవలసిన క్రమశిక్షణను, విధినిషేధాలను శాస్త్రం నిర్దుష్టంగా చెప్పింది. ఒడ్డున ఉన్న మృత్తికను (మట్టిని) లేదా పసుపును తీసుకొని నీటిలో వదిలిన తరువాతే స్నామమాచరించాలి. శాస్త్రానుసారం జపం, హోమం, అర్చన, దానం, పితృతర్పణం వంటివి చేయాలి. పుష్కర సహితుడైన బృహస్పతి, ముక్కోటి దేవతలు, పితృదేవతలు నదిలో ఉంటారని పురాణవచనం. పితృదేవతలు అంటే జన్మనిచ్చిన వారో, వంశంలోని పెద్దలో కారని, దేవగణాల మాదిరిగానే పితృగణాలు 33 ఉన్నాయని ప్రవచనకర్తలు చెబుతారు.

పుణ్యస్నానం అంటే మునకలు వేయడమే కానీ ఈతగొట్టడం, జలకాలాటలు కాదు. నీటిలో ఉమ్మకూడదు. పాదరక్షలతో నీటిలో దిగకూడదు. మలమూత్ర విసర్జన చేయకూడదు. వస్త్రాలను శుభ్రపరచకూడదు. నిద్రా సమయంలో ధరించిన దుస్తులతో కాకుండా శుభ్రమైన వస్త్రాలను ధరించి స్నానం చేయాలి. పుష్కరస్నానం వేళ 'శంనో దేవీరభీష్టయ ఆపోభవంతు పీతయే/శంయోరభి ప్రవస్తునః' (దివ్యములైన ఈ జలాలు మంగళకరములై మా అభీష్టములును నెరవేర్చుగాక! తాగేందుకు అనువైన నీటిని ఇచ్చుగాక! నీరు మా వైపు ప్రవహించుగాక) అని రుషిప్రోక్తమైన జలదేవతా ప్రార్థన చేస్తారు. ★




**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్



## జాగృతి/స్వర్గీయ ఎం.డి.వై. రామమూర్తి స్మారక నవలల పోటీ



**జాగృతి ఆధ్వర్యంలో ఎం.డి.వై. రామమూర్తి స్మారక 'నవలల పోటీ- 2022'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం.**

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

➻ ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. ➻ నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
➻ సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు. ➻ నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి. ➻ ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
➻ నవలలు పంపవలసిన చిరునామా : **3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.**

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 03 జూన్, 2022**



# సాహితీ సంస్కరణ వైతా



**ఆయన ఎన్నింటికో ఆద్యుడు. నవ్యతా ప్రయోక్త, సంస్కర్త. శతాధిక గ్రంథకర్త. సాహితీ ప్రియత్వంతో, సంస్కరణా దృక్పథంతో ఆయన స్పృశించని శాఖ లేదు. ఆయన ప్రజ్ఞ బహుముఖాలుగా విస్తరిల్లింది. ఆంధ్ర సాహిత్యంలో నవల, నాటకం, ప్రహసనం, కవుల చరిత్రలు, జీవితచరిత్రలు, స్వీయ చరిత్ర శాస్త్రవాఙ్మయాది ప్రక్రియలన్నింటికీ ఆద్యులయ్యారు. సాహిత్యాన్ని సంఘ సంస్కరణకు ఉపకరణంగా చేసుకొన్నారు. మూఢాచారాల మీద యుద్ధం చేశారు. అక్రమాలు, అన్యాయాలు, అవినీతిపరుల దుండ గాలు, దౌష్ట్యాలను అరికట్టేందుకు ప్రతికాధిపతిగా భగీరథ యత్నం చేశారు. స్త్రీజనోద్ధారకుడిగా ఆయన కీర్తి రాజమహేంద్రవరం దాటి ఆంధ్రదేశపు అంచులను మీటింది. ఆయన సంస్కరణా గంధం అంతర్జాతీయ వీధుల్లో గుబాళించింది. ఆయన విరాట్ రూపం విశ్వవ్యాప్తమై విలసిల్లింది. ఆయనే కందుకూరి వీరేశలింగం పంతులు (ఏప్రిల్ 16, 1848–మే 27,1919).**

వీరేశలింగం పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కందుకూరి నుండి వెళ్లారు. తల్లిదండ్రులు పున్నమ్మ, సుబ్బారాయుడు. బాల్యంలో పితృవియోగం సంభ వించడంతో పెద తండ్రి వెంకటరత్నం పెంపకంలో ఉన్నారు. 1853లో రాజమండ్రి వీధిబడిలో వీరేశలింగం అక్షరాభ్యాసమైంది. అప్పటి ఆచారం మేరకు ఎనిమిదేళ్ల బాపమ్మతో ఆయన వివాహం జరిగింది. వీరేశలింగం తల్లి పున్నమ్మ కోరిక మేరకు కోడలి పేరు 'రాజ్యలక్ష్మి'గా మారింది (ఇది పున్నమ్మ తల్లి పేరు). 1867లో పెదతండ్రి వెంకటరత్నం చనిపోయాడు. కుటుంబ పరిస్థితి వల్ల ప్రభుత్వో ద్యోగంలో చేరేందుకు ప్రయత్నించి లంచం ఇవ్వలేక విఫలుడయ్యాడు. జీవితంలో ప్రభుత్వోద్యోగం చేయకూడదని తీర్మానించుకున్నా, 1870లో సర్వ కళాశాల పరీక్షలో ఉత్తీర్ణుడైన పట్టభద్రుడయ్యాడు. 1871లో రాజమండ్రిలో దొరతనం పాఠశాలలో సహ ఉపాధ్యాయుడిగా చేరి, ఆపై కోరంగి పాఠశా లలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు.

**హేతువాద దృష్టి-మూఢవిశ్వాస నిరసన**

బ్రహ్మ సమాజ ప్రముఖుడు కేశవ చంద్రసేన్, ఆత్మకూరి లక్ష్మీనరసింహం బోధనల ప్రభావం వీరేశలింగం మీద చిన్ననాడే పడింది.వీటి ఫలితమే ఆయన హేతువాద దృష్టి. జపతపాల మీద, విగ్రహారాధన మీద విశ్వాసం సడలింది. దెయ్యాలూ, భూతాలూ లేవనీ, అవన్నీ భూత వైద్యుల ప్రచారాలని కొట్టిపారేశారు. అమావాస్య నాడు ఉద్యోగంలో చేరారాయన. దీనితో మూహూర్తాలూ, జాతకాలూ కూడా వట్టివేనని అభిప్రాయానికి వచ్చారు. భారతదేశంలో హేతువాద దృష్టి బలపడడానికీ, మూఢ విశ్వాస నిరసనకీ ఆంగ్ల విద్యావిధానమే కారణమని వీరేశలింగం 1872లో తన 'వివేకవర్ధిని' పత్రికలో పేర్కొన్నారు.

**స్త్రీ జనోద్ధరణ - వితంతు వివాహాలు**

స్త్రీ విద్య వల్లనే సమాజం అభివృద్ధి చెందు తుందని గుర్తించిన క్రాంతదర్శి వీరేశలింగం. మగ పిల్లలతో కలసి ఆడపిల్లలు చదువుకునే సహ విద్యా విధానాన్ని ఆంధ్రదేశంలో ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. 1874లో తొలిసారి ఆంధ్రదేశంలో బాలికా పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సహిం చేందుకు కృషి చేశారు. విశాఖపట్నానికి చెందిన పరవస్తు వేంకటరంగాచార్యులు 1875లో 'స్త్రీ పునర్వివాహ సంగ్రహం' అనే చిన్న గ్రంథం రాశారు. 'పురుషార్థ ప్రదాయిని' అనే పత్రికలో స్త్రీజనోద్ధరణ అంశం మీద వ్యాసాలు వచ్చాయి. ఆ వ్యాసాల స్ఫూర్తితో, రాజారామ్‌మోహన్ రాయ్ ప్రభావంతో, మిత్రులు చల్లపల్లి బాపయ్య ప్రేరణతో వీరేశలింగం స్త్రీ పునర్వివాహ ఆవశ్యకతను గుర్తించి ప్రార్థనా సంఘం కార్యకలాపాల్లో ఆ అంశాన్ని చేర్చారు. స్త్రీ పునర్వివాహం శాస్త్రసమ్మతమని రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం వంటి కేంద్రాల్లో స్ఫూర్తి వంతమైన ఉపన్యాసాలు ఇచ్చారు.

వీరేశలింగం మొట్టమొదటిసారిగా డిసెంబర్ 11, 1881న రాజమండ్రిలో తొలి వితంతు వివాహం జరిపించారు. వరుడు గోగులపాటి శ్రీరాములు, వధువు సీతమ్మ. ఆనాడు అది కల్లోలం రేపింది. ఈ పెళ్లి రక్షకభటుల సహకారంతో జరిపిం చారు. అంతవరకు అండగా నిలిచిన మిత్రులు పరిస్థితి తీవ్రం కావడంతో తప్పుకున్నారు. వీరేశలింగ మీద రాళ్ల దాడి జరిగింది. సంఘ బహిష్కరణ చేశారు. అయినా వెనుకంజ వేయకుండా తరువాత కూడా వితంతు వివాహాలు జరిపించారు. వితంతు వివాహం చేసుకున్న వారికి వేయి రూపాయల నగదు, ఉద్యోగం, హితకారిణి సమాజంలో వసతి ఇచ్చేవారు. 55 వితంతు వివాహాలు నిర్వహించిన గొప్ప మహిళాభ్యు దయ సంస్కర్త వీరేశలింగం. స్త్రీ విద్యావ్యాప్తికి కూడా ఇతోధికంగా కృషి చేశారు. స్త్రీల కోసం 'సతీహిత బోధిని' పత్రికను స్థాపించారు. ఆ పత్రికలోనే సత్యవతి కథ, చంద్రమతికథ, దేహారోగ్య శాస్త్రం, నీతికథలు మొదలైన అంశాలను స్త్రీల కోసం రచించారు. మహిళాభ్యుదయ కాముకుడిగా ఆయన కృషి అనితర సాధ్యం. ప్రజలు ఆయనను దక్షిణ దేశపు రాజారామమోహన్‌రాయ్‌గా, ఈశ్వర చంద్ర విద్యాసాగర్‌గా కీర్తించారు.

సమాజంలో పాతుకుపోయిన అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించేందుకు వీరేశలింగం పత్రికా రచనను ఆయుధంగా చేసుకున్నారు. ఏ ఉద్యోగి లంచం తీసుకున్నా, ఏ అధికారి డాంబికాన్ని ప్రదర్శించినా అది ఆయన 'హాస్య సంజీవని' పత్రికలో కథనమై సాక్షాత్కరించేది. కానీ ఆయనకు వేశ్యల పట్ల ద్వేషం ఉండేది. వారిని తన ప్రహసనాలలో తూర్పార పట్టేవారు. ఆంగ్ల సాహిత్యంలోని 'ఫార్స్' ప్రక్రియ ఆధారంగా తెలుగులో 'ప్రహసనం'కు శ్రీకారం చుట్టిన ఘనత వీరేశలింగానిదే. 50 పైగా ప్రహసనాలు రాశారాయన. ఆయన పత్రికలు 'వివేక వర్ధిని', 'వివేక చంద్రిక' 'హాస్య సంజీవని' లోనే కాక,



# ...లికుడు కందుకూరి



డా॥ పి.వి.సుబ్బారావు
9849177594

నేర పరిశోధనాత్మకమైన వ్యాసాలను చైత్రమాస పత్రికలో రాసేవారు.

వీరేశలింగం గొప్ప నేర పరిశోధక పాత్రికేయుడు. అందులో ఆయన నిబద్ధత, సత్యనిష్ఠ చెప్పే ఒక సంఘటన: 1878లో రాజమండ్రిలో పోలూరి శ్రీరాములు అనే న్యాయమూర్తి ఉండేవాడు. ఆయన చెల్లెలి భర్త చిత్రపు కామరాజు సహాయంతోలంచాలు తినేవాడన్న విషయాన్ని సాక్ష్యాధారాలతో సేకరించి చల్లపల్లి బాపయ్య, యజ్ఞన్నశాస్త్రి వంటి మిత్రులతో కలిసి వ్యాసం రాశారు వీరేశలింగం. సాక్ష్యం చెప్పేందుకు ఒప్పుకున్న న్యాయవాదులంతా తప్పు కున్నా వాస్తవం నిరూపించారు. రాజాజీ ప్రశంసించినట్లు 'పంతులుగారిలో సాహసం, నిశిత పరిశీలనా శక్తి' ఎక్కువే.

వీరేశలింగం వయోజన విద్యకు ఆద్యుడు. అక్షరాస్యుల సంఖ్య పెరిగిననాడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నది ఆయన విశ్వాసం. 1887లో ప్రార్థనా సమాజం ఆధ్వర్యంలో ఆయన విద్యార్థుల చేత రాత్రి పాఠశాలలను నిర్వహింపజేశారు. వారికి నెలకు ఏడు రూపాయల గౌరవ వేతనాన్ని చెల్లించేవారు. వయోజన విద్యలో వీరేశలింగం చేసిన కృషి తెలియక 1902లో అందుకు పాటుపడిన చిలకమర్తిని వావిలాల గోపాలకృష్ణయ్య వయోజన విద్యా పితామహుడని 'తెలుగు విద్యార్థి '(1985 మే) వ్యాసం రాశారు. 1906లో వయోజన విద్యకు కృషిచేసిన గాడిచర్ల హరిసర్వోత్తమరావుని వయోజన విద్యా పితామహుడిగా చరిత్రకారులు పేర్కోవటం సరైంది కాదని కూడా అన్నారు. 1986 మేలో రాజమండ్రి వీరేశలింగం కళాశాలలో జరిగిన జాతీయ గోష్ఠిలో వీరేశలింగం వయోజన విద్యా పితామహుడని ఆయన స్వీయచరిత్ర ఆధారంగా ఈ వ్యాసకర్త రాసిన వ్యాసాన్ని వావిలాల వారు అంగీకరించారు. అంటరానితనం నిర్మూలించేందుకు ప్రయత్నించిన సంస్కర్త వీరేశలింగం.

ఆంధ్రదేశంలో సంస్కరణ ఉద్యమాలన్నింటికీ ఆయన వైతాళికుడు. తొలి నాటకకర్త. తొలి దర్శకుడు. తొలి ప్రదర్శనకారుడు. నాటక సమాజ స్థాపకుడైన ఆయన జయంతి ఏప్రిల్ 16వ తేదీని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకోవాలని రంగస్థల ప్రముఖులంతా అంగీకరించారు. తెలుగు నాటక రంగ దినోత్సవ నేపథ్యాన్ని చర్చించడం అవసరం.

19వ శతాబ్దంలో బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, కన్యాశుల్కం, అంటరానితనం, వేశ్యా వృత్తి వంటి దురాచారాలు సమాజాన్ని పీడించేవి. సామాజిక చైతన్యంతో, సంస్కరణా దృక్పథంతో ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు శ్రావ్య కావ్యాలకంటే దృశ్య కావ్యాలైన నాటకాలు శక్తిమంత మైనవన్న ఆలోచనతో వీరేశలింగం 16 నాటకాలను రచించారు. ఆయన కంటే ముందు 1860లో కోడాద రామచంద్రశాస్త్రి 'మంజరీ వధుకరీయం' నాటకాన్ని గ్రాంధిక భాషలో రచించినందున అది ప్రజా చైతన్యానికి ఉపకరించలేదు. వీరేశలింగం నాటకాల్లో బ్రాహ్మీ వివాహం, వ్యవహార ధర్మబోధిని, కన్యాశుల్కం, అభిజ్ఞాన శాకుంతలం, సత్యహరిశ్చంద్ర, రత్నావళి వంటివి ప్రసిద్ధాలు. బ్రాహ్మీ వివాహానికి పెద్దయ్యగారి పెళ్లి అనే పేరుంది. ఈ నాటకం ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ నాటకంలో ముక్కు పచ్చలారని బాలికను కన్యాశుల్కానికి ఆశపడి వృద్ధునికిచ్చి పెళ్లి చేయడాన్ని అధిక్షేపించాడు. డబ్బు కక్కుర్తితో కన్యాశుల్కానికి ఆశపడి పిల్లల జీవితాలను నాశనం చేసే తల్లి దండ్రులను, పెళ్లిళ్ల పేరయ్యల ప్రవృత్తిని తీవ్రంగా నిరసించాడు. వీరేశలింగంకి పేరు తెచ్చిన మరో నాటకం 'వ్యవహార ధర్మబోధిని'. దీనికే 'ప్లీడరు నాటకం' అనే పేరుంది. ఈ నాటకంలో న్యాయాధికారుల అవినీతిని, న్యాయవాదుల మోసాలను, వారి ప్రతివాదుల దుశ్చర్యలను బట్టబయలు చేశారాయన. తరువాత మిత్రుల కోరిక మేరకు నాటక సమాజాన్ని స్థాపించి శ్రీహర్షుడి అనువాద నాటకం 'రత్నావళిని', షేక్స్పియర్ 'కామెడీ ఆఫ్ ఎర్రర్స్' నాటకాన్ని 'చమత్కార రత్నావళి' పేరిట అనువదించారు. తన స్వీయ దర్శకత్వంలో విద్యార్థుల చేత ప్రదర్శింపజేశారు. కానీ విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యంతరంలో ఈ నాటక సమాజం ఎక్కువకాలం సాగలేదు.

వీరేశలింగం గారు స్వతంత్రంగా రచించిన పౌరాణిక నాటకం 'ప్రహ్లాద చరిత్ర'లోను 'సంస్కరణాభిలాష'ను వెల్లడించారు.

అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డా॥వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి డా॥ కె.వి. రమణాచారి నాటక కళాకారులు అభిమతం మేరకు ఏప్రిల్ 16వ తేదీని తెలుగు నాటక రంగ దినోత్సవంగా గుర్తించాలని 2007 మార్చిలో విన్నవించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

2007 ఏప్రిల్ 16వ తేదీన అధికారికంగా ప్రభుత్వం తొలిసారిగా తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని నిర్వహించింది. నాటకరంగానికి సంబంధించిన ప్రముఖ కళాకారుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచాలన్న లక్ష్యంతో తెలుగు నాటకరంగ దినోత్సవం ఆవిర్భవించింది. గత రెండు సంవత్సరాలుగా కరోనా తీవ్రత వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నాటకరంగ దినోత్సవాలు నిర్వహించడానికి వీలు కాలేదు. రాబోయే నాటకరంగ దినోత్సవానికైనా ప్రభుత్వాలు స్పందించి తెలుగు నాటకరంగ దినోత్సవాలు నిర్వహిస్తాయని ఆశిద్దాం.

వీరేశలింగం సంస్కరణ దృష్టితో హితకారిణి సమాజాన్ని స్థాపించి తన యావదాస్తినీ సంఘ సంస్కరణకు వెచ్చించారు. ఆయన త్యాగ నిరతిని ప్రశంసిస్తూ ఆయన శిష్యుడు చిలకమర్తి చేసిన ప్రశంసను ఉటంకించడం ఔచిత్యం.

*"తన దేహము తన గేహము*
*తన కాయము తన ధనమ్ము తన విద్య జగ*
*జ్జనులకు వినియోగించిన*
*గనుడీ వీరేశలలింగం కవి జనులారా!"*

తన సర్వస్వాన్ని సంస్కరణకు ధారవోసిన నిస్వార్థ త్యాగధనుడు. సంఘ సంస్కరణను మాత్రమే కోరుకున్న వీరేశలింగం దేశస్వాతంత్ర్య సాధనా లక్ష్యంగా సాగిన జాతీయోద్యమానికి స్పందించలేదు. ఆయన జాతీయోద్యమంలో స్పందించి ఉంటే ఆయన కీర్తి ద్విగుణీకృతమయ్యేది.

**వ్యాకసర్త : రిటైర్డ్ ప్రొఫెసర్ & తెలుగు శాఖాధిపతి, సి.ఆర్. కళాశాల, గుంటూరు.**

సమాజంలో పాతుకుపోయిన అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించేందుకు వీరేశలింగం పత్రికా రచనను ఆయుధంగా చేసుకున్నారు. ఏ ఉద్యోగి లంచం తీసుకున్నా, ఏ అధికారి డాంబికాన్ని ప్రదర్శించినా అది ఆయన 'హాస్య సంజీవని' పత్రికలో కథనమై సాక్షాత్కరించేది. కానీ ఆయనకు వేశ్యల పట్ల ద్వేషం ఉండేది. వారిని తన ప్రహసనాలలో తూర్పార పట్టేవారు.

## కథ

'పద్మ గ్రహీతలు వీరే!' ఎర్రని అక్షరాలలో ఉన్న శీర్షిక మొదటి పేజీలో. వరుసగా పద్మ అవార్డుల విజేతల ఫొటోలు కూడా ఉన్నాయి. వాటిల్లో ఒక ఫొటో, దాని కింద ఉన్న పేరు చూడగానే సుధామయి కళ్లు పెద్దవయ్యాయి.

పట్టలేని దుఃఖంతో సుధామయి హృదయం బరువెక్కింది.

* * *

"అమ్మా.. చూడు.. బుజ్జి కుక్కపిల్లలు. ఎంత బావున్నాయో!" స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న జనని చుట్టూ మూడు కుక్కపిల్లలు.

"ఛీ... ఛీ.. తరిమెయ్యి. వీధికుక్క పిల్లలవి. ఇల్లంతా గలీజ్ చేస్తాయి. కాళ్లకీ, చేతులకి అడ్డం తగులుతూ విసిగిస్తాయి. వాటిని వాళ్లమ్మ దగ్గర వదిలేసి రా.. పో..!'' చీదరించుకున్నాడు మధుసూదన్.

"ప్లీజ్ నాన్నా... పెంచుకుందాం... పాపం... వీళ్లమ్మ కారు కింద పడి చచ్చిపోయింది. నేను చూశాను. కాసిని పాలు పోస్తే చాలు.. అవే పెద్దవుతాయి." ముంచుకొస్తున్న ఏడుపును మింగి అంది జనని.

"కానీ.. ఎలా తల్లీ? ఎంత సేవ చేయాలో తెలుసా? చూడు.. కొంచెం పాలన్నం పెట్టమను అమ్మని. తర్వాత దూరంగా విడిచేసి రా..."

తండ్రి మాటలు నచ్చలేదు జననికి. అలిగింది. బ్రతిమిలాడింది. నచ్చజెప్పింది. ఆఖరికి అయన ఒప్పుకునేలా చేసింది.

సుతిమెత్తని మనసు జననిది. కరుణ ఆమె సహజ గుణం. తన పాకెట్ మనీతో బ్రెడ్డూ, బిస్కెట్లూ కొని జంతువులకి పెట్టేది. ఆకలిగా ఉన్న పేద పిల్లలు కనిపించినా, అడుక్కునే వాళ్లు కనిపించినా, తన కోసం తీసుకెళ్లిన లంచ్ వాళ్లకి ఇచ్చేసేది. వయసుతో పాటే జనని మనసు కూడా ఎదిగింది.

* * *

ఆ రోజు, మిట్ట మధ్యాహ్నం కాలింగ్ బెల్ చప్పుడుకి లేచి వచ్చిన సుధామయి ఎదురుగా హృదయానికి హత్తుకున్న పసిబిడ్డతో జనని కనిపించేసరికి గుండె ఝల్లుమంది. తల్లిని తోసుకుంటూ లోపలికొచ్చింది జనని. తల్లి చేష్టలుడిగి చూస్తూండగానే, పాపకి స్పాంజ్ స్నానం చేయించి, ఒళ్లు తుడిచి, చిన్న లంగోటీని చుట్టింది. పాపాయికి చెంచాతో పాలు పట్టింది. తల్లిని కూర్చోబెట్టి.. తాను ఉదయం కాలేజీకి బస్సులో వెళ్తున్నప్పుడు సనత్ నగర్ బస్టాప్ దగ్గరున్న చెత్తకుండీ పక్కన పడి ఉన్న పసిపాప కీచుగా ఏడుస్తూ కనిపించడం, మూగిన జనం మాటలు తప్ప చేతలేవీ చేయకపోవడంతో, బిడ్డ తల్లిదండ్రులను కనుగొనే వరకూ, తానే పోలీస్ స్టేషన్‌లో అండర్ టేకింగ్ ఇచ్చి సంరక్షణ బాధ్యతల్ని తీసుకోవడం గురించి వివరంగా చెప్పింది జనని.

"బుద్ధుందా నీకసలు? ఇదేమన్నా కుక్క పిల్లా, పిల్లి పిల్లా పెంచుకోవడానికి? కూతురి ఒళ్లో ఉన్న బిడ్డను లాక్కోబోయింది సుధామయి.

"అయ్యో...బొడ్డూడని పసి కందు. జాలి లేదా అమ్మా నీకు?" తీక్షణంగా అంది జనని.

జనని తండ్రి మధుసూదన్, అక్క సుమిత్రలతో సహా ఎవరికీ ఈ పని నచ్చలేదు. సోషల్ వెల్ఫేర్ శిశు విహార్‌లో అప్పగించేయమని పట్టుబట్టారు.

"ఏమిటీ క్రూరత్వం? మనం ఒక్క బిడ్డకి అన్నం పెట్టి, చదువు నేర్పేంత స్థోమత లేని వాళ్లమా?" జనని ఆవేదన.

ఇంట్లో వాళ్లందరూ ఒకటి, జనని ఒక్కతే మరొకటిగా తయారయ్యారు.

జననిది అలవిమాలిన మానవత్వం అని, సమాజంలో తమకి చెడ్డపేరొస్తుందనీ, కుటుంబ సభ్యుల భయం.

మానవులుగా పుట్టి, మానవత్వం లేకుండా ఉండడమేమిటి అనేది జనని బాధ.

వాదోపవాదాలు, తీవ్రస్థాయిలో వాగ్యుద్ధాలు జరిగాయి.

"కళ్లే తెరవని పసికూనకి ఏం తెలుసు? దాని తప్పేంటి? మనం తల్చుకుంటే ఆనాథలు లేని ప్రపంచం రాదా?'' జనని మాటలకి సమాధానం చెప్పే శక్తీ, అభిరుచీ, ఏటికి ఎదురీదే సాహసమూ లేవు ఆ తల్లిదండ్రులకి.. అందుకే జనని తత్త్వం వాళ్లకి మింగుడు పడలేదు.

ఫలితం.... పాపతో ఇల్లు వదిలింది జనని.

ఇది జరిగి ఇప్పటికి ఎనిమిదేళ్లు.

* * *

"నాకు తెలుసులే నీ బాధ. నీ కూతురికి 'పద్మశ్రీ' వచ్చింది. ఇవాళ ఆఫీసులో కూడా ఇదే టాపిక్. నన్ను మా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెడ్ ఆఫీస్ నుంచీ ప్రత్యేకంగా ఫోన్ చేసి మరీ అభినందించాడు. కారణమదేనా?" ఏడ్చినట్లున్న భార్యని అడిగాడు మధుసూదన్.

"ఇంత పెద్ద అవార్డు పొందిన బిడ్డని మనం కాదనుకున్నాం. చూడాలనిపిస్తోంది."

"ఈరోజు చెప్పుకోవడానికి గొప్పగానే ఉంది. అప్పటి పరిస్థితేంటి? నలుగురూ ఎన్ని రాళ్లు రువ్వే వాళ్లు? ఎన్ని దుష్ప్రచారాలు జరిగి ఉండేవి? మాట్లాడుదాం లే.. ఇప్పుడది సెలెబ్రిటీ....బిజీగా ఉండుంటుంది." ఇంతలో మోగిందతని ఫోను.

లండన్ నించీ, పెద్దకూతురు సుమిత్ర ఫోన్.

"నాన్నా... వెంటనే టీవీ పెట్టండి. టీవీ ఫోర్



ఛానెల్. 'జనని ఇంటర్వ్యూ వస్తోంది." టీవీ ఆన్ చేసాడు మధుసూదన్.

అప్పటికే జననిని పరిచయం చేయడం అయిపోయినట్లుంది. మూర్తీభవించిన ఆత్మ విశ్వాసంతో హుందాగా ఉంది జనని..

"అనాథలను, సొంత పిల్లల్లాగా చూస్తున్న మీకు కష్టమనిపించడం లేదా?"



"ఇష్టమయినది సాధించాలంటే కష్టించాల్సిందే. అన్నట్లు, మీరన్నారే, 'అనాథలు!' అంటే ఏమిటి?" చిరునవ్వుతో ప్రశ్నించింది జనని.

"ఎవరూ లేని వాళ్లు"

"ఎవరూ లేకుండా ఎవరైనా ఎలా పుడతారండీ? సొంతవాళ్లు కాదనుకుంటేనే అనాథలవుతారు."

"కాస్త వివరణ ఇవ్వగలరా?" అడిగింది యాంకర్.

"చూడండీ...తొమ్మిది నెలలు మోసి, చావుకి సిద్ధపడి, బిడ్డని కని మరో జన్మనెత్తుతుంది స్త్రీ. ఆ తల్లికి బిడ్డ భారం అవుతుందా? కాదు. కానీ, చుట్టూ ఉన్న సమాజానికి వెరచి, ఆమె బిడ్డను వదిలేందుకు సిద్ధపడుతుంది. గుండెని బండగా మార్చి అనుబంధాన్ని త్రెంచుకుంటుంది. రోజుకి ఎందరు పసికూనలు చెత్త కుప్పల్లో, రైలు పట్టాల మీద, చెరువుల్లో, బావుల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారో? ఊపిరితో ఉన్నప్పుడే వీధి కుక్కలు, ఊరపందులు ఆ పసి ప్రాణాల్ని పీక్కు తింటున్నాయి! ఊహిస్తూంటేనే బాధనిపిస్తుంది."

"ఇలా జరగడానికి కారణమేమిటంటారు?"

# జనని

కె.హెచ్. సాయిభరద్వాజ

"ఎన్నో! వంచకుల్ని నమ్మి మోసపోయి గర్భవతులైన అమాయకురాళ్లు పుట్టిన బిడ్డలని సమాజానికి భయపడి వీధులపాలు చేస్తున్నారు. అలాగే, ఆడపిల్లని కంటే భార్యల్ని వదిలేసే ప్రబుద్ధులు, అత్తలూ ఉన్నారు. ఏ పాపం తెలియని బిడ్డల్ని వదిలించుకుంటున్నారు."

"జననిగారూ.....సమాజ సేవకు లభించిన గుర్తింపు కదా ఇది..... పద్మశ్రీ పొందుతున్నందుకు ఆనందంగా ఉందా? మాకైతే గర్వంగా ఉంది."

"లేదండీ...బాధగా ఉంది."

ఖంగు తిన్నట్లయింది వ్యాఖ్యాతకి.

"అదేంటి? మీరు పద్మ భూషణ్ లాంటిది ఆశించారా? మీ సేవలకి, ఈ పద్మశ్రీ చిన్న పురస్కారమేమో కదూ..."

నవ్వింది జనని.

"మన ధర్మం మనం నిర్వర్తించేందుకు ఏ గుర్తింపు, అవార్డులు అవసరంలేదు. అయితే, ఈ అవార్డు మరింత మందిలో స్ఫూర్తిని నింపి, అనాథరహిత సమాజ స్థాపన దిశలో కొందరు ఆలోచించినా చాలు. మనిషికి ఉండాల్సిన మొదటి లక్షణం మానవత్వం. అంటే జాలి, కరుణ, క్షమ, పరోపకారం. కానీ, చిత్రంగా చదువున్నా, సంస్కారం లేని మనుషులే ఎక్కువగా కనిపిస్తున్నారు. విజ్ఞానం పెరిగిన కొద్దీ సున్నితమైన భావాలు మృగ్యమై, స్వార్థం, సంకుచితత్వం నానాటికీ పెరిగిపోతోంది. నేనే సమాజం అనుకోవడం తప్పు, సమాజంలో నేను అనే భావన కొరవడుతోంది. తోటి ప్రాణుల పట్ల అంకితభావం, బాధ్యత ఉండాలి అనే ఇంగిత జ్ఞానం తగ్గి, ఎవరో, ఏదో అనుకుంటారనే పిరికితనం మంచి పనులకి ముందడుగు వేయనీయట్లేదు."

సుధామయి మధుసూదనరావులిద్దరికీ వీపు మీద చరిచి నట్లున్నాయి జనని పలుకులు.

"దీనికి మీరు సూచించే పరిష్కారం?"

"పరిష్కారాలు సూచించేటంత పెద్దదాన్ని కాదు. అయినా నాకు తోచింది చెప్తాను. చూడండీ...ఎవరికి వారు, తమకు నచ్చిన రీతిలో నీతి తప్పకుండా జీవించే స్వేచ్ఛ ఉండాలి. అనుకోని పరిస్థితులే కానీయండి, అనూహ్యమైన సందర్భాలే కానీయండి, అనాలోచిత చర్యలే కానీయండి.. వాటి వలన అవాంఛిత సంతానం కలిగితే ఇలా వీధుల పాలు చేసే అవసరం రాకుండా, ధైర్యంగా బిడ్డను పెంచుకునేందుకు అవకాశముండాలి. చట్టసవరణలు జరగాలి. సమాజం కూడా సహకరించాలి. కనీసం, ఆ పిచ్చి తల్లుల్ని అసహ్యించుకోకుండా, వెలివేయకుండా వాళ్ల మానాన వాళ్లని బ్రతకనిచ్చి, పుట్టిన బిడ్డలకు బ్రతుకునిస్తే చాలు. బిడ్డను పెంచడం తల్లి బాధ్యత, హక్కు కూడా. అందుకు సమాజం, అంటే మనం చేయూతనివ్వడం కనీస ధర్మం." ఉద్వేగంతో అంది జనని.

"జనని గారూ! మీరు, మీ మిత్రులతో కలిసి స్థాపించిన 'అమ్మ' ఫౌండేషన్ గురించి చెప్పండి. తమ పిల్లల్ని పెంచుకుంటూ, స్వయం ఉపాధిని ఎంచుకున్న తల్లులూ, తల్లులు తెలియని పిల్లలూ మీకు జేజేలు పలుకుతున్నారు. మిమ్మల్ని 'అమ్మా' అనే పిలుస్తున్నారు, భావిస్తున్నారు. ఈ ప్రస్థానం వైపు ప్రయాణించిన వైనం మా ప్రేక్షకులకి స్ఫూర్తినిస్తుంది, చెప్తారా?"

కూతురు తమ గురించి ఏమని చెప్తుందో అని కళ్లు పెద్దవి చేసి చూస్తున్నారు సుధామయి, మధుసూదన్.

మొదలుపెట్టింది జనని.

"లోకం పోకడ పూర్తిగా తెలియని, తల్లి కానీ తల్లిగా ఈ విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన పందొమ్మిదేళ్ల అమ్మాయిని ఎలా స్వీకరిస్తుందో, నన్నూ అలాగే స్వీకరించిందీ సమాజం. కాదు. తిరస్కరించింది అనాలేమో! మా అమ్మా నాన్న కూడా

సమాజంలోని వారే కనుక వారిని నేనెప్పుడూ తప్పుపట్టను."

'హమ్మయ్య...' అనుకున్నారు సుధామయి, మధుసూదన్‌లు.

"అప్పట్లో నాకర్థమయ్యేది కాదు. కుక్క పిల్లల్నీ, పిల్లి పిల్లల్నీ పెంచుకుంటాం. అందంగా ఉన్నాయని పక్షుల్నీ పెంచుతాం. లాలిస్తాం. పాలిస్తాం. కానీ మనుషుల దగ్గరికొచ్చేసరికి పుట్టు పూర్వోత్తరాలు, కుల గోత్రాలు పట్టించుకుంటాం. ఎందుకిలా అని. తర్వాత్తర్వాత తెలిసింది నాకు. ఆ పక్షులు, జంతువులూ ప్రేమనిస్తాయి, ప్రేమని పొందుతాయి తప్ప మరింకేం అడగవు. కానీ, మనిషి అలా కాదు. నోరుంది. చేతన ఉంది. ఆలోచించి వివేచించి ప్రవర్తించే వివేకం ఉన్న బుద్ధిజీవి మనిషి. స్వార్థం, ఈర్ష్య, ద్వేషం, స్వలాభం కూడా మనిషి రక్తంలో కలిసి ఉన్నాయి. ఇవి దుర్గుణాలా, సద్గుణాలా అనే తర్కం ఉదయించింది నాలో. మొదటగా దొరికిన పాప 'స్వీయ'ని ఎత్తుకుని బయటికి వచ్చేసినప్పుడు నా దగ్గరున్నవి కేవలం పదివేలు, ఓ స్కూటీ.. అంతే! అదృష్టవశాత్తూ, నన్నర్థం చేసుకున్న స్నేహితులున్నారు. ఇద్దరు క్లాస్‌మేట్స్ ఫ్లాట్‌లో అద్దెకుండేవాళ్లు. కొన్నాళ్ల పాటు నేనూ అక్కడే ఉన్నాను. పాపని 'బేబీ కేర్ సెంటర్'లో ఉంచి స్వయం ఉపాధి వెతుక్కున్నాను. అది ఏమిటంటే, నాన్న నాకిచ్చిన స్కూటీతో, టూ వీలర్ డ్రైవింగ్ క్లాసులు తీసుకోవడం. చదువును పక్కన పెట్టేశాను. సమయం నా చేతిలోనే ఉండడం, చాలినంత డబ్బు మిగలడం తద్వారా పాపను చూసుకోవడం.. బాగానే జరిగింది కొన్నాళ్లు. తర్వాత నా స్నేహితురాళ్లు పెళ్లిళ్లు చేసుకుని వెళ్లిపోయాక, ఇరుగు పొరుగు ఫ్లాట్ ఓనర్స్, నేనుంటున్న ఫ్లాట్ యజమానికి కంప్లైంట్ ఇచ్చారు. అందులో, ఒంటరి అమ్మాయిని కదా, నన్ను ఆశించి భంగ పడ్డవాళ్లు కూడా ఉన్నార్లెండి." నవ్వింది జనని.

"అచ్చు సినిమా కథలా ఉంది మేడం. చెప్పండి.. ఆ తరువాత...." ఆసక్తిగా అడిగింది వ్యాఖ్యాత.

"ఏముంది? ఫ్లాట్ యజమాని ఈ ఫ్లాట్‌ని అమ్మదల్చాను, ఖాళీ చేసెయ్యమన్నాడు. నేనాయనకు క్లియర్ చేశాను. 'అయ్యా...నన్ను ఖాళీ చేయించాలి అనుకుని అమ్మదలిచాను అని అబద్ధం చెప్పవద్దు. నేనే తప్పు చేయలేదు. చేయను. నా ఆశయం ఇది.' అని. ఆయన నిజంగానే అమ్ముతానన్నారు. అయితే నేనే కొంటాను అన్నాను. ఆ సరికే నేను స్వంతంగా డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేసుకుని నలుగురు శిక్షకులని కూడా చేర్చుకున్నాను. అంతేకాదు, మరో ఇద్దరు పిల్లలకి తల్లినయ్యాను."

"అవునా! మీకు పెళ్లయిందా?" వ్యాఖ్యాతతో పాటు సుధామయి దంపతులు కూడా నిర్ఘాంత పోయారు జనని మాటలకి.

"ఏం? మీరు సంపాదించిన నా ప్రొఫైల్‌లో ఇది లేదా?" నవ్వేసింది జనని.

బిక్కమొహం వేసింది వ్యాఖ్యాత.

"మరేం లేదు. తల్లులు వదిలేసిన మరో ఇద్దరికీ తల్లిగాని తల్లిని అయ్యాను. వాళ్లని బడిలో చేర్చేటప్పుడు మరో సమస్య. 'తండ్రెవరు?' అని. తల్లి, తండ్రి ఇద్దరూ నేనే అని నిరూపించుకోవడానికి మళ్లీ పోరాటం తప్పలేదు. గెలిచాననుకోండి."

"ఒక్కటి చెప్పండి. మీకు పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదా మేడం? ఎవ్వరూ ముందుకు రాలేదా? మీరే వద్దనుకున్నారా?"

"అదో ఎపిసోడ్. చాలా మంది ముందుకొచ్చారు. నా మీద జాలి, పిల్లల మీద సానుభూతి, నా సంస్థల పట్ల ఆకర్షణ.. వీటిలో వేటి కోసం వాళ్లు నన్నూ, నా సంసారాన్నీ అంగీకరిస్తున్నారో నేను అంచనా వేయలేకపోయాను. అయినా, పెళ్లెందుకు? చక్కని సంసారం, చల్లని సంతానం. ఆ తరువాత ఒకరికొకరు ఆసరా! అంతేగా? ఇవన్నీ, నాకు పెళ్లి కాకుండానే అమిరాయి. నేను స్థాపించిన సంస్థ 'స్వేచ్ఛ'లో పాతిక మంది తల్లులున్నారు. అందరూ మగాడి మోసానికి బలైన వాళ్లే! మేం వాళ్లని ధైర్యంగా, స్థైర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేలా తీర్చిదిద్దాం. ఇక 'అమ్మ' సంస్థ నిరాదరణకు గురయిన పిల్లలకి సరైన శిక్షణని, పోషణని ఇస్తోంది. నాతో పాటు నడుస్తున్న నా నలుగురు మిత్రుల, నా ఆశయాన్ని ఆదరిస్తున్న స్వచ్ఛంద సంస్థల సహకారం ఇంతింతా అని చెప్పలేను. నిజానికి ఈ పద్మశ్రీ వాళ్లదే!" జనని కళ్లు వర్షిస్తున్నాయి.

అసంకల్పితంగా, కన్న కూతురికి రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు మధుసూదన్.

"అయ్యో! సందేశాలిచ్చేంత గొప్ప వ్యక్తిని కాదు. మనిషి మనిషిగా జీవించాలన్న ఆశ నాది. ఒంటరి తల్లులకు గౌరవంగా బ్రతికే అవకాశం రావాలి. వారి పిల్లలకి భవిష్యత్తు ఉందన్న భరోసా కావాలి. అప్పుడే అనాథ అన్న పదం అన్ని నిఘంటువుల నుంచీ తొలగుతుంది. ఊపిరున్నంతవరకూ ఆ లక్ష్యం కోసమే పని చేస్తాను." ప్రేక్షకుల వైపు తిరిగి నమస్కరించి, స్పష్టంగా చెప్పింది జనని.



"ఆఖరుగా....మీ సందేశం?"

"అయ్యో! సందేశాలిచ్చేంత గొప్ప వ్యక్తిని కాదు. మనిషి మనిషిగా జీవించాలన్న ఆశ నాది. ఒంటరి తల్లులకు గౌరవంగా బ్రతికే అవకాశం రావాలి. వారి పిల్లలకి భవిష్యత్తు ఉందన్న భరోసా కావాలి. అప్పుడే అనాథ అన్న పదం అన్ని నిఘంటువుల నుంచీ తొలగుతుంది. ఊపిరున్నంతవరకూ ఆ లక్ష్యం కోసమే పని చేస్తాను." ప్రేక్షకుల వైపు తిరిగి నమస్కరించి, స్పష్టంగా చెప్పింది జనని.

చెమర్చిన కళ్లతో ఒకరిని ఒకరు అభినందించుకున్నారు సుధామయి, మధుసూదన్‌లు..

* * *

"నీ ఉన్నతిని చూస్తున్న మేమెంత సంతోషంగా ఉన్నామో తెలుసా తల్లీ! మా మీద కోపం లేదు కదూ...." తండ్రి మాటలకి నవ్వింది జనని.

"మీకు నేను థాంక్స్ చెప్పాలి నాన్నా, ఆ రోజు ఇంట్లో నుంచీ బయటికి వచ్చే పరిస్థితి మీరు కల్పించక పోయి ఉంటే, లోకం తెలియని చాలా మంది అమ్మాయిల్లాగే జీవితం రంగుల కల అని నమ్ముతూ ఉండేదాన్ని. కంటేనే కాదు అమ్మ, దయ గల హృదయం ఉన్న ప్రతి అమ్మాయి 'అమ్మే' అని తెలిసేది కాదు. అన్నట్లు, నాన్నా నాకు తెలియదని నువ్వు అనుకుంటున్న నిజం ఒకటి చెప్పనా!"

గుండెలు వేగంగా కొట్టుకున్నాయి దంపతులకి.

"చెప్పనా నాన్నా!" అడిగింది జనని.

"ఊ" అన్నాడు మధుసూదన్.

"నువ్వూ అనాథవే నాన్నా...."

అదిరి పడ్డాడు మధుసూదన్.

భార్య వంక భయంగా చూసాడు.

"పెళ్లయినప్పుడు బామ్మ, తాతయ్య భిలాయ్‌లో ఉన్నారట. చాలా రోజులు వాళ్లకి పిల్లల్లేరట. ఒక రోజు తాతయ్య రాత్రి షిఫ్ట్ పూర్తి చేసి ఇంటికొస్తుంటే, ఏడుస్తున్న నువ్వు తుప్పల్లో దొరికావట. తెచ్చి పెంచుకున్నారట.. మరో ఉద్యోగం వెతుక్కుని సికింద్రాబాదొచ్చి, 'నువ్వు వాళ్ల బిడ్డవే' అని అందరికీ చెప్పారట. నువ్వు దొరికిన వేళా విశేషం, చిన్నాన్న, అత్తా వెంట వెంటనే కలిగారట వాళ్లకి. నిజం కాదా నాన్నా?"

అవాక్కయ్యాడు మధుసూదన్.

తనకి తప్ప ఎవరికీ తెలియని రహస్యం ఇది. ఎలా తెలిసింది?

సుధామయి ప్రశ్నార్థకంగా చూస్తోంది.

"ఈ విషయం బామ్మ చెప్పింది నాన్నా! మిమ్మల్ని వాళ్లు తెచ్చుకోకపోతే, పెంచి పెద్ద చేయకపోతే ఈ రోజు అక్కా, నేను పుట్టే వాళ్లమా? ఇన్ని పురాణాలు చదివారు మీరు! శకుంతల, కర్ణుడు లాంటి వారిని ఎవరో ఒకరు పెంచుకోకపోతే పురాణాలే లేవుగా? ఆలోచించండి నాన్నా!"

తల వంచుకున్నాడు మధుసూదన్. ★



ప్రపంచ మహిళా క్రికెట్‌లో మిథాలీ రాజ్ శకం ముగిసింది. న్యూజిలాండ్ వేదికగా జరిగిన 2022 మహిళా వన్డే ప్రపంచకప్ పోరులో భారతజట్టు లీగ్ దశ నుంచే నిష్క్రమించడంతో మిథాలీ 23 సంవత్సరాల క్రికెట్ ప్రస్థానానికి తెరపడింది. భారత మహిళా క్రికెట్‌కు సుదీర్ఘకాలం సేవలు అందించిన బ్యాటర్ మిథాలీరాజ్. 14 సంవత్సరాల చిరుప్రాయంలో భారతజట్టులో చోటు సంపాదించి 39 సంవత్సరాల లేటు వయసు వరకూ కొనసాగడం ద్వారా రికార్డుల మోత మోగించడమే కాదు, సరికొత్త చరిత్ర సృష్టించింది.

# మహిళా క్రికెట్‌లో మిథాలీ శకం!

రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌లో జన్మించి హైదరాబాద్‌లో ఎదిగిన మిథాలీ భరతనాట్యం నృత్యకారిణి కాబోయి అంతర్జాతీయ మహిళా క్రికెటర్‌గా ఎన్నో రికార్డులు సాధించింది. మహిళా క్రికెట్‌కు ఏమాత్రం ఆదరణ, ప్రోత్సాహం లేని రోజుల్లో అరంగేట్రం చేసి ఆటనే జీవితంగా, శ్వాసగా మలచుకొంది. తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ కోసం వివాహాన్ని, వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టింది. క్రికెట్ మూడు విభాగాలలోనూ భారత మహిళా దిగ్గజ క్రికెటర్‌గా గుర్తింపు పొందింది. ఆటుపోట్లను ఎదుర్కొని నిలదొక్కుకోవడమే కాదు, 22 సంవత్సరాల పాటు అంతర్జాతీయ క్రికెట్లో కొనసాగిన మాస్టర్ సచిన్ టెండుల్కర్ రికార్డును మిథాలీ తెరమరుగు చేసింది. 23 సంవత్సరాలపాటు అంతర్జాతీయ క్రికెట్లో కొనసాగిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పింది.

**6 ప్రపంచ కప్‌లు.. 2 రన్నరప్ ట్రోఫీలు..**

1999 ప్రపంచకప్‌లో పాల్గొన్న భారతజట్టులో సభ్యురాలిగా ఉన్న మిథాలీకి మ్యాచ్ ఆడే అవకాశం దక్కలేదు. అయితే, ఇంగ్లండ్ వేదికగా 2000 సంవత్సరంలో జరిగిన ప్రపంచకప్ ద్వారా అరంగేట్రం చేసింది. ఇక ఆ తరువాత మరి వెనుదిరిగి చూసింది లేదు. 2000 నుంచి 2022 వరకూ మొత్తం ఆరు ప్రపంచకప్ టోర్నీలలో పాల్గొన్న ఘనత మిథాలీకి మాత్రమే దక్కుతుంది. 2005లో భారతజట్టు పగ్గాలు చేపట్టిన మిథాలీ నాయకత్వం లోనే రెండుసార్లు (2005, 2017) భారతజట్టు ప్రపంచకప్ ఫైనల్స్ చేరింది. అయితే రన్నరప్ ట్రోఫీలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ప్రపంచ కప్‌లో వరుసగా ఏడు అర్ధశతకాలు సాధించడంతో పాటు.. వెయ్యికి పైగా పరుగులు సాధించిన తొలి భారత, మహిళా క్రికెటర్లలో ఐదవ బ్యాటర్‌గా రికార్డుల్లో చేరింది. అత్యంత చిన్న వయసులో ప్రపంచకప్ హాఫ్ సెంచరీ, అత్యంత పెద్ద వయసులో ప్రపంచకప్ అర్ధశతకం సాధించిన బ్యాటర్ రికార్డులు మిథాలీ పేరుతోనే నమోదు కావడం విశేషం. ఈ రెండు రికార్డులు దక్షిణాఫ్రికా ప్రత్యర్థిగానే సాధించడం మరో అరుదైన ఘనతగా మిగిలిపోతుంది.

మహిళా వన్డే క్రికెట్‌కు మరోపేరు మిథాలీ. పలు అరుదైన ప్రపంచ రికార్డులు మిథాలీ పేరుతోనే ఉన్నాయి. 1999 జూన్ 26న అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అడుగుపెట్టిన మిథాలీ వన్డే కెరీర్ ఇప్పుడు 22 ఏళ్ల 250 రోజులు దాటింది. వన్డేల్లో 7 వేల పరుగులు, క్రికెట్ మూడు ఫార్మాట్లలో కలసి 10వేల పరుగుల మైలురాయిని చేరిన తొలి మహిళగా కూడా మిథాలీ పేరుతోనే ప్రపంచ రికార్డులు ఉన్నాయి.

మిథాలీ రాజ్ ఇప్పటివరకు 12 టెస్టుల్లో 699 పరుగులు, 232 వన్డేల్లో 7805 పరుగులు, 89 టీ20ల్లో 2364 పరుగులు సాధించింది. టెస్టుల్లో ఓ శతకం, వన్డేల్లో ఏడు శతకాలు ఆమె పేరుతో ఉన్నాయి. వరుసగా 111 వన్డేలు ఆడిన తొలి మహిళా క్రికెటర్ కూడా మిథాలీ మాత్రమే. ఆరు ప్రపంచకప్ టోర్నీలలో భారత్‌కు ప్రాతినిథ్యం వహించినా ఒక్కసారీ తన జట్టును విజేతగా నిలుపలేకపోడం మిథాలీ కెరియర్‌లో పెద్దవెలితిగానే మిగిలిపోతుంది.

**అవార్డులు.. రివార్డులు..**

భారతీయ రైల్వేలో ఉన్నత అధికారి పదవిలో కొనసాగుతున్న మిథాలీ క్రికెట్‌నే నమ్ముకోడం ద్వారా కోట్ల రూపాయలు ఆర్జించగలిగింది. ఇక 2003లో అర్జున పురస్కారం, 2015లో పద్మశ్రీ, 2017లో బీబీసీ 100 ఉమెన్, ప్రతిష్టాత్మక విజ్ డెన్ అత్యుత్తమ మహిళా క్రికెటర్ అవార్డు, 2021లో దేశ అత్యున్నత క్రీడాపురస్కారం ఖేల్‌రత్న మిథాలీని వరించాయి. క్రికెట్ కోసం వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసిన మిథాలీ తన రిటైర్మెంట్ జీవితాన్ని సైతం భారత మహిళా క్రికెట్ కోసమే ఉపయోగించే అవకాశాలు లేకపోలేదు. మొత్తం మీద ఓ ప్లేయర్‌గా క్రికెట్ నుంచి పరిపూర్ణ రిటైర్మెంట్ తీసుకొంటున్న మిథాలీరాజ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే మరి! ★



**క్రీడా కృష్ణ, 84668 64969**
సీనియర్ జర్నలిస్ట్

# మీ జన్మభూమికి మీరు

నిర్మల జలాలతో, ఒక పక్క శ్రీపర్వత అందాలతో, మరో పక్క షాలిమార్ బాగ్, నిషాత్ బాగ్ పేరుతో పిలిచే మొగల్ గార్డెన్స్ సోయగాలతో కళ్లు చెదిరే సౌందర్యంతో దర్శనమిస్తూ ఉంటుంది దాల్. శ్రీనగర్ నడిబొడ్డున ఉంది ఆ దాల్ సరస్సు. శంకర భగవత్పాదులు ప్రతిష్టించిన అమ్మవారు శ్రీపర్వతం మీద కొలువై ఉన్నది. అక్కడ నుంచి దాల్‌ను చూడడం గొప్ప సౌందర్యాత్మక అనుభవం. సందర్శకుల కోసం సరస్సులో ఒక పక్కగా రంగు రంగుల మహా రాజహంసల్లా నిలిచి ఉండే వందలాది హౌస్‌బోట్లు. 18 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న సరస్సులో షికారీ పేరుతో తిరిగే అలంకరించిన ప్రత్యేకమైన నావలు, ఎన్నో రంగుల పూలను మోసుకొచ్చే నావలు.. కశ్మీర్‌ను భూతల స్వర్గమని ఎందుకంటారో చెప్పక చెబుతాయి. ఆ సరస్సు ఒడ్డునే ఉంది హరి పర్వతం. అక్కడ వెలసిన మాతా శారికాదేవికి 32 సంవత్సరాల తరువాత మళ్లీ కశ్మీరీ పండిత్‌లు, హిందువులు భక్తిగా ఏప్రిల్ 1, 2, 3 తేదీలలో పూజలు చేసుకున్నారు. కశ్మీర్ హిందూ పంచాంగంలో తొలిరోజును నవ్రహ పేరుతో భక్తిప్రపత్తులతో ఆ పూజ నిర్వహిస్తారు. కానీ 1989-1990 నాటి పండిత్‌ల ఊచకోత తరువాత ఆ అమ్మవారికి ఇంతమంది పండిత్‌లు, హిందువులు కలసికట్టుగా పూజలు చేయలేదు. నిజమే, అప్పటి నుంచి వారి జీవితంలో చీకటి యుగం ప్రారంభమైంది.

శ్రీనగర్‌లో పలుచోట్ల నవ్రహ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. '1990లో జరిగిన ఊచకోతలో మా అమ్మానాన్నా ఇద్దరూ చనిపోయారు. అయినా కశ్మీరమే నా జన్మభూమి.' అన్నాడు ఆ ప్రాంతంలోని హబ్బా కాదల్‌కు చెందిన ఓ పండిత్. జన్మభూమి మీద కశ్మీరీ పండిత్‌లకు, ఇతర హిందువులకు ఉన్న అవ్యాజమైన అనురాగం ఇప్పటికైనా బయటి ప్రపంచానికి తెలిసి వచ్చింది. అది ది కశ్మీర్ ఫైల్స్ సినిమా చేసిన మహోన్నతమైన సేవ. ఈ చలనచిత్రం ఇప్పుడు ప్రపంచ సంచలనం. ఎన్నో దేశాలు ఆ సినిమా ద్వారా పండిత్‌ల మీద జరిగిన ఘోరాన్ని ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాయి. కశ్మీర్ లోయ మీద పండిత్‌లకు, హిందువులకు హక్కు ఉన్న మాట కాదనలేనిదన్న ఒక వాదన బలం పుంజుకుంది. భట్ వంటి ఇంటి పేర్లు ముస్లింలలో, హిందువులలోను కూడా ఉంటాయి. దానర్థం ఏమిటి? ఆ సినిమాలోనే పుష్కర్‌నాథ్ పండిత్ మనవడికి చెప్పినట్టు,'పీక మీద కత్తిమొన పెట్టి మతం మార్చారు.'

ఎన్ని ఇక్కట్లు పడినా, ఎందరిని కోల్పోయినా జన్మభూమి మీద భక్తి వీడని పండిత్‌ల నిబద్ధత శ్లాఘనీయం. పండిత్‌లకు రాజకీయ, సామాజిక, ఆర్థిక పునరావాసం కల్పించాలని రాజ్యసభలో ఏకైక పండిత్ వర్గ సభ్యుడు ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది ఆహ్వానించదగిన పరిణామం.


మోహన్‌జీ భాగవత్

'కశ్మీర్ పండిత్‌లు బయటకు పోవాలని ఎవరూ ఒత్తిడి చేయలేరు. ఆ ప్రయత్నం చేసిన వారు ఎవరైనా తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి ఉంటుంది.' ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ చాలక్ పూజనీయ మోహన్‌జీ భాగవత్ చేసిన హెచ్చరిక ఇది. కశ్మీరీ పండిత్‌లను ఉద్దేశించి నవ్రహ ఉత్సవాలలో భాగంగా మోహన్‌జీ ఏప్రిల్ 3న వర్చువల్‌గా మాట్లాడారు. మూడురోజుల నవ్రహ ఉత్సవాలను ఆర్‌ఎస్‌ఎస్ మద్దతుతో నడిచే సంజీవని శారదా కేంద్రం నిర్వహించింది. ఈ ఉత్సవాల నిర్వహణ వెనుక పెద్ద ఆశయమే ఉంది. 'త్యాగ, శౌర్యదినం' అని వీటికి పేరు పెట్టారు. కశ్మీరీ హిందువులు జరుపుకునే ఈ సంవత్సరాది పండుగకు ఆ సమాజం మొత్తం జన్మభూమిని దర్శించుకోవాలన్న నిబద్ధతతో ఉండాలనేది కూడా ఆశయాలలో ఒకటి. అలాగే తమ స్వస్థలాలకు తిరిగిరావాలన్న సంకల్పం కూడా ఈ పండుగ వేళ తీసుకుంటారు. తమ తల్లివేరు దగ్గరకు తిరిగి చేరుకుంటామని కశ్మీరీ హిందువులంతా నవ్రహ సందర్భంగా ప్రతిజ్ఞ తీసుకుంటారని కూడా నిర్వాహకులు చెప్పారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఉత్సవంలోనే ఆర్‌ఎస్‌ఎస్ అధినేత ప్రసంగించారు. వచ్చే సంవత్సరానికల్లా తమ మాతృభూమికి చేరుకుంటారని, అందుకు ఆ సమాజమంతా బలంగా సంకల్పించుకోవాలనీ, అంతేకాకుండా తమ వర్గాన్ని భవిష్యత్తులో మరొకసారి ఎవరూ పెకలించలేని రీతిలో అక్కడ స్థిరపడాలని మోహన్‌జీ పిలుపునిచ్చారు.

పండిత్‌ల దుస్థితిని కళ్లకు కడుతున్న 'ది కశ్మీర్‌ఫైల్స్' చలనచిత్రం వలసపోయిన వారి కడగండ్లను చిత్రించడమే కాదు, మొత్తం భారతీయ సమాజాన్ని కదిలించిందని మోహన్‌జీ చెప్పారు. 2011లో పండిత్‌లు కశ్మీర్ లోయకు తిరిగి వెళ్లాలన్న ప్రయత్నం జరిగింది గాని, అప్పటి కంటే ఇప్పుడు తరలి వెళ్లడానికి మంచి అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 తరువాత ఆ రాష్ట్రంలో మార్పు వచ్చిన మాటను ఎవరూ కాదనలేరు. కాదంటున్నవారు ఈ దేశంలో లేకపోలేదు. అదంతా హిపోక్రసి. ముస్లిం బుజ్జగింపు. ఇంకా చెప్పాలంటే కరుడగట్టిన హిందూ ద్వేషం. అయినా ది కశ్మీర్ ఫైల్స్ అభూత కల్పన అని ఎవరూ చెప్పలేక పోతున్నారు. అర్ధసత్యాలని బుకాయిస్తున్నారు.

జమ్ముకశ్మీర్ శాంతివేదిక నిర్వహించిన నవ్రహ ఉత్సవంలో బీజేపీ నాయకుడు డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని విషయాలు వెల్లడించారు. అసలు కశ్మీర్‌లో ముస్లింలు, పండిత్‌లు వేర్వేరు కాదన్నారాయన. నిజానికి కాలక్రమంలో వేలాదిమంది హిందువులను, ముఖ్యంగా పండిత్‌లను బలవంతంగా



మతాంతరీకరణ చేశారు. తమ తోటివారినే కశ్మీరీ ముస్లింలు చంపారని ఆయన భావం. అలాగే ఆనాటి పండిత్‌ల వలసకు అసలు కారణం నాటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, ఆయన మంత్రివర్గంలో హోంమంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ అని స్వామి చెబుతున్నారు. అంటే ఇందుకు మొత్తం బాధ్యతను నాటి ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాది మాత్రమే

# వెళ్లండి!

కాదని ఆయన అభిప్రాయంగా కనిపిస్తున్నది.

ఆనాడు దేశంలో సంచలనం సృష్టించిన ముఫ్తీ కుమార్తె రుబియా అపహరణ ఉదంతాన్ని కూడా స్వామి గుర్తు చేసుకున్నారు. అయితే ఇంతవరకు రుబియా ఎలా ఉన్నదో ఎవరికీ తెలియదని ఆయన అన్నారు. అపహరణకు గురైన రుబియాను విడిపించడానికి నాటి ప్రభుత్వం కొందరు జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ ఉగ్రవాదులను విడుదల చేయవలసి వచ్చిందని అన్నారు. తాను చంద్రశేఖర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండగా, నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు సైఫుద్దీన్ సౌజ్ కుమార్తెను కూడా జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ ఉగ్రవాదులే అపహరించారని, కానీ మేము ఏ ఉగ్రవాదిని విడుదల చేయలేదని, చివరకి ఉగ్రవాదులే ఆ అమ్మాయిని ఆటోలో తీసుకువచ్చి విడిచివెళ్లారని గుర్తుచేసుకున్నారు స్వామి. కశ్మీర్ ఫైల్స్ సినిమా తాను ఇంకా చూడలేదని, కానీ ప్రజాస్వామ్యంలో ఒక చిత్రాన్ని ఎలా నిషేధిస్తారని ఆయన ప్రశ్నించారు. అలాగే ఆర్టికల్ 370 గురించి మాట్లాడుతూ.. మళ్లీ కొన్ని ప్రత్యేక హక్కులను కట్టబెడుతూ ఆ అధికరణ తిరిగి వస్తుందని కశ్మీర్ ప్రజలు అనుకోవద్దనీ, దానిని మరచిపోవడం మంచిదని చెప్పారు.

కాస్త వేచి ఉంటే ఇంకొన్ని వాస్తవాలు బయటపడతాయని కూడా ఆశించవచ్చు. కశ్మీర్ ఫైల్స్ సినిమా అబద్ధాల పుట్ట అని కొందరు కాంగ్రెస్ నాయకులే కారుకూతలు కూస్తుంటే అదే పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు వివేక్ తన్ఖా పండిత్‌ల సామాజిక, రాజకీయ, ఆర్థిక పునరావాసానికి ఉద్దేశించిన బిల్లును ఏప్రిల్ 1న రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఇది ప్రైవేటు మెంబర్ బిల్లు. వివేక్ తన్ఖా రాజ్యసభలో ఉన్న ఏకైక కశ్మీరీ పండిత్. ఈ బిల్లు పేరు 'కశ్మీరీ పండిత్ రికోర్స్, రిస్టిట్యూషన్, రిహ్యాబిలిటేషన్, అండ్ రీసెటిల్‌మెంట్ బిల్ – 2022'. అన్యాక్రాంతమైపోయిన పండిత్‌ల ఆస్తులు ఇప్పించడం, వారికి దూరమైన సంస్కృతికి వారిని మళ్లీ చేరువ కావించడం, వారి వారసత్వ సంపదను కాపాడడం ఈ బిల్లు ఉద్దేశం. అలాగే పునరావాసం, భద్రతలను కూడా ఈ బిల్లు కోరుతోంది. పండిత్‌ల ప్రయోజనాల గురించి సిఫారసులు చేయడానికి 21 మంది ప్రతినిధులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కూడా వివేక్ తన్ఖా కోరుతున్నారు.



డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి



వివేక్ తన్ఖా

పండిత్‌ల ఊచకోత మీద జ్యుడిషియల్ ట్రిబ్యునల్‌ను కూడా నియమించాలని ఈ బిల్లు ద్వారా వివేక్ కోరుతున్నారు. పండిత్‌లు తిరిగి స్వస్థలానికి వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసినదేమీ లేదని ఈ బిల్లును ప్రవేశపెట్టిన కాంగ్రెస్ సభ్యుడే ఆరోపించడం విశేషం. ఇదే విమర్శ బీజేపీ కూడా చేసింది. కాగా, తాను ప్రవేశపెడుతున్న ఈ బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వాలని వివేక్ తన్ఖా విజ్ఞప్తి చేశారు. 1990 ఊచకోతలో వివేక్ తన్ఖా కుటుంబం కూడా చెల్లాచెదురయింది.

వివేక్ అగ్నిహోత్రి ఇస్లామోఫోబియా కోసమే ఈ సినిమా నిర్మించారని చాలామంది ఉదారవాదులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టుక్డే టుక్డే గ్యాంగ్ ఆప్తులైన ప్రముఖులు, కేజ్రీవాల్ వంటి విద్రోహపు నాయకులే ఈ మాట అంటున్నారు. కనీస మానవత్వాన్ని కూడా మరచిపోయి సినిమాను విమర్శించడం ద్వారా పండిత్‌ల కడగండ్లను కూడా అవహేళన చేస్తున్నారు. ఇంతకీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముస్లిం దేశమే. అక్కడ కశ్మీర్ ఫైల్స్‌ను వారం రోజుల పాటు శల్య పరీక్ష చేసి ఒక్క కత్తిరింపును కూడా సూచించకుండా విడుదల చేయడానికి అనుమతించారు.

ఇంకెక్కడి ఇస్లామోఫోబియా? కానీ ఈ దేశంలో మతోన్మాదమే ధ్యేయంగా, భారతీయత మీద, హిందుత్వం మీద విషం చిమ్మే ఎస్‌డీపీఐ కశ్మీర్ ఫైల్స్‌ను నిషేధించాలంటూ బ్యానర్లు పట్టుకుని ఊరేగింది. ఎమిరేట్స్‌తో పాటు సింగపూర్ అధికారులు కూడా క్లీన్ సర్టిఫికెట్‌తో సినిమా విడుదలకు అనుమతించారు. అమెరికా ఇంత క్రితమే ఆ చిత్రం విడుదలకు అనుమతించింది. మరుగున పడిన ఒక వాస్తవాన్ని వెండితెర మాధ్యమంగా ప్రపంచం ముందుకు తెచ్చినందుకు దర్శకుడు వివేక్ అగ్నిహోత్రిని ఆకాశానికి ఎత్తుతున్నారు. పండిత్‌ల ఊచకోత గురించి తమకు వివరించవలసిందిగా బ్రిటిష్ పార్లమెంట్ వివేక్ అగ్నిహోత్రినీ, ఆయన సతీమణి, నటి పల్లవీజోషినీ ఆహ్వానించింది. ఏప్రిల్‌లోనే వారు పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు కూడా. ఏమైనా ఈ దేశంలో ముస్లిం మతోన్మాదం సంగతి, అదే సమయంలో హిందువుల, కశ్మీర్ పండిత్‌ల వాస్తవ స్థితి ప్రపంచానికి తెలియడం ఖాయం. అందుకు దోహదం చేస్తున్న కశ్మీర్ ఫైల్స్ రూపకర్తలకు ధన్యవాదాలు చెప్పాలి. దొంగ సెక్యులరిజం, పక్షపాత హక్కుల ఉద్యమాలు, ఉదారవాదం పేరుతో హిందుత్వం మీద దుష్ప్రచారం ఇప్పటికైనా తగ్గితే భారతీయులు సంతోషిస్తారు. ★



మార్చి 19న జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా భారత్ సందర్శనతో మూడున్నర సంవత్సరాల తర్వాత 14వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సు పునరుద్ధరణకు నోచుకుంది. 2019లో గువాహటిలో నిర్వహించతలపెట్టిన సదస్సు సీఏఏ వ్యతిరేక నిరసనల కారణంగా వాయిదాపడింది. కరోనా వల్ల 2020, 2021ల్లో సమావేశాల నిర్వహణ కుదరలేదు. ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిషిదా కాప్ 26 సదస్సులో పాల్గొనేందుకు గ్లాస్‌గో సందర్శించారు. అనంతరం ప్రభుత్వాధినేత హోదాలో తొలిసారిగా భారత్‌లో పర్యటించారు. జపాన్ విదేశాంగమంత్రి హోదాలో కిషిదా చివరిసారి 2015లో భారత్‌ను సందర్శించారు.

# భారత్, జపాన్‌ల దౌత్యబంధం మరిం

రెండు రోజుల పర్యటన భారత్, జపాన్ దేశాల మధ్య 70 సంవత్సరాల దౌత్యపరమైన సంబంధాలకు నిదర్శనంగా నిలిచింది. అతిపెద్ద రాజకీయ భౌగోళిక ఉపద్రవం నెలకొన్న నేపథ్యంలో ఈ పర్యటన ఆసక్తి కలిగించింది. ఉక్రెయిన్ విషయంలో ఇతర క్వాడ్ భాగస్వాములకు భిన్నంగా భారత్ తటస్థ విధానాన్ని అవలంబించింది. అదే విషయమై యూఎన్ ఓటింగ్‌కు తాను గైర్హాజరు కావడాన్ని గట్టిగా సమర్థించుకుంది. కిషిదా పర్యటన వెనుక కీలకమైన అంశాల్లో ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ ఒకటిగా వ్యూహకర్తలు భావిస్తున్నారు. జపాన్ చీఫ్ కేబినెట్ సెక్రటరీ సైతం అదే సంకేతాన్ని ఇచ్చారు. ఏకాభిప్రాయానికి చేరుకోవడంలో ఉభయ దేశాలు విఫలం కావడంతో ఉక్రెయిన్ అంశం అత్యంత ముఖ్యమైనదిగా రూపుదాల్చింది. రష్యాపై విపరీతమైన ఆంక్షలు విధించడంలో అమెరికా వైఖరికి జపాన్ వెన్నుదన్నుగా నిలిచింది. చర్చలతోనే సమస్య పరిష్కారమవుతుందనే వైఖరిని భారత్ దృఢంగా వ్యక్తపరుస్తున్నది. అదే సమయంలో ఉక్రెయిన్‌కు మూడు విడతలుగా మానవీయ సాయాన్ని పంపించింది.

క్వాడ్ భాగస్వాములైన జపాన్, ఆస్ట్రేలియాతో వరుసగా రెండు శిఖరాగ్ర సదస్సుల నిర్వహణకు తోడు, రష్యా దురాక్రమణపై 'వణికిపోతున్న' భారత్ అంటూ ప్రెసిడెంట్ బైడెన్ చేసిన వ్యాఖ్యలతో రష్యాపై విధించిన ఆంక్షలకు ఆమోదం తెలపాలని భారత్‌ను పశ్చిమ దేశాలు ఆకాంక్షిస్తున్నట్టుగా అవగత మవుతున్నది. భారత్ ఒక పటిష్టమైన దౌత్య సమతూకాన్ని పాటిస్తూనే తన వైఖరికి అనుకూలంగా జపాన్, ఆస్ట్రేలియాలకు నచ్చచెప్పడంలో విజయ వంతమైనది. 'ఉక్రెయిన్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న ఘర్షణ, మానవీయ సంక్షోభం పట్ల ప్రధాన మంత్రులు తీవ్రమైన ఆందోళనలు వ్యక్తంచేశారు. అదే సమయంలో దాని గురించి పరిణామాలు, ప్రత్యేకించి ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తలెత్తే విపరి ణామాలను అంచనా వేశారు. యూఎన్ చార్టర్, అంతర్జాతీయ న్యాయం, దేశాల తాలూకు సార్వ భౌమత్వం పట్ల గౌరవం, ప్రాంత సమైక్యత ప్రాతి పదికగా వర్తమాన అంతర్జాతీయ వ్యవహారాలు ఉండాలని వారు వక్కాణించారు. తక్షణం హింసను నిలిపివేయాలనే పిలుపును పునరుద్ఘాటించారు. సంక్షోభాన్ని పరిష్కరించడంలో చర్చలు, దౌత్య పరమైన పంథా మినహా మరో ప్రత్యామ్నాయం లేదని వారు స్పష్టంచేశారు' అని వార్షిక శిఖరాగ్ర సదస్సులో చేసిన ఉమ్మడి ప్రకటన పేర్కొంది.

తన మిత్రపక్షమైన జపాన్ ద్వారా ఐరోపా సెక్యూ రిటీ ఫ్రేమ్ వర్క్ పట్ల భారత్ స్పందనను తెలుసుకోవ డానికి అమెరికా మొగ్గుచూపింది. అదే సమయంలో పటిష్టమైన ఆర్థిక సహకారంవైపు సదస్సు దృష్టి పెట్టేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమయోచితంగా వ్యవహరించారు. ఉక్రెయిన్ తరహా పరిస్థితి ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఉత్పన్నంకాని విధంగా ఉభయ దేశాలు పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాంతానికి ఉమ్మడి ముప్పు గురించి నేతలు చర్చించారు. ఉమ్మడిగా ఎదుర్కొంటున్న ఆందోళన లను వ్యక్తం చేశారు. 'నియమాలకు లోబడిన నిలకడైన, సౌభాగ్యవంతమైన ప్రపంచం యథాతథ స్థితిని ఏకపక్షంగా మార్చడం లేదా బలగాలను వినియోగిస్తామని బెదిరింపులకు పాల్పడకుండా అంతర్జాతీయ న్యాయానికి లోబడి వివాదాలకు శాంతియుతమైన పరిష్కారాన్ని అన్ని దేశాలు ఆకాంక్షించాల్సిన అవసరం ఉంద'ని ఉభయ దేశాలు పేర్కొన్నాయి. ఈ ప్రాంతంలో చైనా దుందుడుకు వైఖరి పట్ల వ్యతిరేకతను ప్రతిబింబిస్తున్నట్టుగా 'సైనిక ప్రాబల్య ఉపసంహరణ, స్వీయ సంయమనం తాలూకు ప్రాముఖ్యత'ను వారు నొక్కి వక్కాణించారు. చైనా బల ప్రదర్శన పట్ల యుఎస్ ఇండో-పసిఫిక్ కమాండర్ అడ్మిరల్ జాన్ సీ అక్విలినో వెలిబుచ్చిన ఆందోళనలను ఈ ప్రకటన మరింత బలపరిచింది. 'వివాదాస్పద దక్షిణచైనా సముద్రంలోని ఏడు ద్వీప కల్పాల్లో కనీసం మూడింటిని తన సైనిక బలగాలతో చైనా నింపివేసింది. యాంటి-షిప్, యాంటి-ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ సిస్టమ్స్, లేజర్, జామింగ్ ఎక్విప్‌మెంట్, ఫైటర్ జెట్ విమానాలను మోహరింప జేయడం ద్వారా సమీపంలోని అన్ని దేశాలకు ముప్పుకలిగించే చర్యలకు చైనా పాల్పడుతున్నది' అని ఆయన పేర్కొన్నారు.

రష్యా పట్ల బైడెన్ వైఖరి యావత్ ప్రపంచాన్ని ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక దురాక్రమణ నుంచి దృష్టి మళ్లించిన తరుణంలో ఈ ప్రాంతానికి భద్రతాపరమైన ముప్పును భారత్ ప్రధానంగా ప్రస్తావించింది. ఇండో-పసిఫిక్‌ని స్వేచ్ఛాయుతమైన ప్రాంతంగా చేయడంలో తనకు గల నిబద్ధతను పునరుద్ఘాటించింది. దక్షిణచైనా ప్రాంతంలో సంబం ధిత దేశాల ప్రవర్తనా నియమావళి అమలు, అంతర్జా తీయ న్యాయపోరాటం, మరీ ముఖ్యంగా UNCLOS కు లోబడి దక్షిణచైనా సముద్రంలో ప్రభావితమైన ప్రవర్తనా నియమావళి సత్వర రూపకల్పనకు భారత్ పిలుపునిచ్చింది. ఇండో-పసిఫిక్ సముద్రం విషయంలో మోదీ అనుసరిస్తున్న చొరవను (IPOI) జపాన్ ప్రధాని కిషిదా స్వాగతించారు. IPOI, స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో-పసిఫిక్ (FOIP) మధ్య గొప్ప సహకారాన్ని ప్రతిపాదించారు. బహిరంగతత్త్వం, న్యాయ నియమావళి, స్వాతంత్ర్యం, పారదర్శకత, సమ్మిళితత్త్వంతో కూడుకున్న FOIP దృక్కోణాన్ని ప్రభావితంగా నిలిపి ఉంచడంలో ASEAN తాలూకు ఐక్యత, కేంద్రీయతకు పటిష్టమైన మద్దతును ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. 'ఇండో-పసిఫిక్ (AOIP)పై ASEAN దృక్కోణం'ను

బలపరిచారు.

కరోనా మహమ్మారి ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను పెద్ద దెబ్బతీసింది. అంతర్జాతీయంగా సరఫరా గొలుసును తెంచివేసింది. FOIPలో భాగంగా ఆర్థిక వ్యవస్థలకు ఊపిరిపోసి సంక్షోభం నుంచి వాటి విముక్తి కల్పించేందుకు వాణిజ్యం, పెట్టుబడుల ద్వైపాక్షిక ప్రవాహం ద్వారా తమ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా భారత్, జపాన్ తీర్మానించుకున్నాయి. భారత్ తొలి యెన్ రుణ సాయాన్ని 1958లో అందుకున్నది. జపాన్ నుంచి అధికారిక అభివృద్ధి సాయం (ODA) పొందుతున్న ప్రధాన లబ్ధిదారుల్లో ఒకటిగా భారత్ నిలిచింది.

# త బలోపేతం

FDI అతిపెద్ద ఐదవ వనరుగా జపాన్ ఉంది. 2000 సంవత్సరంలో భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, జపాన్ ప్రధాని యెషిరో మోరి 'భారత్, జపాన్ మధ్య భౌగోళిక భాగస్వామ్యం' నెలకొల్పారు. 2005లో ఉభయ దేశాలు వార్షిక శిఖరాగ్ర సదస్సుల నిర్వహణకు నాంది పలికాయి. 2006లో ప్రధాన మంత్రులు మన్మోహన్ సింగ్, జునిచిరో కొజుమి ఇరు దేశాల మధ్య సంబంధాన్ని 'భౌగోళిక, వ్యూహాత్మక భాగస్వామం' స్థాయికి పెంచారు. 2014లో మోదీ తొలిసారి జపాన్ పర్యటన సందర్భంగా జపాన్ ప్రధాని షింజో అబేతో శిఖరాగ్ర సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక వ్యూహాత్మక, భౌగోళిక భాగస్వామ్యాన్ని వారు ఉన్నతీకరించారు. తదనుగుణంగా, భారత్‌లో ఐదు సంవత్సరాల కాలానికి 3.5 ట్రిలియన్‌యన్‌ల పెట్టుబడిని అబే ప్రకటించారు. సులభతరమైన వాణిజ్య వాతావరణం నెలకొల్పడంలో భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలను పరిగణనలోకి తీసుకున్న కిషిదా.. భారత్‌లో ఐదేళ్ల కాలానికి ఐదు ట్రిలియన్ యెన్‌ల మేర ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను ప్రకటించారు. MSME, పారిశ్రామిక సహకారాన్ని ప్రోత్సహించే క్రమంలో 2021, నవంబర్‌లో ఇండియా-జపాన్ పారిశ్రామిక పోటీతత్వ భాగస్వామ్యం (IJICP)ను ఇరు దేశాలు ఏర్పాటు చేశాయి.

పునరుద్ధరణీయ, విశ్వసనీయ సరఫరా గొలుసు నిర్మాణంలో చైనాపై ఆధార పడటాన్ని తగ్గించే క్రమంలో 2021 ఏప్రిల్‌లో సరఫరా గొలుసు పునరుద్ధరణీయ చొరవ (SCRI)కు భారత్, జపాన్, ఆస్ట్రేలియా శ్రీకారం చుట్టాయి. ఆర్థిక సహకారం బహుముఖాలుగా బలవత్తరమైనది. ద్వైపాక్షిక సంబంధాల్లో సరికొత్త కదలికలను తీసుకురావడం కోసం సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (CEPA) సమీక్షకు భారత్, జపాన్ ప్రణాళిక చేస్తున్నాయి. CEPAకు చెందిన 7, 13వ ఉపకరణలో సవరణలు చేయడం ద్వారా IJIICP రోడ్ మ్యాప్‌లో భారత్‌కు చెందిన సురిమి చేపను చేర్చే ఆలోచనలో సంబంధిత దేశాలున్నాయి. భారత్-జపాన్ భాగస్వామ్యంలో చురుకైన పెట్టుబడులు కీలకమైనవి. $ 16.95తో ద్వైపాక్షిక వాణిజ్యం సామర్థ్యానికి దిగువన ఉంది. ఒక స్వాగతించాల్సిన చర్య అన్నట్టుగా జపాన్ నుంచి యాపిల్స్ దిగుమతికి భారత్ ఆమోదించింది. అలాగే విధి విధానాలను సడలించడం ద్వారా భారతీయ మామిడిపండ్ల ఎగుమతికి జపాన్ అంగీకరించింది. రక్షణకు సంబంధించిన సహకారాన్ని కూడా ఇరు దేశాలు బలోపేతం చేసుకుంటున్నాయి. 'ధర్మ గార్డియన్', 'మలబార్' లాంటి ద్వైపాక్షిక, బహుముఖ విన్యాసాల ద్వారా భారతీయ సాయుధ బలగాలు, జపాన్‌కు చెందిన స్వీయరక్షణ బలగాల మధ్య సరఫరాలు, సేవలకు సంబంధించిన ఒప్పందం కార్యాచరణకు నోచుకోవడాన్ని ఉభయదేశాలు స్వాగతించాయి. రక్షణరంగంలో తయారీ, సాంకేతిక రంగాల్లో సహకారం, కలసికట్టుగా పనిచేసేందుకు ఉపకరించే సామర్థ్యం కలిగిన ప్రాంతాలను గుర్తించే పనిలో ఉభయ దేశాలు ఉన్నాయి.

ఇరు దేశాలు చేసిన ఉమ్మడి ప్రకటన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని నిర్ద్వంద్వంగా ఖండించింది. అఫ్ఘానిస్తాన్‌లో శాంతి, సుస్థిరతల ఆవశ్యకతను గుర్తించింది. మయన్మార్‌లో ఐదు అంశాలపై సమ్మతి ఒప్పందం అమలు చేయాలని ఉమ్మడి ప్రకటన పేర్కొంది. జీ4లో భాగస్వాములైన భారత్, జపాన్‌లు విస్తరించిన UNSCలో శాశ్వత సభ్యత్వాన్ని కోరాయి. వర్తమాన వాస్తవికతలను ప్రతిబింబించేలా UNSCలో సత్వర సంస్కరణలు చోటుచేసుకోవాలని ఇరు దేశాలు ఆకాంక్షించాయి. భారత్ అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీ (AEF), FOIP పట్ల జపాన్ దృక్కోణానికి మరింత ఊతమిస్తున్నట్టుగా 2017లో యాక్ట్ ఈస్ట్ ఫోరమ్‌ను ఇరు దేశాలు ఏర్పాటు చేశాయి. ఈశాన్య ప్రాంత (NER) అభివృద్ధి, ప్రోత్సాహం కోసం ఆగ్నేయాసియా మధ్య కనెక్టివిటీని మెరుగుపరిచే దిశగా యాక్ట్ ఈస్ట్ ఫోరమ్ పనిచేస్తున్నది. ఆ క్రమంలో మెరుగైన సాగునీరు, వ్యవసాయాధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ అభివృద్ధి ద్వారా వ్యవసాయానికి చేయూత, వైద్య ఆరోగ్య సదుపాయాల మెరుగుదల, స్కిల్ ఇండియా పరిధిలో నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పన, విపత్తుల నుంచి ఉపశమనం, పర్యాటకరంగ అభివృద్ధి, సరికొత్త పునరుద్ధరణీయ ఇంధనం, అటవీ వనరుల వినియోగం, పట్టణప్రాంత అభివృద్ధిలో సహకారంపై AEF దృష్టిని కేంద్రీకరించింది.

కొవిడ్ అనంతరం ప్రపంచంలో నిలకడైన అభివృద్ధి దిశగా భారత్, జపాన్‌లు భాగస్వామ్యాన్ని పునరుద్ధరించుకున్నాయి. విద్యుత్ వాహనాలు (EV), బ్యాటరీలు సహా స్టోరేజీ వ్యవస్థలు, విద్యుత్ వాహనాలను చార్జింగ్ చేసే మౌలిక సదుపాయాల కల్పన, సౌరశక్తి, స్వచ్ఛహరిత హైడ్రోజన్/అమ్మోనియా, పవన శక్తి, శక్తి పరివర్తన ప్రణాళికలపై అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకోవడం, ఇంధన సామర్థ్యం, బొగ్గుపులుసు వాయువు స్వాధీనత, ఉపయుక్తత, నిల్వ (CCUS), కర్బన పునర్ వినియోగం తదితర అంశాల్లో భారత్-జపాన్‌లు స్వచ్ఛ ఇంధన భాగస్వామ్యాన్ని ఆరంభించాయి. నిలకడైన పర్యావరణ, అభివృద్ధి లక్ష్యాలను నెరవేర్చే క్రమంలో 2070నాటికి జపాన్; 2050 నాటికి భారత్ శూన్య కర్బనానికి కట్టుబడ్డాయి. తదనుగుణంగా సరికొత్త, పునరుద్ధరణీయ ఇంధనంపై సహకారాన్ని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. జపాన్ తీసుకువచ్చిన ఆసియా ఖండపు ఇంధన పరివర్తన చొరవ (AETI) అనుసరిస్తున్నట్టుగా కనిష్టస్థాయిలో కర్బనాన్ని వ్యాపింపజేసే రంగాలకు ప్రోత్సాహం, కర్బన ఉద్గారాలను తగ్గించే సురక్షితమైన, సమర్థమంతమైన నూతన సాంకేతికతల ఆవిష్కరణకు ఇరు దేశాలు మొగ్గు చూపుతున్నాయి. 2007లో భారత్-జపాన్ ఇంధన ఒప్పందం పునాదిగా ఇప్పటికే చేపట్టిన పనులు ఈ భాగస్వామ్యం కింద సహకారాన్ని నిర్మిస్తాయి. సైబర్ భద్రతకు సంబంధించి కూడా కీలక ఒప్పందంపై ఇరు దేశాలు సంతకం చేశాయి.

దేశ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యంగా పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వం భౌగోళిక రాజనీతి సంబంధమైన రొంపిలోకి దిగడానికి నిరాకరించింది. ఏదేనీ ఒక కూటమితో జట్టుకట్టడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నది.

అంశాల ప్రాతిపదికగా సంకీర్ణాలు కోరడంలో భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది. ఇటీవల కాలంలో బహుముఖ ఒడంబడికలపై ద్వైపాక్షిక వాణిజ్యం, ఇంధనం, పెట్టుబడి ఒప్పందాలను భారత్ స్థిరచిత్తంతో కుదుర్చుకుంటున్నది. రష్యాపై విధించిన ఆంక్షలకు మద్దతు తెలిపేలా భారత్‌ను ప్రసన్నం చేసుకోవడమే ప్రధాన ఉద్దేశంగా కిషిదా భారత్‌లో పర్యటించినప్పటికీ దివ్యమైన దౌత్యం ద్వారా జపాన్‌తో బహుళ రంగాల్లో సహకారాన్ని భారత్ మరింత పటిష్టపరుచుకున్నది.

అను: మహేష్ ధూళిపాళ్ల



**డా. రామహరిత**



# తాంబూలం

తెల్లని తమలపాకులు మంచివి. సౌమ్యంగా పనిచేస్తాయి. కఫాన్ని, వాతాన్ని హరించి రుచి, సంతోషం, ఆకలిని కలిగిస్తాయి. 'కర్పూరవల్లీ' అనే తమలపాకు అన్నింటికన్నా మంచిది. ఖరీదైనది కూడా! రాజులు, జమీందారులు ఎక్కువగా వాడతారు. కొంచెం ఉప్పగా, ఒగ్రగా ఉంటుంది. జఠరాగ్నిని పెంచుతుంది. రుచిగా ఉండి తేలికగా అరుగుతుంది. కామోద్దీపనకారి. వాత, కఫ దోషాలు పోగొడ్తుంది. ఇవి లేత ఆకులే వాడుకోవాలి. వాడిపోకుండా తడిబట్టలో చుట్టి అట్టేపెట్టుకోవాలి.

**తాంబూల సామగ్రి**

తాంబూలంలో ఏవేవీ వెయ్యాలనే విషయంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచారం ఉంది. కాశీ తాంబూలం, ముంబై తాంబూలం, బెంగాలీ తాంబూలం, బీహారీ తాంబూలం ఇలా దేని ప్రత్యేకత దానిదే! తాంబూల ద్రవ్యాలకు ఒక నియమం లేదు. వివిధ సమయాల్లో వివిధ ప్రయోజనాలకోసం తాంబూలాన్ని ఇస్తారు కాబట్టి వాటి తయారీ కూడా ఆయా సందర్భాలకు తగినదిగా ఉంటుంది. దేవుడికిచ్చే తాంబూలం వేరు, ముత్తయిదువకిచ్చే తాంబూలం వేరు, ప్రియురాలికి ఇచ్చే తాంబూలం వేరు. దేని ప్రయోజనం దానిది.

1.తమలపాకులు, 2. వక్కలు, 3. సున్నము/ముత్యభస్మం. 4. కాచు, 5. పచ్చకర్పూరం, 6. ఏలకులు, 7. లవంగాలు, 8. జాజికాయ, 9. దాల్చినిచెక్క, 10. కస్తూరి, 11. తక్కోలములు (తోక మిరియాలు), 12. అంకోల (ఊడుగ), 13. జాపత్రి, 14. బాదామి, 15. కేసరి (కుంకుమపువ్వు), 16. కొబ్బెర తురుము 17. గసగసాలు, 18. సోంపు 19. చక్కెర 20. పిప్పలి/శొంఠి వీటిలో దొరికినవాటిని, సందర్భాలను బట్టి కలిపి తాంబూలం తయారు చేస్తారు.

**తాంబూల దోషాలు**

తమలపాకు ఔషధం లాంటిది. కాబట్టి పరిమితంగానే వాడుకోవాలి. ఈ సందర్భంగా తమలపాకు నేపథ్యంగా జరిగిన ఒక అధ్యయనం గురించి ప్రస్తావించాలి. రోజుకు 5-10 తమలపాకులను 2 ఏళ్లపాటు తినేవారు తమలపాకులకు డ్రగ్స్ మాదిరిగా బానిసలవుతారని తాజా అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటు కలిగినవారు తాంబూలాన్ని యథేచ్ఛగా వాడకూడదు–తాంబూలాన్ని తయారుచేసేటప్పుడు అతిగా సున్న వేస్తే, రక్తనాళాల మీద, రక్తప్రసారం మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది తమలపాకును తొడిమతో సహా తింటే మహిళల్లో వంధ్యత్వం కలిగే ప్రమాదం ఉందని పరిశోధకులు గమనించారు. తమలపాకు, అందులో వేసే కాచు ఇవి గర్భాశయాన్ని పోషిస్తాయి.



ఆకుల తొడిమ మాత్రం అపకారం చేస్తుంది. తొడిమని తొలగించాల్సిందే!

పోకచెక్కలో పురుగులుంటే గొంతు వ్యాధులు కలుగుతాయి. గోయిటర్ వ్యాధి కూడా వస్తుంది. తమలపాకుల ఈనెల మధ్య చిన్న పురుగులు ఇరికి ఉంటాయి. ఆకుల్ని కడిగి మంచిగుడ్డతో తుడిచి, శుభ్రం చేసుకుని వేసుకోకపోతే నోటికి సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. సున్నంలో సన్న ఇసుక, చిన్నపాటి రాళ్లుంటే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. వక్కని చటుక్కున్న కొరకటం వలన దంతాలకు, కంటికి, చెవులకు హాని కలుగుతుంది. ఆకుల తొడిమిని, చివరిని ఆకు మధ్యలో ఉండే ఈనెని తీసివేసి తాంబూలం వేసుకోవాలి. పగలు గానీ, రాత్రిపూట గానీ నోట్లో తాంబూలాన్ని పెట్టుకుని అలాగే నిద్రపోతే నోట్లో లాలాజలం ఎక్కువగా ఊరి చొంగ కారుతుంది. నోట్లో బాక్టీరియా దోషాలు పెరుగుతాయి. తాంబూలాన్ని పూర్తిగా నమిలి, చన్నీళ్లతో నోరు కడుక్కుని, వీలైతే దంతధావనం చేసుకుని నిద్రపోవాలి.

**తాంబూలం కలిగించే మేలు**

'చారుచర్య' గ్రంథంలో భోజరాజు తాంబూలం గుణాలను చక్కగా వివరించారు. సర్వప్రామాణిక గ్రంథంగా వైద్యపండితులు ఈ 'చారుచర్య' ను భావిస్తారు. చారుచర్య అంటే ఆరోగ్యంగా జీవించే విధానం.

"కటుకీ రససంయుక్తం నాగపత్రం సుశోభనం సుపక్వదళ సంయుక్తం సర్వదోష వివర్జియం/కఫవాతహరం భేది నాగపత్రం ప్రకీర్తితం దీపనం క్రిమిదోషఘ్నం విశదం నిర్మలం లఘు" (భోజ మహారాజు–చారుచర్య)

కారపు ఆకులతో చుట్టిన తాంబూలం శోభస్కరంగా ఉంటుంది. తాంబూలంలో ఆకు, వక్క, సున్నం ఇతర సుగంధ ద్రవ్యాలు కలిసి కారము, వగరు, తీపి, ఉప్పు రుచులతో కూడి ఉంటుంది. సువాసనగా, సుమనోహరంగా ఉంటుంది. వాత, కఫాల్ని హరిస్తుంది. కడుపులో నులిపురుగుల్ని చంపుతుంది. సుఖ విరేచనానికి దోహదం చేస్తుంది.

*మనసో హర్షణం శ్రేష్ఠం రతిదం మదకారణం ।*
*ముఖరోగ క్రిమిహరం తాంబూలం చంద్ర సంయుతం ॥*
*దంతానాం స్థర్యదం చైవ వక్త్రే దుర్గంధనాశనం ।*
*ముఖరోగ క్రిమిహరం ఖాదరేణ వి మిశ్రితం ॥*

తాంబూలం మనస్సుకు ఉల్లాసాన్ని, సంతోషాన్ని కలుగజేస్తుంది. ఈ ఉల్లాసం భోగవాంఛని పెంపొంది స్తుంది. ఆ భోగం వల్ల హర్షం కలుగుతుంది. ముఖరోగాలు పోతాయి. జఠరాగ్ని పెరుగుతుంది. అరుచి పోతుంది. కడుపులో బరువు లేకుండా చేస్తుంది. మూత్రసంబంధ బాధలు తగ్గుతాయి. ముఖం నిర్మలంగా ఉంటుంది! కడుపులో నులిపురుగులు పోతాయి. ఆరోగ్యదాయకం కాబట్టి, తాంబూలం శ్రీకరం, శుభకరం శోభస్కరం కూడా! ఇహమూ పరమూ కూడా సమకూర్చిపెడుతుంది. కామోద్దీపనం కలిగించటం అనే దీని గుణం వలన రసికులైన కవులు ఆ కోణంలోంచి సాహిత్యంలో దీన్ని ఒకింత ఎక్కువగానే ప్రస్తావించారు.

నోటిలోపల ఏర్పడే వ్యాధులకు తాంబూలం ఔషధంలా పనిచేస్తుంది. బాక్టీరియాలకు నోరు పుట్టిల్లు, ఈ బాక్టీరియాలలో మంచి, చెడు రెండూ ఉంటాయి. తాంబూలానికి చెడ్డ బాక్టీరియాని నిర్మూలించే శక్తి ఉంది. దంతాలకు




కళారత్న
డా॥ జి.వి. పూర్ణచందు
9440172642


కాంతినిచ్చి, దృఢపరుస్తుంది. నోటి దుర్గంధం పోగొడ్తుంది. పైత్య, కఫాల్ని తగ్గిస్తుంది. నాలుకమీద జిగురు పోగొట్టి రుచిని తెలియజెప్పే టేస్ట్‌'బడ్స్ (రుచిమొగ్గలు)ని ఉత్తేజపరచి, రుచి తెలిసేలా చేస్తుంది. అన్నహితవు కలిగిస్తుంది. ఆకులూ, వక్కలూ నోటిలోపల లాలాజలం ఎక్కువ ఊరేలా చేస్తాయి. నిజానికి ఆహారం నోట్లో ఉండగానే జీర్ణప్రక్రియ మొదలౌ తుంది. ఆహారంలోని కొన్ని పోషకాలను లాలాజలమే అరిగేలా చేస్తుంది. తాంబూలం వేసుకుంటే, పెదవులు ఎర్రబడి, చక్కని పరిమళాలు విరజిమ్ముతూ ఉంటుంది, ముక్కు, కంఠం లోపలి వ్యాధులకూ ఇది ఔషధం.

అతిగా తాంబూలం వేసుకుంటే రక్తహీనత ఏర్పడి, శరీరం పాలిపోతుంది. పళ్లు పుచ్చుతాయి. నిద్రలేస్తూనే తాంబూలాన్ని తినటం చెడ్డ అలవాటు! ఫలహారమో అల్పాహారమో తీసుకుని నిర్మలమైన మనసుతో తాంబూలం వేసుకోవాలి. అందులో పరిమళ భరితమైన సుగంధ ద్రవ్యాలు తప్ప పొగాకు లాంటి అపాయకరమైన వాటిని కలిపితే ప్రాణాలకే ముప్పు. బజార్లో అమ్ముతున్నారనో, సినిమా యాక్టర్లు ప్రకటనలిస్తున్నారనో పొగాకు కలిసిన కిళ్లీలకు అలవాటుపడి ఆరోగ్యాన్ని చంపుకోకూడదు.

మనకన్నా తమిళులకు, ఉత్తరాదివారికి ఆకులు నమిలే అలవాటు ఎక్కువ. తాంబూలం నములుతున్నవారిలో ఒక రకమైన దర్పం, హుందాతనం కనిపిస్తాయని వాణిజ్యవేత్తలు ఎక్కువగా తాంబూలం నములుతూ కనిపిస్తారు. తెలుగు వారు సంప్రదాయపరమైన తాంబూలసేవనని మరిచిపోతున్నారు. బదులుగా పొగాకు కలిసిన జర్దా కిళ్లీలు, పాన్ మసాలాలు, గుట్కాల వాడకం మనకూ మితిమీరుతోంది. జాతి పతనానికి పుట్టిన ముసలమే ఈ జర్దా లేదా గుట్కా!

భావప్రకాశ వైద్య గ్రంథంలో తాంబూలం గురించి తాజా సమాచారం ఉంది. తక్కిన వైద్య గ్రంథాలకన్నా అర్వాచీనం (latest)ఈ వైద్యగ్రంథం. ఎప్పటికప్పుడు కొత్త పరిశోధనలతో అభివృద్ధి చెందిన శాస్త్ర విషయాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. పోర్చుగీసులు, పరాసులు (ఫ్రెంచివారు) తెచ్చి పెట్టిన అనేక వ్యాధులతోపాటు కొన్ని కొత్త ద్రవ్యాల గురించి కూడా ఈ గ్రంథంలో వివరాలు ఉన్నాయి. అందుకని ఈ గ్రంథంలో చెప్పిన తాంబూల వివరాలకు ప్రామాణికత ఉంది:

“తాంబూలము విశదంగా ఉంటుంది. విశద అంటే Clear, pure, pellucid, clean, spotless అని అర్థం. నోటిని శుచిగా ఉంచుతుందని భావం. కొంచెం తీక్షణంగా పనిచేస్తుంది. వేడి చేస్తుంది. వగరు, చేదు, కారం, ఉప్పు రుచులు కలిగి ఉంటుంది. విరేచనకారి. తేలిక స్వభావం కలిగింది. బలకరం. కఫాన్ని తగ్గిస్తుంది. నోటి దుర్వాసన పోగొట్టుంది. అరుచిని తగ్గిస్తుంది. నోటిలోపల పాచి లేకుండా చేస్తుంది. వాతాన్ని, శ్రమనీ అలసటను హరిస్తుంది. నోటికి మంచి పరిమళాన్ని, శరీరానికి కాంతిని ఇస్తుంది. దీనికి గల లేఖనం అంటే గీకటం అనే గుణం వలన చెక్కిళ్ల లోపలి భాగాల్లో, దంతాల్లో ఉండే పాచిని తొలగిస్తుంది. నాలుకపైన దోషాలను, వ్యాధులను తగ్గిస్తుంది.” అని వివరించిందీ గ్రంథం.




ఇతర ప్రయోజనాలెన్ని ఉన్నా,కప్పురవిడెము అసలు ప్రయోజనం మాత్రం లైంగిక సమర్థతను పెంపుచెయ్యటమే!

కళాపూర్ణోదయంలో పింగళి సూరన గారి పద్యం: “కప్పురపు బాగాలీరాదో, యాకును మడచి యీరాదో” అని ప్రియుణ్ణి వశం చేసుకోవటానికి తాంబూల ప్రయోగం చెయ్యమని సుగాత్రికి ఆమె తల్లి సలహా ఇస్తుంది. “కప్పురపు బాగాలు” అంటే వక్కలు. వరంగల్ ప్రాంతంలో వక్కల్ని బాగాలంటారని సురవరం ప్రతాపరెడ్డి రాశారు.


**అతిగా తాంబూలం వేసుకుంటే రక్తహీనత ఏర్పడి, శరీరం పాలిపోతుంది. పళ్లు పుచ్చుతాయి. నిద్రలేస్తూనే తాంబూలాన్ని తినటం చెడ్డ అలవాటు! ఫలహారమో అల్పాహారమో తీసుకుని నిర్మలమైన మనసుతో తాంబూలం వేసుకోవాలి. అందులో పరిమళ భరితమైన సుగంధ ద్రవ్యాలు తప్ప పొగాకు లాంటి అపాయకరమైన వాటిని కలిపితే ప్రాణాలకే ముప్పు.**




తాంబూలం తినవద్దనేది వీరినే!

*“తాంబూలం రక్తవస్త్రం కుసుమువపరిమళం చందనం చారుగంథం*
*కర్పూరం కుంకుమాద్యం ఘృతతిలసలిలం వాయుభూయిష్ట గేహమ్ ॥*
*తూలీశయ్యాన్న పానం సురతవరవధూదర్శనస్పర్శనం చ*
*వ్యాయామం శోకరోషం జ్వరజనితజనో వర్జయేదిందురశ్మీన్ ॥”*

(భోజుడి చారుచర్య)

నవజ్వరం (అప్పుడే వచ్చిన జ్వరం)లో తాంబూలం వేసుకోకూడదు. ఎర్రని బట్టలు కట్టుకోకూడదు, పూలవాసన చూడకూడదు, చందనం పూసుకోకూడదు, కర్పూరం తినకూడదు, నెయ్యి, నువ్వులు, నీళ్లు అతిగా తాగకూడదు. గాలులు వీచే చోట ఉండకూడదు. ఊయలలూగటం, ఏవిపడితే అవి తినటం చెయ్యకూడదు. రతి కార్యం ఆపాలి. మన్మథ ప్రేరణ కలిగించే స్త్రీపురుష సందర్శనం మానాలి. వ్యాయామం, శ్రమ, ఏడుపు, కోపం జ్వరాన్ని పెంచుతాయి.

వక్కపలుకులు కొందరికి సరిపడవు. తింటే డెక్క పట్టేసినట్టవుతుంది. అలాంటివారు ఆకుల్ని, వక్కని తినకుండా ఉంటేనే మంచిది. బలవంతంగా తింటే తిక్కగా అనిపిస్తుంది. ఆకలయ్యేప్పుడు భోంచేయకుండా, దాహమయ్యేటప్పుడు నీళ్లు తాక్కుండా తాంబూలం వేసుకో కూడదు. తలనొప్పి, ఎసిడిటీ, తలతిరుగుడు, చర్మవ్యాధులు, అమీబియాసిస్, షుగరు వ్యాధి, జీర్ణకోశవ్యాధులు, అల్సర్లు, గొంతు వ్యాధులు, మూత్రవ్యాధులు, నేత్రవ్యాధులు, జ్వరం, ఉబ్బు (ఎడీమా), రక్తహీనత, స్త్రీవ్యాధులు, శుష్కింపచేసే క్షయలాంటి వ్యాధులు, గుండెజబ్బులు, ఉబ్బసం, మూర్ఛలు, వాంతులు, రక్తస్రావం, కాలిన గాయాలు, కీటకాలు కరిచిన వారు, శరీరంలో విషదోషాలతో బాధపడేవారు తాంబూలం వేసుకోకూడదు. తాంబూలం నమిలాక నోరు కడుక్కుని చన్నీళ్లు తాగాలి. ఓ కప్పులో పెరుగు వేసుకుని పంచదార కలుపుకుని గానీ, చింతపండు లేదా పులిసిన గంజిగానీ తీసుకుంటే తాంబూల దోషాలు పోతాయి.

**(సశేషం)**

అరుణ

**నవీన్ పోలిశెట్టికి సోలో హీరోగా గుర్తింపు తెచ్చిపెట్టిన సినిమా 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'. ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు' అతన్ని స్టార్‌ను చేసింది. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' విడుదల కాగానే అసాధారణమైన కథను తీసుకుని, సక్సెస్ చేసిన ఈ మూవీ దర్శకుడు ఎవరా? అని అందరూ ఆరా తీశారు. స్వరూప్ ఆర్.ఎస్.జె.కు దర్శకుడిగా అదే మొదటి సినిమా అని తెలిసి ఆశ్చర్యపోయారు. అతని రెండో సినిమా గురించి ఎదురుచూసేంత బజ్‌ను తొలి చిత్రం కలిగించింది. తాజాగా స్వరూప్ రెండో సినిమా 'మిషన్ ఇంపాజిబుల్' ఏప్రిల్ 1న విడుదలైంది.**

చిత్తూరు జిల్లాలోని వడమాల పేటలో ఉండే రఘుపతి, రాఘవ, రాజారాం అనే ముగ్గురు పిల్లల కథ ఇది. అందులో రఘుపతికి వర్మ తరహాలో దర్శకుడు కావాలనే కోరిక. రాఘవకు 'మీలో ఎవరు కోటీశ్వరుడు'లో పాల్గొని కోటి రూపాయల ప్రైజ్ మనీ కొట్టేయాలనే ఆశ. ఇక రాజారాంకు క్రికెటర్ కావాలనేది లక్ష్యం. ఊళ్లో వాళ్లంతా ఈ ముగ్గురూ ఎందుకూ పనికిరాని వాళ్లనే అంచనాకు వచ్చేస్తారు. తమపై వాళ్లకు ఉన్న దురభిప్రాయాన్ని ఎలాగైనా పోగొట్టాలనే నిర్ణయానికి ఈ ముగ్గురూ వస్తారు. అదే సమయంలో దావూద్ ఇబ్రహీంను పట్టుకుంటే యాభై లక్షల ప్రైజ్ మనీ ప్రభుత్వం ఇస్తుందనే వార్త వాళ్ల చెవిలో పడుతుంది. అంతే.. అమ్మానాన్నలకు చెప్పకుండా దావూద్‌ను పట్టుకోవాలనే కోరికతో రాత్రికి రాత్రి ముంబై బయలుదేరతారు. అయితే వారికి కూడా తెలియకుండా తెల్లవారే సరికీ బెంగళూరులో తేలతారు. ఇదే సమయంలో శైలజ అనే ఓ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ హ్యూమన్ ట్రాఫికింగ్ మీద పరిశోధన చేస్తుంటుంది. తనకు చేతనైనంతలో అలాంటి వారిని పోలీసులకు అప్పగించడం, లేదంటే సమాజం నుండి ఏరివేయడం కూడా చేస్తుంది. పిల్లలను అక్రమ రవాణా చేసే రామ్‌శెట్టి ఆమె దృష్టిలో పడతాడు. దాదాపు వందమంది పిల్లలను అతను దుబాయ్‌కు పంపబోతున్నాడని తెలిసి, ఆపరేషన్ 'మిషన్ ఇంపాజిబుల్'ను మొదలు పెడుతుంది. దావూద్‌ను పట్టుకోవాలని ఇంటి నుండి బయలు దేరిన పిల్లలను తన జట్టులో చేర్చుకుని, వారి ద్వారా శైలజ రామ్‌శెట్టి ఆటలు ఎలా కట్టించిందన్నదే మిగతా కథ.

హ్యూమన్ ట్రాఫికింగ్‌పై గతంలో అనేక చిత్రాలు వచ్చాయి. ఆ మధ్యకూడా 'వరుణ్ డాక్టర్' అనే తమిళ డబ్బింగ్ సినిమా వచ్చింది. అలానే గతంలో కమల్ హాసన్ 'మహానది'లోనూ ఇదే పాయింట్‌ను తీసుకున్నారు. అందులోని ఒక కీలక సన్నివేశం ఇందులోనూ ఉంది. జర్నలిస్ట్ శైలజకు విక్రమ్ సాయం చేయడానికి అదే కారణంగా చూపించారు. ఇందులో శైలజ పాత్రను తాప్సీ చేసింది. సినిమా ప్రారంభంలోనూ, ద్వితీయార్థంలో చివరి గంట సేపు మాత్రమే ఆమె పాత్ర ఉంటుంది. దాంతో అతిథి పాత్రకు ఎక్కువ, కథానాయిక పాత్రకు తక్కువ అన్నట్టుగా అయిపోయింది. ఆపరేషన్‌ను వెనక ఉండి నడుపుతుంది తప్పితే ఆమె చేతిలోకి తీసుకోదు. కాబట్టి ఇది ముగ్గురు పిల్లల కథగానే చెప్పుకోవాలి. అయితే వాళ్లను తెలివితక్కువ వాళ్లుగా కొన్ని సన్నివేశాలలోనూ, అతి తెలివైన వాళ్లుగా మరికొన్ని సన్నివేశాలలోనూ చూపించారు. అలానే రామ్‌శెట్టితో పాటు దుబాయ్ ఏజెంట్‌ను పోలీసులకు పట్టి ఇచ్చిన ఈ పిల్లలు ఇంకా తాము దావూద్‌ను అరెస్ట్ చేయించామనే భ్రమలో ఉండటం సబబుగా లేదు.

తొలి చిత్రం 'ఏజెంట్ సాయి శ్రీనివాస




ఆత్రేయ'లో అవయవాల అక్రమ మార్కెటింగ్‌ను డీల్ చేసిన దర్శకుడు స్వరూప్ ఇందులో చైల్డ్ ట్రాఫికింగ్‌ను ప్రధానాంశంగా తీసుకోవడం అభినందించదగ్గదే. అయితే దాన్ని ఆసక్తికరంగా మలచడంలో తడ బడ్డాడు. తాప్సీని కీలక పాత్రధారిని చేసి, రంగంలోకి దింపి పిల్లల సాయం తీసుకున్నట్టు చేసి ఉంటే బాగుండేది. కానీ పిల్లల భుజస్కంధాలపైనే భారం వేయడం అంత కన్విన్సింగ్‌గా లేకపోయింది. పైగా వారి వ్యవహారం కూడా తెలిసి, తెలియనట్టుగా చేసినట్టుగా ఉంది. కథ బలంగా లేకపోయినా కథనమైనా ఆసక్తికరంగా ఉంటే బాగుండేది కానీ అదీ జరగలేదు. ప్రథమార్థంలో కాస్తంత వినోదానికి చోటిచ్చారు. కానీ ద్వితీయార్థంలో అసలు ఆపరేషన్ స్టార్ట్ కావడంతో వినోదానికి స్కోప్ లేకపోయింది. 'సత్యం' రాజేశ్ లాంటి నటుడి నుండి కూడా ఏమంత వినోదం జనరేట్ కాలేదు. ఆర్టిస్టుల ఎంపిక కాస్తంత కొత్తగా ఉంది.

రఘుపతి, రాఘవ, రాజారాంగా నటించిన హర్ష రోషన్, భాను ప్రకాశ్, జయతీర్థ బెరుకు లేకుండా తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు. తాప్సీనే ఎందుకో స్క్రీన్ మీద అంత అట్రాక్టివ్‌గా కనిపించలేదు. ఆమె నటనకంటే స్టైలిష్ అటైర్ బాగుంది. తమిళ నటుడు, 'ది ఫ్యామిలీ మ్యాన్-2' ఫేమ్ రవీంద్ర విజయ్ డబ్బింగ్ భరించడం కష్టంగా అనిపించింది. మలయాళ నటుడు హరీశ్ పేరడీ నుండి ఇంకేదో ఊహించుకుంటాం కానీ అంత లేకపోయింది. ఇతర పాత్రల్లో హర్షవర్ధన్, వైవా హర్ష, సుహాస్, సందీప్ రాజ్, మధుసూదన్, కిశోర్ కుమార్ పొలిమేర, శరణ్య ప్రదీప్ తదితరులు కనిపిస్తారు. మనోరంజితమ్ దివ్యతో కలిసి దర్శకుడు స్వరూప్ ఆర్.ఎస్.జె. రాసిన సంభాషణలు బాగున్నాయి. మార్క్ రాబిన్ పాటలకు సమకూర్చిన స్వరాలు భిన్నంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం బాగుంది. దీపక్ సినిమాటోగ్రఫీ కూడా కథ మూడ్‌ను ఎలివేట్ చేసేదిగా ఉంది. నిర్మాతలు నిరంజన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి మొదటి నుండి కమర్షియల్‌గా ఆలోచించకుండా కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలకు ప్రాధాన్య మిస్తున్నారు. వారిని అభినందించాలి. అయితే ఇలాంటి చిత్రాలు విజయాన్ని సాధిస్తే నిర్మాతలుగా వారు మరిన్ని ప్రయోగాలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. కానీ 'మిషన్ ఇంపాజిబుల్' ఈ విషయంలో వారికి, ప్రేక్షకులకు చేదు అనుభవాన్నే ఇచ్చింది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


హిందూ బంధువులందరికి..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది &
శ్రీరామనవమి (ఏప్రిల్ 10) &
హనుమాన్ జయంతి (ఏప్రిల్ 16) శుభాకాంక్షలు..
మట్టపల్లి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్, హైదరాబాద్.


భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్స్ నియామకాలు
LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రపంచంలో అతిపెద్ద జీవిత బీమా సంస్థలలో ఇన్సూరెన్స్/ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా చేరండి
త్వరపడండి! అద్భుత అవకాశం!!
గవర్నమెంట్ జాబ్‌లో ఉన్న లాభాలు మరియు వ్యాపారంలో ఉండే సంపాదన
గ్రాడ్యుయేట్లకు, వ్యాపారస్తులకు, టాక్స్ కన్సల్టెంట్స్‌కు, గృహిణులకు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులకు,
చిట్‌ఫండ్ ఏజెంట్స్‌కు మరియు చదువుకున్న యువతకు ఇది ఒక అద్భుతమైన సువర్ణావకాశం
కనీస వయస్సు:18 సంవత్సరాలు ఆపైన, విద్యార్హత :10 ఆపైనా (పార్ట్‌టైమ్ లేదా ఫుల్ టైమ్)
ఈ ఉన్నతమైన వృత్తిలో :
★ మీకు మీరే బాస్
★ మీ పని వేళలు మీ చేతిలోనే
★ మీ సంపాదన మీ చేతిలోనే
★ కేవలం 5 సం॥రాలు పనిచేసి 20 సం॥రాల పాటు అధిక ఆదాయంతో పాటు పెన్షన్, గ్రాట్యుటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ఆర్థిక సదుపాయాలు పొందండి.
★ జీవితకాలం కమీషన్
★ వడ్డీ లేని కారు / బైక్ రుణాలు
★ ఇంటి రుణ సౌకర్యం
★ ఆఫీసు నిర్వహణ ఖర్చులు
★ వారసత్వ కమీషన్
★ గ్రాట్యుటీ పెన్షన్
★ విదేశీ ప్రయాణం
★ సొసైటీలో గుర్తింపు
G. Somanarasaiah
Chief Life Insurance Advisor-M0001670
AGENT RECRUITMENT OFFICER
Pothaigadda, Bhongir Road, Mothkur-508277
Res:H.No.3-11-161/2, RTC colony, LB Nagar
Email:soma.425@gmail.com, Ph: 9985142266


హిందూ బంధువులందరికి..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది &
శ్రీరామనవమి (ఏప్రిల్ 10) &
హనుమాన్ జయంతి (ఏప్రిల్ 16) శుభాకాంక్షలు..
పద్మజారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భాజపా, తెలంగాణ

# భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**రాయచోటి :** కడప జిల్లాలోని రాయచోటి, లక్కిరెడ్డి పల్లి, వీరబల్లి ఖండల సాంఘిక్ 2022 ఏప్రిల్ 2వ తేదీన ఉగాది ఉత్సవం సందర్భంగా జరిగింది. ఈ ఉత్సవంలో ముఖ్య వక్తగా అఖిలభారతీయ ధర్మజాగరణ సహ సంయోజక్ ఆలె శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

శ్యామ్ కుమార్ మాట్లాడుతూ అనేక మంది విదేశీ మేధావులు రాబోయే తరం గురించి మాత్రమే ఆలోచించగలిగారు. కానీ సంఘాన్ని ప్రారంభం చేసిన డాక్టర్ హెడ్గేవార్ యుగాన్ని దర్శించిన వ్యక్తి. అందుకని వారు యుగద్రష్ట అయ్యారు. ఆర్ఎస్ఎస్ నడిపే శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణం జరిగి, వ్యక్తి వ్యక్తి మహాశక్తిగా ఎదిగి ఈ సమాజం వైభవ సంపన్నంగా తయారవుతుంది అని అన్నారు. భారతమాతను ఉన్నత శిఖరాలకు చేర్చడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని, గత 97 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ ఇదే పని చేస్తున్నదని అన్నారు.

ఈ సందర్భంగా రాయచోటి నగరంలోని అన్ని వీధులు కాషాయ జెండాలతో అలంకరించారు. ఉత్సవం అయిన మరుసటి రోజు 3వ తేదీ ఉదయం ముస్లిం ఒత్తిడితో నగర మేయర్ జెండాలన్ని విప్పించారు. అయితే 1 గంటలోగా వందలాది మంది హిందువుల నుండి జెండాలు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ మేయర్‌కు మెసేజ్‌లు వెళ్లడంతో తిరిగి మధ్యాహ్నం 12 గంటలలోగా జెండాలన్ని యధావిధిగా కట్టించారు. ఆ విధంగా ఈ కార్యక్రమం ద్వారా సాధారణ హిందువులలో జాగృతి ప్రారంభమైంది. గణవేష్‌లో పాల్గొన్నవారి సంఖ్య 672, మొత్తం మండలాలు 20, పాల్గొన్న మండలాలు 20. ★






**హిందూపురం** (అనంతపురం జిల్లా): స్థానిక చిన్మయ విద్యాలయ క్రీడాస్థలంలో 2022 ఏప్రిల్ 2న ఉగాది ఉత్సవం సందర్భంగా తరుణ సాంఘిక్ జరిగింది. సభాధ్యక్షులుగా నగర సంఘచాలక్ వైటిపి శ్రీనివాసులు, ముఖ్య అతిథిగా ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఉత్సవానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర కార్యవాహ తిప్పేస్వామి మాట్లాడుతూ గత 97 సంవత్సరాలుగా సంఘం వ్యక్తి నిర్మాణం (దేశభక్తి పౌరులుగా తీర్చిదిద్దడం) ద్వారా దేశాన్ని పరమవైభవ స్థితికి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుచున్నదని అన్నారు. రాబోవు 3 సంవత్సరాలలో దేశంలో ప్రతి పంచాయతీకి సంఘాన్ని తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవాహ వివేకానంద, జిల్లా సహకార్యవాహ అశోక్, 350 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు. ★





**విశాఖపట్నం జిల్లా:** పాయకరావుపేటలో శ్రీ సీతారాముల ఆలయంలో ఉగాది ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 36 పంచాయతీల నుండి 372 మంది స్వయంసేవకులు హాజరయ్యారు. ముఖ్యవక్తగా ఉత్తరాంధ్ర సంభాగ్ ప్రచారక్ జనార్దన్, ముఖ్య అతిథులుగా రైతు నాయకుడు తోట నగేష్, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత విజయ ప్రకాష్, విశేష అతిథిగా ప్రముఖ వ్యాపార వేత్త మామిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ★




**వరంగల్ :** విభాగ్ కార్యాలయంలో 2022 ఏప్రిల్ 2న ఘనంగా ఉగాది ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యవక్తగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సంఘచాలక్ బూర్ల దక్షిణామూర్తి హాజరై మాట్లాడారు. ప్రాచీన భారతీయ జీవన విధానంలో గుడి, బడి, ఇల్లు సంస్కారాలను ఇవ్వడంలో ఎలాంటి పాత్ర పోషించేవో నేడు దేశంలో ఆర్ఎస్ఎస్ శాఖలు అలాంటి పాత్రను పోషిస్తున్నాయని అన్నారు. ★

## వార్తలు పంపేవారికి మనవి

**జాగృతిలో ప్రచురణ కొరకు వార్తలను పంపేవారు ఈ క్రింది సూచనలు గమనించగలరు**

- ★ వార్తను సంక్షిప్తంగా, అన్ని వివరాలతో, చక్కని తెలుగులో, వీలైతే డిటిపి చేసి పంపండి.
- ★ కార్యక్రమం గురించిన ఫోటో తప్పకుండా పంపాలి. వేదిక ఫోటోతో పాటు పాల్గొన్న ప్రజల ఫోటో కూడా పంపాలి.
- ★ కార్యక్రమం జరిగిన తేదీ ప్రదేశం పేరు, గ్రామం, మండలం, జిల్లా పేర్లను తప్పకుండా తెలపాలి.
- ★ వార్తను పంపినవారి పేరు, ఫోన్ నెంబరు తప్పక తెలియచేయాలి.
- ★ జాగృతి వార పత్రికలో ప్రచురణార్థం పంపే వార్తలు ఫోటోలు, మిగతా సమాచారం **jagritiweekly@gmail.com** కు మాత్రమే పంపాలి.

**– సంపాదకుడు**

## సీతారాం సాయం శాఖ వార్షికోత్సవం



**కరినగర్ :** నగరంలోని సీతారాంపూర్ బస్తీలో సీతారాం సాయం శాఖ వార్షికోత్సవం 27.03.2022 రోజున జరిగింది. ఈ వార్షికోత్సవంలో ప్రధాన వక్తగా కరినగర్ విభాగ్ ప్రచారప్రముఖ్ తడిగోపుల శంకరయ్య పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 32 మంది స్వయంసేవకులు చేసిన దండ, నియుద్ధ, వ్యాయామ్‌యోగ్, పిరమిడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 52 మంది పురుషులు, 50 మంది మహిళలు, 36 మంది బాలలు, మొత్తం 170 మంది పాల్గొన్నారు. ★

# బాలజాగృతి

## తెలుసుకుందాం

## వీరభద్రాలయం-కడప

ఈ ఆలయం కడప జిల్లా రాయచోటిలో మాండవ్య నది ఒడ్డున ఉంది. వీరశైవుల పుణ్యక్షేత్రంగా ఇది ప్రసిద్ధి చెందింది. ఇక్కడ భద్రకాళి సమేత వీరభద్రుడు భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. ఇది రాయల కాలం నుండి అత్యంత ప్రసిద్ధి గాంచింది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. ఈ ఆలయాన్ని దక్షిణ భారతదేశ వీరభద్ర ఆలయానికి మూలవిరాట్‌గా పేర్కొంటారు.



## కథ | ముసలి ఎద్దు

వెంకయ్య అనే రైతు వద్ద ఒక ఎద్దు ఉండేది. అది వయసులో ఉండగా ఉత్సాహంగా పొలం పనులు చేసి, బండిలాగి వెంకయ్యకు ఎంతో సాయంగా ఉండేది. క్రమంగా ఆ ఎద్దు ముసలిదైపోయింది.

వెంకయ్య ఒకనాడు సంతకు వెళ్లి బాగా బలిష్టంగా ఉండి, వయసులో ఉన్న వేరొక ఎద్దును కొని తెచ్చుకున్నాడు. అప్పటినుంచి దానికి దండిగా మేతవేసి, కుడితి పెట్టి జాగ్రత్తగా మేపుతుండేవాడు. ముసలి ఎద్దుకు మాత్రం కాస్త ఎండుగడ్డి వేసి ఊరుకునేవాడు.

క్రమంగా అది కూడా దండగ అనుకున్న వెంకయ్య ఒకరోజు గుంజకు కట్టి ఉన్న ముసలి ఎద్దును తాడువిప్పి 'నీకు పనిచేసే వయసు అయిపోయింది. శక్తిలేదు. ఇక నీవు నాకు దండగ. నీ దారి నీవు చూసుకో' అని ఎద్దును తరిమేశాడు.

ఏడుస్తూ వెళుతున్న ఎద్దుకు గోపన్న అనే బాలుడు ఎదురొచ్చాడు. 'ఎందుకు ఏడుస్తున్నావు?' అని అడిగాడు. ఆ ముసలి ఎద్దు తన కథంతా వినిపించింది.

గోపన్న ఒక ఉపాయం ఆలోచించి ముసలి ఎద్దును



## పద్యము

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక(జేయువాడె నేర్పరి సుమతీ!

**భావం :** మనకు ఉపకారము చేసిన వారికి తిరిగి ఉపకారము చేయుట మంచి లక్షణం. అంతేగాని అందులో ప్రత్యేకత లేదు. కానీ అపకారము చేసిన వారిపై నెపములెన్నక తిరిగి వారికే ఉపకారము చేయగలిగినవాడే 'నేర్పరి' అనిపించుకొనును.

## శ్లోకం

ప్రథమవయసి పీతం తోయమల్పం స్మరంతః
శిరసి నిహితభారా నారికేలా నరాణామ్।
సలిలమమృతకల్పం దద్యురాజీవితాంతం
న హి కృతముపకారం సాధవో విస్మరన్తి॥

**భావం :** మొక్కగా ఉన్న దశలో మనం పోసిన నీరు త్రాగి కొబ్బరిచెట్లు ఎదుగుతాయి. అందుకు కృతజ్ఞతను తెలుపుటకై అవి జీవితాంతం నెత్తిమీద కొబ్బరికాయల బరువుమోసి అమృతం వంటి నీటిని మనకు అందిస్తుంటాయి. మంచివారు ఇతరులు చేసిన సహాయాన్ని మర్చిపోరు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| అఫ్ఘానిస్తాన్ | జెరూసలెం |
| ఇటలీ | బాగ్దాద్ |
| ఇరాన్ | కాబూల్ |
| ఇరాక్ | రోమ్ |
| ఇజ్రాయిల్ | టెహ్రాన్ |

జవాబులు : అఫ్ఘానిస్తాన్-కాబూల్, ఇటలీ-రోమ్, ఇరాన్-టెహ్రాన్, ఇరాక్-బాగ్దాద్, ఇజ్రాయిల్-జెరూసలెం.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### హరీష్ చంద్ర హెడా



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు. మూడుసార్లు నిజామాబాద్ లోక్‌సభ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. నాటి హైదరాబాద్ సంస్థానంలోని ఉస్మానాబాద్ శిరాఢోన్‌లో జన్మించారు. హైదరాబాద్ విమోచనోద్యమంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొని అరెస్టయ్యారు. 2002 ఆగస్టు 28న మరణించారు. ఈయన సతీమణి జ్ఞాన్ కుమారీ హెడా కూడా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు.



తీసుకుని వెంకయ్య ఇంటికి వెళ్లి 'ఈ ఎద్దు నీదే కదూ!' అని అడిగాడు. అవునన్నాడు వెంకయ్య. 'దీన్ని నాకు అమ్ముతావా? నీకు వెయ్యి వరహాలు ఇస్తాను.' అన్నాడు గోపన్న.

వెంకయ్య ఆశ్చర్యపోగా 'నీకు తెలియదా? ముసలి ఎద్దును ఇంటి ఎదురుగా కట్టేసి, రోజూ దానికి నమస్కరించి, మేత వేస్తే బోలెడు ధనం వస్తుంది' అని చెప్పాడు.

వెంకయ్య తన ముసలిఎద్దును తీసేసుకుని, నాటి నుండి దానికి దండిగా మేత వేసి నమస్కరించి పొలం పనులకు వెళ్లేవాడు. ఆ ఏడు వర్షాలు బాగా కురిసి పొలం బాగా పండడంతో బాగా లాభాలు వచ్చాయి. అదంతా ముసలి ఎద్దు వల్లనే అని సంబరపడ్డాడు వెంకయ్య. ★

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
2. తెలంగాణ రాష్ట్ర ఫలం ఏది?
3. పేరిణి ఏ రాష్ట్ర ప్రాంతీయ నృత్యం?

సమాధానాలు: 1. మే 3; 2. సీతాఫలం; 3. తెలంగాణ.

## మెదడుకు మేత



ఆకు చిటికెడు,
కాయ మూరెడు?

జవాబు: మునగకాయ

## మంచిమాట



ఉత్తముడు ఎప్పుడూ సంతోషంగా ఉంటాడు. వివేకవంతుడు ఎప్పుడూ చిక్కుల్లో పడడు. సాహసవంతుడు ఎన్నడూ భయపడడు.



# వారఫలాలు

11-17 ఏప్రిల్, 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఏ కార్యక్రమమైనా తేలిగ్గా పూర్తిచేస్తారు. సమాజంలో పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ యత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగుల బాధ్యతలు పెరిగినా సమర్ధతను నిరూపించుకుంటారు. రాజకీయ వర్గాలకు శుభవార్తలు. రచయితలు, క్రీడాకారులకు గుర్తింపు. 12,13 తేదీలలో ఖర్చులు. స్వల్ప అనారోగ్యం. దూర ప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

అందరిలోనూ గౌరవ మర్యాదలు పెరుగుతాయి. నిరుద్యోగులకు శుభవర్తమానాలు. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. మీ ఊహలు నిజం కాగలవు. అనుకున్న కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు ఉన్నతాధికారుల తగిన గుర్తింపు లభిస్తుంది. 14,15 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్నేహితులతో కలహాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆర్థిక విషయాలు నిరాశ పరుస్తాయి. ఆలోచనలు నిలకడగా సాగవు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. హామీల విషయంలో తొందరపాటు వద్దు. వాహనాలు, నిరుద్యోగులకు శ్రమాధిక్యం. వ్యాపారులకు సాదాసీదాగా ఉంటుంది. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. క్రీడాకారులు, పరిశోధకులకు కొన్ని సమస్యలు ఎదురుకావచ్చు. 13,14 తేదీలలో శుభవార్తా శ్రవణం. విందు వినోదాలు. విష్ణు సహస్రనామ పారాయణం చేయండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. జీవితాశయం నెరవేరుతుంది. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు సమకూరి ఉత్సాహంగా ఉంటుంది. కళాకారులకు నూతన అవకాశాలు. 16,17 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. ఆకస్మిక ప్రయాణాలు. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. అప్పులు దగ్గరవుతారు. మీ నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. వాహనసౌఖ్యం. వ్యాపారులకు చికాకులు తొలగి ఊరట లభిస్తుంది. ఉద్యోగులకు సంతోషకర సమాచారం. కళాకారులకు ఊహించని అవకాశాలు. క్రీడాకారులు, వైద్యులు ఇంతకాలం పడిన శ్రమ ఫలిస్తుంది. 15,16 తేదీల్లో ఇంట్లో ఒత్తిడులు. ఆరోగ్యసమస్యలు. గణేశాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

అప్పుల బాధలు తొలగుతాయి. ఆస్తి వివాదాలు తీరతాయి. ఒక ప్రకటన నిరుద్యోగులకు వరంగా మారుతుంది. వాహనాలు కొంటారు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులు బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తారు. కళాకారులు, రచయితల కృషి ఫలిస్తుంది. 16,17 తేదీల్లో అనుకోని ధనవ్యయం. కుటుంబంలో చికాకులు. దూర ప్రయాణాలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. ఉద్యోగ యత్నాలు కలసి వస్తాయి. విద్యార్థులకు ఊహించని అవకాశాలు. వాహనాలు, భూములు కొంటారు. వ్యాపారులకు విస్తరణలో ముందడుగు పడుతుంది. ఉద్యోగులకు శ్రమ ఫలించి మంచి గుర్తింపు లభిస్తుంది. పారిశ్రామికవేత్తలకు ప్రయత్నాలలో పురోగతి కనిపిస్తుంది. 15,16 తేదీల్లో కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

రాబడి గతం కంటే మెరుగ్గా ఉంటుంది. వాహనాలు, భూములు కొంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నతపోస్టులు దక్కుతాయి. కళాకారులకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, క్రీడాకారులకు అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. అనారోగ్యం. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఎటువంటి ఇబ్బందులైనా పట్టుదలతో పరిష్కరించుకుంటారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారు. ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి కాగలవు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు చిక్కులు వీడి ప్రగతి కనిపిస్తుంది. రచయితలు, క్రీడాకారులకు అంచనాలు నిజమవుతాయి. 11,12 తేదీల్లో ఖర్చులు తప్పవు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

సమాజంలో గౌరవం పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందులు తీరతాయి. ఇంటి నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు విధుల్లో మరింత అనుకూలత. రాజకీయవేత్తలకు ఊహించని అవకాశాలు రావచ్చు. రచయితలు, వైద్యులు పట్టుదలతో అనుకున్నది సాధిస్తారు. 14,15 తేదీల్లో అనారోగ్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆదర్శంగా నిలుస్తారు. రావలసిన డబ్బు అంది అవసరాలు తీరతాయి. ఇళ్లు, వాహనాలు కొంటారు. నిరుద్యోగుల కలలు ఫలిస్తాయి. వ్యాపార సంస్థలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కి ఉత్సాహంగా గడుపుతారు. పారిశ్రామికవర్గాలకు మరింత సానుకూల సమయం. 16,17 తేదీలలో ఖర్చులు అధికం. కుటుంబంలో ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

సమాజంలో గౌరవమర్యాదలు పొందుతారు. స్థిరాస్థి వివాదాల పరిష్కారం వాహనాలు, ఆభరణాలు కొంటారు. దైవదర్శనాలు చేసుకుంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు సమస్యల నుండి బయటపడతారు. కళాకారులు అవకాశాలు తిరిగి దక్కుతాయి. క్రీడాకారులు, పరిశోధకులకు ఉత్సాహం పెరుగుతుంది. 15,16 తేదీల్లో మానసిక ఆందోళన. బంధువులతో తగాదాలు. దేవీస్తోత్రాలు పఠించండి.

# పదరసం-361

## ఆధారాలు

**అడ్డం**

1. తెలుగు సంవత్సరాది (3)
3. దీని కాయంత వెర్రి కొందరిది (2)
4. షడ్రుచుల సమ్మేళనం పండుగ నాడు ఇది (3)
6. ప్రారంభోత్సవాలకు మంత్రిగారు కట్ చేసేది (3)
7. ఏనుగు చివర కనుబడుట లేదు (2)
8. అవమానము (4)
10. రోజు (3)
12. ఆభరణము (2)
14. పెద్ద నీటిపాత్ర, ఓ రకం కడుపు (2)
15. అడ్డగింపబడినది (4)
18. కరుణ, జాలి వంటిదే! (2)
20. కోరిక (3)
22. అటుగా స్త్రీ (3)
24. కాంతి (2)
27. ముళ్లమండ (2)
28. మాట్లాడే పక్షి (2)
30. వర్షము (2)
32. ఆడ కాదు (2)
34. ముసలితనము (2)
36. స్త్రీ (2)
38. పిఱుదు, మొల (3)
39. చంద్రుడు (2)
40. పరభృతము (3)

**నిలువు :**

1. ఎత్తు, ఔన్నత్యము (3)
2. శిరీష, ఒకచెట్టు (4)
3. అదుగునుండి తనువే! (3)
4. నియోగించగా అనే... (4)
5. దశవిధ రూపకాల్లో ఒకటి (3)
7. సంస్కృతంలో ఈలాగున, ఇట్టులే! (2)
9. బిలహరి ముందే పోయింది (3)
10. సూర్యుడు (4)
11. సోముని... సో! వదిలేయండి (2)
13. భీమ, హనుమాదుల ఆయుధం (2)
14. కాహళము, ఊదువాద్యం (2)
16. మాట, పలుకు (2)
17. స్త్రీ (2)
19. పూనిక (2)
21. అత్యంత శక్తిమయమైన వేదమంత్రం (3)
23. చెల్లుబడి (3)
25. పార్వతి (2)
26. వసంత కిలము (3)
29. అనేక విధములైన, రకరకముల (2)
31. పత్రికలో సీరియల్‌గా వచ్చే సాహిత్య ప్రక్రియ (3)
33. గడచిపోయినది, '....గతః' (2)
35. దిక్కు (2)
37. తిరగబడిన మర్కటం (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | | ✠ | 4 | | 5 |
| | ✠ | 6 | | | ✠ | 7 | | ✠ | |
| | ✠ | | ✠ | 8 | 9 | | | ✠ | |
| ✠ | 10 | | 11 | ✠ | | ✠ | 12 | 13 | ✠ |
| 14 | | ✠ | 15 | 16 | | 17 | ✠ | 18 | 19 |
| 20 | | 21 | ✠ | | ✠ | | ✠ | ✠ | |
| ✠ | 22 | | 23 | ✠ | ✠ | ✠ | 24 | 25 | ✠ |
| 26 | ✠ | 27 | | ✠ | 28 | 29 | ✠ | 30 | 31 |
| 32 | 33 | ✠ | 34 | 35 | ✠ | 36 | 37 | ✠ | |
| 38 | | | ✠ | 39 | | ✠ | 40 | | |

**పదరసం – 361**

పేరు : ..............................................................................................

చిరునామా:..........................................................................................

...........................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 ఏప్రిల్ 25 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

### పదరసం - 357 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 మొ | ✠ | 2 మ | హా | 3 శి | వ | 4 రా | త్రి | ✠ | 5 పా |
| 6 రా | గు | లు | ✠ | బి | ✠ | జేం | ✠ | 7 ము | ద్దు |
| క్షి | ✠ | 8 పు | 9 త్రి | ✠ | 10 ని | ద్ర | 11 మ | త్తు | ✠ |
| 12 దే | 13 కా | ✠ | 14 వి | త్తు | ✠ | 15 ప్ర | జా | స్వా | మ్యం |
| 16 శా | స్త్ర | ✠ | ధ | ✠ | 17 దు | సా | ✠ | మి | ✠ |
| య్ | ✠ | 18 హై | ద | 19 రా | బా | ద్ | ✠ | 20 టీ | 21 పం |
| ✠ | 22 నా | హై | ళా | కు | యి | ✠ | 23 అ | క్షి | క |
| 24 వా | యు | నా | లు | ✠ | 25 లో | ✠ | 26 గో | తా | ము |
| 27 త | న | యు | ✠ | 28 గీ | ✠ | 29 మం | ది | ర్ | ✠ |
| కి | ✠ | 30 కా | గి | త | పు | పు | ల్ల | ✠ | ✠ |

**విజేతలు:** ఎం.పి.ఎన్.విఠల్, బి.ఇందుశేఖర్, ఎస్.కృష్ణమూర్తి, పి.రాజేశ్వర్‌రావు, ఎం.విజయలక్ష్మి, సి.రాజేశ్వరి, సి.గిరిజా శంకరరావు, శ్రీపాదసోమ, ఎ.శశాంక్-హైదరాబాద్, ఐ.పద్మ, వి.రామలింగాచారి-యాదగిరిగుట్ట, వి.రూపలావణ్య-వికారాబాద్, సి.హెచ్.వల్లభీమహేశ్వర్-జగిత్యాల, ఎన్.శ్రీరాములు-రాజమండ్రి, టి.నాగలక్ష్మి-ఒంగోలు, సి.హెచ్.వి.చక్రపాణి-గుంటూరు, కె.రామచంద్ర-అనంతపురం, కె.అల్లీరాణి, పి.సీతామహాలక్ష్మి-తిరుపతి, డా॥బి.ధన్వంతరి-మచిలీపట్నం, టి.ఎస్.ఆర్.ఆంజనేయులు, కె.శంకరరావు-తూర్పుగోదావరి, సి.హెచ్.దేవలక్ష్మి-నిర్మల్, జి.ఆదినారాయణరెడ్డి-కడప, కె.కాంతామణి-భువనేశ్వర్.

**బహుమతి పొందిన విజేత: ఎ.శశాంక్-హైదరాబాద్.**

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక,
3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27



EDUCATION
EXCELLENCE
SUCCESS
Estd:2001
Ph: 08725238100
GNANODAYA DEGREE & P.G. COLLEGE
Affiliated to Satavahana University
Near Court, Metpally-505325, Dist: Jagitial
COURSES OFFERED:
UG B.Sc : (Maths, Physics, Computers); (Maths, Chemistry, Computers); (Botany, Zoology, Chemistry); (Microbiology, Zoology, Chemistry) - E/M
B.Com : (Computers) - E/M & T/M; (General) - E/M
B.A : (General) - E/M
PG M.Sc : (Computer Science)
M.COM : (General)
Free Education for Scholarship Holders
For More Details: 9440136013 / 9440449442 / 9912384282; Email:gnanodayagrp@gmail.com




హిందూ బంధువులందరికి..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర
ఉగాది &
శ్రీరామనవమి (ఏప్రిల్ 10) &
హనుమాన్ జయంతి (ఏప్రిల్ 16) శుభాకాంక్షలు..
తోటపల్లి భాస్కర్‌రెడ్డి, అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్, హైదరాబాద్




హిందూ బంధువులందరికి..
శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి శుభాకాంక్షలు..
SRI VEERA HANUMAN EXPRESS SERVICES
INTERNATIONAL COURIER TO WORLD WIDE
Speed - Safe - Reliable
JITHENDER REDDY
18, Sri Datta Sai commercial Complex, Opposite Saptagiri Theater,
RTC Crossroads, RTC X-Roads, Hyd-500020,Telangana, Cell : 9246219631.

# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)







Counseling Code : MHVR

## MAHAVEER
### INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Estd : 2001

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR

## MAHAVEER
### Institute of Science & Technology Polytechnic (2nd Shift)
(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

Estd : 2009

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | |
|---|---|
| Polytechnic | DECE \| DEEE \| DCME \| DME \| DCE |

Counseling Code : AARM

## AAR MAHAVEER
### ENGINEERING COLLEGE
(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Estd : 2010

Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Courses Offered :

| | |
|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| MECH. |

## MAHAVEER DEGREE COLLEGE
### For Arts, Commerce & Science
Estd : 2014

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

## FOR NRI / MANAGEMENT SEATS
Ph: 040-29880079, 29880086, 29880089, 29880081, 29880087
Cell : 9542001907, 9849944411
Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.

From:
**JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda, Hyderabad-500027
email : jagritiweekly@gmail.com, **web : jagritiweekly.com**

**Publishing on Every Thursday**
**Posting on Every Friday & Saturday**
**Postal Regn. No. HSE/1052/2021-2023**
**RNI Regd. No. 3270/57**
**Volume : 74 Issue : 24**

